
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

ఫిబ్రవరి 2016 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-









మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు





Cell : 9966250595, 9912417906

# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం.ప్రకాశం జిల్లా.

శ్రీశైల మహాక్షేత్ర ప్రాగ్ద్వారమైన, త్రిపురగిరిపై వెలసిన త్రిపురాంతక స్వామి, మహామహిమాన్విత శ్రీ బాలాత్రిపురసుందరీదేవి వేంచేసియున్న ఈ క్షేత్రంలో గత 5 సంవత్సరాలుగా బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం నిర్వహిస్తున్నాము.

Website : www.tripuranthakambrahmanasatram.com E-Mail : abnas.tripuranthakam@gmail.com

## దాతలకు మహదవకాశం ! నిత్య అన్నప్రసాద వితరణ

ఈ పథకం ద్వారా భక్తులకు, అన్నప్రసాదాలను (భోజన సదుపాయాన్ని) అందజేస్తోంది. ఈ పథకం నిర్వహణకుగాను దాతల నుండి విరాళాలను కోరుతోంది. **ఈ పథకంలో....**

- ఈ పథకంలో కనీసం రూ. 2,116/- లు లేదా ఆ పైన ఎంతమొత్తమైనా శాశ్వత విరాళంగా చెల్లించవచ్చు.
- శాశ్వత విరాళాల మొత్తాన్ని జాతీయ బ్యాంకునందు శాశ్వత నిధిగా జమచేసి సదరు మొత్తముపై వచ్చు వడ్డీతో సంవత్సరంలో దాత కోరుకున్న ఒక రోజున అన్నదానం జరిపించబడుతుంది.
- ఈ పథకానికి రూ.50,116/-కు పైన చెల్లించిన వారిని ప్రత్యేక దాతలుగా గుర్తిస్తూ, గుర్తింపు కార్డు యిచ్చి వారికి ఏడాదికి 2 రోజులు ఉచిత వసతి కల్పించబడును.

## శ్రీ బాల త్రిపుర సుందరీదేవి స్మార్త, వేద పాఠశాల మరియు సమావేశ మందిరం నిర్మాణం

భక్తులకు కూడా ఈ నిర్మాణంలో అవకాశాన్ని కల్పించాలని సత్రం భావిస్తోంది. **ఈ పథకంలో....**

- భక్తులు నిర్మాణానికై రూ. 2 లక్షలను విరాళంగా చెల్లించవలసి వుంటుంది.
- సంస్థల పేరు మీద కూడా భక్తులు విరాళాలను చెల్లించవచ్చు.
- దాతకు సంవత్సరంలో 5 రోజుల పాటు ఉచిత వసతి కల్పించబడుతుంది.
- దాతల పేర్లు, దంపతుల ఫోటోలు నిర్మాణ సముదాయంలో ప్రముఖంగా ప్రదర్శించబడతాయి.
- ఈ పథకానికి విరాళం చెల్లించిన దాతలకు గుర్తింపు కార్డు యివ్వబడుతుంది.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 లో జమ చేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్టులో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

SBI Online Tripuranthakam Current A/c. No. 34626606882, IFSC Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు IFS Code SBI 0012918 ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు abnas.tripuranthakam@gmail.com కు email ఇవ్వవచ్చును. పాస్‌పోర్టు సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM, పేరుతో A/c కలదు. PAN CARD NO AADAA3354K

మీకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 9912417906

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా. ఆం.ప్ర.**

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు. ఇది ప్రజాహిత పత్రిక**

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

గమనిక:- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING**
**I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,నెట్‌బ్యాంకింగ్/ చెక్కుట్రాన్స్‌ఫర్ చేసేవారికి అదనపు ఖర్చులేదు.**
**డి.డి.లు యజ్ఞోపవీతం,** మార్కాపురం పేరుతో పంపవచ్చు.
యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

| | |
|---|---|
| 1.దేశభక్తి | 2.హిందుత్వం |
| 3.ఆస్తికత్వం | 4.సదాచారాల సంరక్షణ |
| 5.వేదాల పరిరక్షణ | 6.శీలత |

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శప్రాయుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | =రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100


**ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోప వీతం',మార్కాపురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.**

మేనేజర్, యజ్ఞోపవీతం, పక్రటనల విభాగం.

ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



**గాయత్రి మంత్రం**
ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

**సంపుటి : 13 (8) ఫిబ్రవరి 2016 సంచిక : 11**

నీవు ప్రచురించే పత్రిక చౌకబారుదికాక స్థిరమైనదిగా,ఉదాత్త మైనదిగా ఉండాలి. శాశ్వత మైన విలువలున్న రచనలు చేయగల రచయితలను సంపాదించాలి.అలాంటి వారిని సమీకరించుకోవాలి.(15-9-1895న బ్రహ్మవాదిన్ అనే ఆంగ్ల పత్రికలో మొదటి వాక్యమిది). అలసింగ పెరుమాళ్ ఆపత్రిక సంపాదకులు.సేవకు,వినమ్రతకు ప్రతిరూపమై విరాజిల్లిన అలసింగ ధన్యుడు.

*పత్రిక అంటే: ఇష్టదేవతగా ఉండాలి.-స్వామి వివేకానంద.*

## విషయసూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | :5 |
| ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్‌పండుగలు, శుభముహుర్తాలు. | :6 |
| రాజకీయాలు ఇంతటిఆ దుర్భరస్థితిలో ఉంటాయా? | :7,8 |
| విజ్ఞాన వికాసముతో వేదాలలోని అద్భుత ఆవిష్కరణలు -బ్రహ్మశ్రీతెలకపల్లి | :9 |
| రథసప్తమి ప్రత్యేక వ్యాసం,శ్లోకాలు | :10,11 |
| **ధారావాహికం:**ఆధ్యాత్మరామాయణం -శ్రీ గోటేటి రామారావు | :12 |
| **ధారావాహికం:**మానవధర్మ చంద్రిక-కీ॥శే॥ గోపరాజు | :13 |
| యజ్ఞప్రాశస్త్యము | :14 |
| మహాభారతాన్ని ఎవరైనా పారాయణ చేయవచ్చు | :15 |
| మగవారి పెళ్ళిఖోసం ఏమి చేయాలి? | :16 |
| తెలంగాణ వార్తలు | :17 |
| అమెరికాలో సాహిత్య కార్యక్రమ వివరాలు | :18 |
| అర్చకుల వార్తలు | :19 |
| రాష్ట్ర సమాఖ్యవార్తలు | :14 |
| నేత్రదాన ప్రాధాన్యత | :15 |
| మూగబోతున్న వేదమంత్రం | :16 |
| వార్తలు | :17 |
| దేవాలయాల వార్తలు | :18 |
| ఆయుత చండీహోమం ప్రాముఖ్యత | :19 |
| బ్రాహ్మణ ఆణిముత్యాలు-కీ॥శే॥ అద్దేపల్లి రామమోహనరావు | :20 |
| గృహంలో గడప యొక్క ప్రాధాన్యత ఏమిటి? | :21 |
| **ధారావాహికం:**పురాణమీమాంస -శ్రీ కప్పగంతుల సోమయాజులు | :22,23 |
| మనం గుర్తుంచుకోవలసిన సూక్తులు | :24 |
| '9' అంకె ప్రాధాన్యత ఏమిటి? | :25 |
| ధర్మరక్షణకోసం లాఠీ పట్టాలి- కుర్తాళం పీఠాధిపతి పిలుపు | :26 |
| ఆచమనం అంటే ... | :27 |
| వార్తలు | :28 |
| **ధారావాహికం:**విద్యా,ఉద్యోగ సమాచారం | :29 |
| **ధారావాహికం:**బంగారంలో తరుగు ఎంత తీయాలి ? | :30 |
| **ధారావాహికం :** చిన్నారుల పేజి-పద్మపాద బయన్న కథ | :31 |
| హిందువుల్లో ఇంతమంది దేవుళ్ళా,షర్ చక్రాల గురించి | :32 |
| **ధారావాహికం :** ఆరోగ్య యజ్ఞం- మీ శక్తి గురించి మీరు తెలుసుకోండి! | :33 |
| ఫిబ్రవరి నెల రాశిఫలాలు | :34,35 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | :36 |
| హైదరాబాద్ వారి వివాహ సమాచారం | :37,38 |


**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.com**

# మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 8985498326.

శ్రీదోర్భాల కాశీనాధ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

శ్రీ కైలాససాగర్,కడప,సెల్:9440426556.

## విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ ఏ.వి.యస్.శివ,ఒంగోలు,సెల్: 8096258187

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ గుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్‌జిల్లా సెల్:9494985387.

శ్రీ అయ్యగారి రాజశేఖరశర్మ,చిన్నవరం,రాజమండ్రి,సెల్:9949958977.

శ్రీ సోమయాజులక్రిష్ణప్రసాదరావు,హిర,శ్రీకాకుళంజిల్లా,సెల్:9440273027.

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

**గమనిక: ప్రాతినిధ్యంలేని ప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్: 9966250595 ను సంప్రదించగలరు.2పాస్‌పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా,రూ.200/- పంపిన,వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును.నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతం పత్రిక చందాలు బుక్‌చేయవచ్చును.**

### చందాదారులకు గమనిక:-

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ చందా నెంబరు...మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలుపుతూ మాసెల్: 9966250595కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరోకాఫీ పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. *పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ పంపండి* ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. -సంపాదకులు


**సాయిసన్నిధి**

**బాబా ఆత్మీయుల మాసపత్రిక**

**విడిప్రతి రు.15/- వార్షికచందా రు.200/-**

**జీవిత చందా రూ.2000/-,వివరాలకు: 9912417906.**


### జనవరి నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

మా ఆత్మీయులు శ్రీగణపవరపు రంగారావు,సత్తెనపల్లె - 12వార్షికచందాలు

మా ధర్మవరం (అనంతపురంజిల్లా) ప్రతినిధి- శ్రీ కె.కృష్ణకిషోర్,- 6వార్షిక చందాలు.

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఏ.సుదర్శనరావు -2 వార్షిక చందాలు.

మా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ కాశీనాథ్‌శర్మ,- ఒక వార్షిక చందా.

మా ఆత్మీయులు శ్రీ వడగం వెంకటరత్నం, విశాఖపట్నం - రెండువార్షిక చందాలు.

మా ఆత్మీయులు శ్రీ శివానంద, హిందూపూర్- ఇద్దరిని.

వీరందరికి కృతజ్ఞతలు! ధన్యవాదాలు !!

### పాఠకులకు ముఖ్య గమనిక

యజ్ఞోపవీతం చందా చెల్లించడానికి లేదా యజ్ఞోపవీతం వారి వివాహబంధం పుస్తకము కొరకు లేదా సంధ్యావందనం వి.సి.డి లేదా జాతకం, ఇతరత్రా పుస్తకాల కోసం మీరు డబ్బు పంపేవారు ఈ జాగ్రత్తలు గమనించగలరు-

**1.**మీకు స్టేట్‌బ్యాంకు లేదా ఇతర బ్యాంకుల్లో అకౌంట్ వుంటే దానిద్వారా మా అకౌంట్ యస్.బి.ఐకి లేదా సిండికేట్ బ్యాంకు అకౌంట్‌కు మీచెక్కును ఆయా బ్యాంకుల్లో మా అకౌంట్‌నెంబరు వ్రాసి ఇస్తే మా అకౌంట్‌లో ఎలాంటి అదనపు ఖర్చులేకుండా ఎంతమొత్తమైతే అంతమొత్తం మాకు అందగలదు.

**2.**మీకు నెట్ బ్యాంకింగు సౌకర్యం వుంటే మా అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్‌కుఎలాంటి అదనపు ఖర్చులేకుండా పంపవచ్చు.

**3.**నగదుగా బ్యాంకులో మా ఖాతాకు జమచేస్తే మీరు బ్యాంకు సర్వీసు చార్జీలు రూ.50/-అదనంగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే మాకు మీరు పంపే పైకంలో కట్ అవుతుంది. గమనించగలరు.


4.పోస్టాఫీసుద్వారా కూడా ఈ.యం.ఓ సదుపాయంతో కూడా పంపవచ్చు.

5.సిండికేట్‌బ్యాంకు మా అకౌంట్‌కు మీరు నేరుగా ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా పైకం పంపవచ్చు.

***మరోముఖ్యవిషయం:*** మీరు బ్యాంకు లేదా యం.ఓ పంపగానే ఎందుకోసం పైకం పంపింది తెలుపుతూ సెల్ **9966250595**కు మెసేజ్ పంపండి.మేము చెక్‌చేసి తిరిగి మీకు ఫోన్ చేసి కన్‌ఫర్మ్ చేయగలము.

- సంపాదకులు.

గాయత్రి యంత్రం






## సంపాదకీయం

# సభలు,సమావేశాలు,సదస్సుల వల్ల ప్రయోజనం ఏమిటి?

ఆంధ్రరాష్ట్రంలో ఇటీవల వివిధ రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల వారు సభలు, సమావేశాలు,సదస్సుల పేరుతో జరుగుతున్నాయి. ఆయా ప్రాంతాలలో నిద్రాణమై వున్న బ్రాహ్మణ సంఘాలను చైతన్యపర్చేందుకు ఉపయోగపడుతుంది. మంచిదే.అయితే ఆయా ప్రాంతాల సంఘాలకు (బహుశా ఏ సంఘానికి నిర్ధిష్టమైన నిధులు వుండవు) కనుక, ఆయా సంఘనాయకులో లేదా బ్రాహ్మణుల్లో వున్న ధనవంతులనో విరాళాలు సేకరించి ఏర్పాటు చేస్తున్నారు.

ఇటీవల సింహాచలం,మదనపల్లి,మంత్రాలయం,ఆదోని ఇతరత్రా ఇటీవల సదస్సుల పేరుతో భారీస్థాయి సమావేశాలు జరిగాయి. ఈ సదస్సుల లక్ష్యం ఏమిటి? ఏదైనా ఒక సమస్యపట్ల అవగాహన కలిగించి తద్వారా అందరి మద్దతుతో కార్యాచరణచేసి తద్వారా సమస్య పరిష్కార దిశగా వెళ్ళడం. గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో **"బ్రహ్మ గర్జన"** పేరుతో ఒక లక్ష్య దిశగా కోట శంకరశర్మ 294 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేసి, ఆయా ప్రాంతాలవారిని చైతన్యపరిచి తుదకు ఇప్పడి ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌లో 3లక్షల మందితో గర్జించారు. దేశ చరిత్రలోనే అప్పుడు,ఆప్పుడిదాకా బ్రాహ్మణుల ఐక్యతతో జరిగిన ఏకైక భారీ సభ. ఆ సభ జరిగిం తర్వాత బ్రాహ్మణులు సామాన్యులు కాదని అన్యులు ముక్కున వ్రేలు వేసుకున్నారు.


ఇప్పుడూ మనకున్న అపరిష్కృతమైన సమస్యల అజెండాతో అలాంటి సభను నిర్వహిస్తే కాస్తో,కూస్తో ఫలితం ఉండేందుకు అవకాశం వుంది.అలాగాక ఇలా సదస్సులు పేరుతో బ్రాహ్మణ కార్పోరేషన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రతి సంఘం వారు తాము చేస్తున్న కార్యక్రమాలు చెప్పుకొంటూ కాలక్షేపం చేయడం వల్ల ఏమి ప్రయాజనం?

బ్రాహ్మణ కార్పోరేషన్ ఆవిర్భావం నిజంగా పార్టీలకతీతంగా చెప్పాలంటే చంద్రబాబు చేసినది సాహసోపేతమైన నిర్ణయం. ప్రస్తుతం నిధులు తక్కువైనా భవిష్యత్తులో పెరగగలిగే అవకాశం వుంది.ఏ పార్టీ అధికారంలో వచ్చినా ఈ కార్పోరేషన్ కొనసాగించాల్సిందే. తెలంగాణ ప్రభుత్వం కూడా బ్రాహ్మణ కార్పోరేషన్ ఆవిర్భావానికి అడుగులు వేస్తుంది.సంతోషం.రాష్ట్ర సంఘాలు,జాతీయ నాయకుల నాయకత్వంతో జాతీయ స్థాయిలో బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటుకు కృషిచేయాల్సి వుంది.ఈ దిశన రాష్ట్ర నాయకత్వం జాతీయస్థాయిలో పోరాడాల్సివుంది.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు.email: yagnopaveetham@gmail.com



# ఫిబ్రవరి,మార్చి,ఏప్రిల్ నెలల పండుగలు, సెలవులు మరియు శుభముహూర్తాలు



## ఫిబ్రవరి 2016

6.మాసశివరాత్రి,
శని త్రయోదశి
7.ధనిష్ఠ కార్తె
8.చొల్లంగి అమావాస్య
12.మదనపంచమి
14.రథసప్తమి
15.భీష్మాష్టమి
18.భీష్మఏకాదశి,
రామకృష్ణపరమహంస
జయంతి
20.శతభిష కార్తె
22.వ్యాస పూర్ణిమ
22.వ్యాస పూర్ణిమ
26.సంకటహర చతుర్థి

## మార్చి 2016

21 ఉగాది -తెలుగు
సంవత్సరం.
28 శ్రీరామనవమి.
29 ధర్మరాజ దశమి.
31 వాడపల్లి
తీర్థం,అమలాపురంలో
శ్రీవేంకటేశ్వరస్వామివారి
రథోత్సవం.

## ఏప్రిల్ 2016

8 వతేది ఉగాది
9వ తేది సౌభాగ్యశయన
వ్రతం
10వ తేది గణేష గమన పూజ
11వ తేది లక్ష్మీ పంచమి.
12వ తేది స్కంధ పూజ
యమునా జయంతి
13వతేది సూర్యపూజ
మేషసంక్రమణము,అశ్వినీకార్తె
14వ తేది అశోకాష్టమి,
అంబేద్కర్ జయంతి
15వ తేది శ్రీరామనవమి.
16వ తేది ధర్మరాజ దశమి.
17వ తేది దమన
ఏకాదశి,మొహరం
పీర్లపండుగ,రుక్మిణీపూజ
15వతేది వామన ద్వాదశి
16వ తేది మహావీర
జయంతి,అనంగ త్రయోదశి.
20వతేది ఇంద్రపూజ
22వ తేదీ హనుమ
విజయోత్సవం,చిత్రగుప్త
వ్రతం
25వ తేదీ సంకష్టహర
చతుర్థి.
27వతేది ధరణికార్తె.మత్స్య
జయంతి.
30వతేదీ శుక్రమౌఢ్యమి
ప్రారంభం.

## ఫిబ్రవరి నుండి ఏప్రిల్ 16వతేదీ వరకు ముహూర్తాలు

2016 ఫిబ్రవరి 17 ఆదివారం మాఘ శుద్ధ దశమి, మృగశిర నక్షత్రం, మేషలగ్నం, ఉ.10.47 ని॥లకు అన్నప్రాశన, వివాహం, ఉపనయనం,

2016 ఫిబ్రవరి 18 గురువారం మాగశుద్ధ ఏకాదశి, ఆరుద్ర నక్షత్రం, మేషలగ్నం, ఉ.11.08 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం వివాహం

2016 ఫిబ్రవరి 21 ఆదివారం మాఘశుద్ధ చతుర్దశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం రా.9.54 ని॥లకు ఉపనయనం, క్రయవిక్రయాదులకు

2016 ఫిబ్రవరి 24 బుధవారం మాఘబహుళ విదియ, పుబ్బ నక్షత్రం, మేషలగ్నం ఉ.9.28 ని॥లకు వివాహం, గృహప్రవేశము, ఉపనయనము.

2016 మార్చి 18 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ దశమి, పునర్వసు నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.59 ని॥లకు అన్నప్రాశన, క్రయవిక్రయాదులకు అక్షరాభ్యాసం

2016 మార్చి 20 ఆదివారం ఫాల్గుణ శుద్ధ ద్వాదశి, ఆశ్లేష నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.29 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, క్రయవిక్రయాదులకు.

2016 మార్చి 21 సోమవారం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, మఖ నక్షత్రం, మేషలగ్నం, ఉ.8.45 ని॥లకు అన్నప్రాశన, ఉపనయనం, డోలారోహణం.

2016 మార్చి 22 మంగళవారం ఫాల్గుణ శుద్ధ చతుర్దశి ఉత్తరా నక్షత్రం,వివాహ,గృహారంభ ప్రవేశం,బోరింగులకు ధనుషి రహితం.రాత్రి.తె॥ 1.35,మకరం రాత్రి గం॥3.06,కుంభం చోర తెల్ల॥ 5.24.

2016 మార్చి 23 బుధవారం పాల్గుణ శుద్ధ పౌర్ణి ఉత్తర నక్షత్రం,నూతన వాహన ప్రారంభం,రిజిస్ట్రేషన్ మిధున రాశి,మధ్యా॥ 12.48,కర్కాటకం మధ్యా॥ 1.45,సింహరాశి సాయం॥ 4.05,హస్త వివాహ,గృహప్రవేశం, గర్భాదానం,తుల చోర రాత్రి.9.25,ధనుషిర రాత్రి 1.31,వివాహ,గృహారంభ,ప్రవేశం,బోరింగు కుంభరాశి తెల్ల.5.20.

2016 మార్చి 24 గురువారం ఫాల్గుణ శుద్ధ బహుళ పాడ్యమి హస్తా,పెళ్ళి చూపులు, నిశ్చయ తాంబూలాలు,వ్యాపారం మిధునం రాశి మధ్యా॥ 12.44,కర్కాటక రాశి మధ్యా॥ 1.41,సింహం చోర సాయం॥ 4.51,చిత్త - వివాహ,గృహప్రవేశం,ధనుషి రాత్రి 1.27,మకర రాశి రాత్రి.2.58, గృహారంభ,ప్రవేశం,బోరింగు,వివాహం కుంభం చోర తెల్ల॥ 5.16.

2016 మార్చి 25 శుక్రవారం ఫాల్గుణ శుద్ధ బహుళ విదియ చిత్త నూతన వాహన ప్రారంభం,కర్నాటక వసు మధ్యా॥ 1.37,సింహం మధ్యా॥ 4.47,వివాహ,గృహప్రవేశ,గర్భాదానం,తుల రాశి రాత్రి 9.17,స్వాతి గృహ ప్రవేశం,వివాహం,ధనస్సు చోర రాత్రి.1.23,మకరం.రాత్రి.2.54వివాహ,గృహారంభ,ప్రవేశం కుంభం తెల్ల॥ 4.54.

2016 మార్చి 26 శనివారం ఫాల్గుణ శుద్ధ బహుళ తదియ వ్యాపారం,సింహరాశి సాయం॥4.43,వివాహ,గృహప్రవేశ, గర్భాదానం తులరాశి రాత్రి.9.13,ధనుషి వసు రాత్రి.1.19.

## ఏప్రిల్ 2016- చైత్రమాసం

ఏప్రిల్ 8వతేది - శుక్రవారం,శుక్లపాడ్యమి,అశ్వని నక్షత్రం మేషలఘ్నం ఉద॥ 7.10ని॥లకు నూతన కార్యక్రమములు,విదేశీ ప్రయాణములు,వీసా దరకాస్తులకు,నూతన వస్త్ర ధారణ,వస్త్రము,యాత్రలకు,అన్న ప్రాశన,క్రయ,విక్రయములు

ఏప్రిల్8వతేది- మిధన లఘ్నం ఉద॥ 10.14ని॥లకు అధికార్లను కలుసుకొనుట,నూతన కార్యాలయములు ప్రారంభించుట,విదేశీ ప్రయాణములు,వీసా దరకాస్తులకు,అన్న ప్రాశన,క్రయ,విక్రయములు మొదలగు దస్త్రములకు.

ఏప్రిల్ 8వతేది- తులా లఘ్నం రాత్రి గం॥ 8.15ని॥లకు అధికార్లను కలుసుకొనుట,నూతన కార్లాయములు ప్రాంభం,విదేశి దరకాస్తు,వీసా దరకాస్తు,అన్న ప్రాశన,క్రయ,విక్రయములు,వస్త్రములకు.

ఏప్రిల్9వతేదీ- శనివారం,శుక్ల తదియ,భరణి, మిధున లఘ్నం ఉద॥ 10.40ని॥లకు,దస్త్రం,నూతన వస్త్రధారణ ,క్రయ,విక్రయాదులు,

ఏప్రిల్ 11వతేది సోమవారం-శుక్ల పంచమి,రోహిణి,మేషలఘ్నం,ఉద॥ 7.12ని॥లకు అక్షరాభ్యాసం,అన్నప్రా,శంకుస్థాపన, దస్త్రములు,ఉపనయనము,క్రయవిక్రయములు,మిధున లఘ్నం ఉద॥ 11.28ని॥లకు క్రయవిక్రయములు,దస్త్రం,

ఏప్రిల్ 15వతేది శుక్రవారం శుక్ల నవమి,పుష్యమి,మిధున లఘ్నం ఉద॥ 9.45ని॥లకు,అక్షరాభ్యాసం,శంకుస్థాపన,నూతన కార్యాలయ ప్రారంభం,దస్త్రం,ఉపనయనం,గృహప్రవేశం,బోరులు ప్రారంభం


ఏప్రిల్ 16వతేది- శనివారం,శుక్ల దశమి,ఆశ్లేష,మిధున లఘ్నం ఉద॥ 11.10ని॥లకు అన్న ప్రాశన,క్రయవిక్రయాలు,దస్త్రం.

స్వామి వివేకానంద సూక్తులు: - పవిత్రత ఒక మహత్తర శక్తి. దానిముందు సర్వం భయంతో కంపిస్తుంది.

# రాజకీయాలు ఇంతటి దుర్భరస్థితిలో వుంటాయా?







**ఈ** ప్రశ్న వేస్తే వీడేం అమాయకుడు బాబూ! అని అనుకోక మానరు. రోహిత్ ఆత్మహత్య ఒక సంచలనం రేపింది. జాతీయ స్థాయి విపక్షాలు దీన్ని లబ్ది చేసుకోవడానికి భారీఎత్తున ప్రయత్నించాయి. ఇక జాతీయ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్‌గాంధీ ఒకటికి రెండుసార్లు హైదరాబాద్ వచ్చి వారికి సంఘీభావం తెలిపారు.అలాగే ఒక్క తెలుగుదేశం,టి.ఆర్.యస్,ఆరోపణలు ఎదుర్కొంటున్న బి.జే.పిపార్టీలు మినహా మిగతా పార్టీల వారందరూ ఈ ఘటనను సొమ్ముచేసుకోవాలనే ప్రయత్నం చేశారు.

రోహిత్ మరణం హత్యా? ఆత్మహత్యా?అన్నదే కాదు అతనిపేరు, కులం కూడా వివాదస్పదమే అయ్యింది.అతని అసలు పేరు చక్రవర్తి అని,కులం వడ్డెర అని తండ్రి చెబుతుండగా,తల్లి మాత్రం రోహిత్ అసలు పేరని, తాము యస్.సి.లమని చెబుతుంది.

అంతేకాదు రోహిత్ పాకిస్తాన్ ఉగ్రవాదుల సానుభూతి పరుడని,బీఫ్‌ను (ఆవు మాంసం) సమర్ధించాడని,హిందూవ్యతిరేకని పలు ఆరోపణలు ఆయన్ను చుట్టుమిట్టాడుతున్నాయి.ఏ.బి.వి.పి.కార్యకర్తలకు రోహిత్‌కు వున్న సిద్ధాంత పరమైన వైరంవల్ల వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదు చేయడం ఆయన్ను,ఆయనతోపాటు మరో నలుగురిని సస్పెండు చేశారు. ఈ సస్పెండ్ వల్ల మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నాడు. అయతే ఈ సూసైడ్‌నోట్ కూడా చాలా కొట్టివేతలతో నిండివుంది. అతనే కొట్టివేశాడా? లేక ఈ లేఖ చేతికి చిక్కించుకున్నవారు ఆనోట్‌లో పలు పదాలను, వ్యాక్యాలను కొట్టివేయబడింది.దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాల్సివుంది.బి.జే.పి ప్రభుత్వం తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాల్సివుంది.

బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో ఉన్నత భావాలు కలిగిన వ్యక్తి.రిజర్వేషన్‌ని కూడా ఆయన వ్యతిరేకించగా ఆరోజుల్లో రాజ్యాంగ కర్తలు వెనుకబడిన, బలహీన వర్గాలను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు అబేద్కర్‌నే నచ్చచెప్పి రిజర్వేషన్ కల్పించారు.భారతరాజ్యాంగాన్ని రూపొందించిన వారిలో అంబేద్కర్ కూడా ఒకరు.కేవలం ఒక్క అంబేద్కర్ ఒక్కడే భారతరాజ్యాంగ నిర్మాత కాదు.**వారితో పాటు గోపాలస్వామి అయ్యంగార్,అల్లాడి కృష్ణస్వామి అయ్యర్,పి.టి.కృష్ణమాచార్యులు(వీరు ముగ్గురూ బ్రాహ్మణులే), అంతేకాదు కె. యం.మున్షీ, సయ్యద్ మహమ్మద్ సాధుల్లా (వీరిద్దరూ ముస్లిం సోదరులు), వీరు గాక ఎన్. మాధవరావు అనే మరోవ్యక్తి కూడా వున్నారు.** భారత తొలి రాష్ట్రపతి డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఈ రాజ్యాంగాన్ని తయారు చేశారు.

ఇక ఆంధ్రరాష్ట్రంలో కాల్‌మని నిందితులు అరెస్టు కావడం,వారు బెయిలు తీసుకొని వారి కార్యకలాపాలు యధేశ్చగా సాగిస్తున్నారు.కాల్ మని బాధితులపై వీరిచర్యలు ఎలా కొనసాగుతున్నాయో,మీడియావారుగానీ,పోలీసులు గానీ వెల్లడి చేయడంలేదు. దీనిపై అసెంబ్లీలో అడిగిన పాపానికి రోజాను సంవత్సరం పాటు బహిష్కరణకు చేయడం తీవ్ర విమర్శలకు చోటు చేసుకున్నది.

అమరావతి భూములు ఇచ్చిన వారందరికీ రైతు రుణమాఫీ ఇప్పటికీ నెరవేరలేదు. అలాగే గ్రామకంఠను ఉంచుతామని దాన్ని కూడా చంద్రబాబు లాక్కోవడం,గ్రామాల్లోంచి రహదారులు వెళ్ళడం వంటి అనేక వివాదస్పద నిర్ణయాలు చంద్రబాబును కుదిపేస్తున్నాయి.

తాజాగా కాపు నాయకుడు,మాజీ మంత్రి ముద్రగడ వ్రాసిన నాలుగు లేఖలకు చంద్రబాబు స్పంధించకపోవడం, బహిరంగ సభకు అనుమతివ్వడంలో పలు ఇబ్బందులకు గురిచేయడం వంటి వాటిపై సైలెంట్‌గా జనవరి 31న కాపు గర్జనలో ఎవరూ ఊహించనట్లుగా రైల్‌రోఖో,రాస్తారోఖోను చేయమని పిలుపిస్తే విధ్వంసమే జరిగిపోయాంది. కాపులను బి.సి రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చిన బాబు అధికారానికి వచ్చిన 16నెలలకు స్పంధించి ఒక కమీషన్ వేయడం వారిని రెచ్చగొట్టేలా చేసింది.హామీ ఇచ్చేటప్పుడే తాము చేయగలిగిందీ చేయలేనిది ఆలోచించకుండా వారి ఓట్లకోసం వాగ్దానం చేస్తే కడుపు మండితే ఇలానే జరుగుతుంది మరి.రైతు రుణమాఫీలా పంగనామం పెడితే రైతుల్లా అందరూ ఊరుకోలేరుగా కాపులు. ఇది సున్నితమైన సమస్య అంటూ ఇపుడు చెప్తున్న బాబు అపుడు ఇది జటిలమైన సమస్య అని గుర్తించలేకపోయారా? రాజకీయ నాయకులకు మన దేశంలో వాగ్దానాలకు రెఫరండం చేస్తే ఒక్క పార్టీ నిలబడదు.మరీ పచ్చిఅబద్దాల వాగ్దానాలు చేసి, అనంతరం ఇలా జరగడం చంద్రబాబుకు కనువిప్పు కావాలి.

మిగతా ప్రక్కపేజీలో . .

7వ పేజీ తరువాయి . . .



గ్రేటర్ హైదరాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో ఒకరినొకరు సంఘీభావంతో విమర్శించుకోకుండా వున్నా ఆ తర్వాత ఎన్నికల తేదీ దగ్గర పడేసరికి కే.సి.ఆర్., చంద్ర బాబులు విమర్శాస్త్రాలు సంధించుకున్నారు.అయితే చంద్రబాబును నోటుకు ఓటు విషయం గురించి గాని,ఫోన్ ట్యాపింగ్ విషయంపై చంద్రబాబును విమర్శించ లేదు. దీన్నిబట్టి వారు ఒకరికొకరు పరస్పరం గప్‌చుప్‌న సర్ధుకు న్నారని తేలిపోయింది. అయితే ఇరు రాష్ట్రాల ప్రజలు ఇరువురు విషయాలను మర్చిపోలేరు. అంతేకాదు మీడియా కూడా ఏదో ఒకనాడు ఇరువుర్నీ నిలదీయక మానదు.

**ఇక మనకు లభించిన అవార్డుల విషయం:-**



చంద్రబాబు అవార్డు శిఫారసు చేయడంలో తన "కమ్మదనాన్ని" చూపారనే చెప్పాలి. పత్రికా రంగంలో స్వాతంత్ర్యంకోసం "ఆంధ్రపత్రిక"ను వెలువడించిన దేశోద్ధారక నాగేశ్వరావుకు గానీ ఆతర్వాత శంభుప్రసాద్‌కుగానీ,రాధాకృష్ణకు గానీ ఏ ప్రభుత్వం శిఫారసు చేయలేదు. అలాగే కృష్ణాపత్రిక సంపాదకులు ముట్నూరి కృష్ణారావుకు,అలాగే ఆంధ్రజ్యోతి ,ఆంధ్రప్రభకు దక్కని గౌరవాన్ని ఇపుడు ఈనాడు రామోజీ రావుకు లభించింది.రామోజీరావు తానె ప్పుడు ప్రజలకు సేవచేస్తు న్నాని తెలపలేదు.ఒక పరిశ్రమగా ఈనాడు స్థాపించారు. అలాగే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడైన యన్.టి.ఆర్‌కు మంచి ప్రచారం చేసి ముఖ్యమంత్రిని చేసిన ఘనత ఈ పత్రిక్కే చెందుతుంది.అంతేకాదు పత్రిక భాషను అంతకు ముందు వుండే గ్రాంధిక భాష నుండి ఈనాడు మార్పు చేసింది.



ఇక యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ వీరు ఒక సాహిత్య వ్యక్తిగా కన్నా రాజకీయ పలుకుబడి వున్న "కమ్మదనం" వున్న వ్యక్తి. కమ్మదనం వున్నవారు ఏపార్టీవారు వున్నా వీరిని అందలమెక్కించడం జరుగుతుంది. వీరు "ద్రౌపతి"పై వ్రాసిన నవల వివాదస్పదమైంది. ద్రౌపతి తన ఐదు మంది భర్తలే కాకుండా కర్ణుడ్ని కూడా కోరుకు న్నది అని ఆయన రచనలో వ్రాయడం చాలా వివాదా స్పదమైంది. మరి వీరికి భారతీయ జనతాపార్టీవారు అవార్డును అందజేయడం జరిగింది.

ఇక రాజమౌళి "కమ్మదనం" పద్మశ్రీ వరిం




చింది.చంద్రబాబుకు వెంకయ్య కలిస్తే ఏదైనా సాధ్యమే మరి.వాజ్‌పాయ్ అంతటివాడు మరో ఆరునెలలు ప్రధాని చేయాల్సివుంటే చంద్రబాబు కు అలిపిరి సంఘటనలో ఓట్లు దండుకోవచ్చని అసెంబ్లీతోపాటు లోక్‌సభకు ఎన్నికలు జరిపి ఇద్దరి పదవులు కోల్పోయే పరిస్థితి శ్రీమాన్ వెంకయ్యనాయుడు వల్లే జరిగిదని బి.జే.పి అధినాయకత్వం ఇప్పటికీ విమర్శింస్తుంది.

అమరావతి రాజధాని నిర్మాణానికి ఖర్చు ఎంత అన్న అంచనా లేదు. అయినా రాష్ట్రప్రభుత్వానికి దాదాపు 200కోట్లు విడుదల చేశారు. అక్కడ వీసమంత పని జరుగ లేదు.ఈ డబ్బులు పట్టిసీమకు ఖర్చు పెట్టారు. ఇక మన రాజధాని గతేం కాను.ఇలా అయితే మనతరం వాళ్ళు ఈ రాజధాన్ని చూడగలుగుతారా? అన్నది సందేహమే.

## మన ప్రధాని గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు....



18నెలలు ఒక్క సెలవూలేదు. ఆయన దేశంలో లేనిది 89రోజులు ఆఫీసు నుంచి దూరంగా ఉన్నది 100రోజులు విదేశీ భాషల తర్జుమా కోసం ఆయన ఎవర్నీ ప్రత్యేకంగా నియమించుకోలేదు. దూరదర్శన్ వారే ట్రాన్స్‌లేట్ చేస్తారు. ఆయన వాడే నెట్ స్పీడ్ కేవలం 34 యం.బి.పి.యస్.... దానికి ప్రత్యేకమేన బిల్లులేదు. ప్రధాని కార్యాలయం ఫోన్ బిల్లులోనే వస్తుంది. ఆశ్చర్యకరమైన విషయం ఆయనకు ప్రభుత్వం తరపునుంచి ఇంతవరకూ ఒక సెల్‌ఫోన్ కూడా ఇవ్వలేదు. స్వంత ఫోనే వాడుతున్నారు. ఆయన కోసం ప్రత్యేకంగా ఏ ఆహారము వండరూ. ఆయనకు సరిపోయినంత మాత్రమే స్వంత సొమ్ముతో కొన్న కిరాణా వెచ్చాలతోనే వండించుకుంటారు. అతిధులకు మాత్రమే ప్రభుత్వ ధనంతో విందు ఏర్పాటు చేస్తారు. ఆయన నెలవారి వచ్చే జీతం ఆడపిల్లల విద్య మరియు సంక్షేమం కోసం పని చేసే వివిధ సంస్థలకు ఇచ్చేస్తారు. ఆయనకున్న సరదా మంచి దుస్తులు వేసుకోవడం... వాటినికూడా ఏటా ఒకసారి వేలం వేసి వచ్చిన ధనం మొత్తం పేద ఆడపిల్లల వివాహాలకు ఇచ్చేస్తారు.



# విజ్ఞాన వికాసముతో వేదాలలోని అద్భుత ఆవిష్కరణలు.

విద్యావాచస్పతి వేదశ్రీ,విద్వచ్ఛిరోమణి
బ్రహ్మశ్రీ తెలకపల్లి విశ్వనాథశర్మ,యం.ఏ.,హైదరాబాద్.
ఫోన్: 040-24033326.సెల్: 9494872432.

**వే**దాలలో అసంబద్ధముగా కనపడే విషయాలు నవీన విజ్ఞానం పెరిగిన తర్వాత అద్భుత శాస్త్రీయ విజ్ఞాన అవతారాలు అవుతున్నాయి. రామ, భరత, లక్ష్మణ, శత్రుఘ్నులలో ప్రథముడైన శ్రీరాముని జ్యేష్ఠుడుందురు యుధిష్ఠిర, భీమార్జున, రకుల, సహదేవులలో ప్రథముడైన యుధిష్ఠిరుని పాండవజ్యేష్ఠుడుందురు. అశ్వని, భరణి, కృత్తిక... రేవతి అత్యాది 27 నక్షత్రములలో అశ్వినినీ జ్యేష్ఠా నక్షత్రమనుటలేదు. వేదాలలో నక్షత్ర క్రమము కృత్తికాదిగా ఉన్నది. కృత్తిక, రోహిణీ, మృగశిర... భరణి ఈ విధముగా కృత్తికనైన జ్యేష్ఠానక్షత్రమనుటలేదు. జ్యోతిషములో కొన్ని విషయాలకు అశ్వినీ ప్రథమ నక్షత్రము వేదాలలో కృత్తిక ప్రథమ నక్షత్రము అందుకే అనాదిగామన దేశములో అశ్వినీ నక్షత్రమునాడు పూర్ణచంద్రుడైన పూర్ణిమతో ఆశ్వయుజ మాసము ఐపోగా తర్వాత వచ్చు దీపావళినాడు లక్ష్మీపూజ చేసి కార్తీకమాస శుక్ల పాడ్యమి నుండి మన ఆర్యవైశ్యులు కొత్త వ్యాపార గణన లెక్కల పుస్తకములు ప్రారంభింతురు. కాని **చైత్రే మాసి సితే బ్రహ్మ స్వసర్జ ప్రథమే2హని** అని ఉండుటచే చైత్రమాసిదిగా క్రొత్త సంవత్సరము లెక్కించుచున్నాము. ఆ చైత్రశుక్ల పాఢ్యమినుండే శక కాలమునకు పంచాంగములను సరి చేసుకొని అహర్గణన ప్రారంభింతురు. కాని మన 27 నక్షత్రాలలో అశ్విన్యాదిగా18వ నక్షత్రమునకు వేదములు జ్యేష్ఠ అను నామమును ఇచ్చినవి. ఇందులో విశేషమేమిటి అనగా " **అనూరాధా జ్యేష్ఠాంతం వృశ్చికం**" అనుటచే సుమారుగా సెప్టెంబర్, అక్టోబర్ మాసములలో రాత్రి 8,9 గం.ల మధ్యలో దక్షిణాకాశము వైపు చూచినచో తేలు ఆకారములోనే ఎన్నో చుక్కలు ఉండి తోక చివర్లో పైకి ఒంపు తిరిగి ఆ చివరి నక్షత్రము ఆ తోక ముల్లు పదునుగా ఉండుటవలె కనుక మినిక్ మినిక్ మని జ్యేష్ఠ నక్షత్రము మిక్కిలి సన్నగా ఉండును. మన సాధారణమైన దృష్టికి అరుంధతి నక్షత్రమంత సన్నగా ఉండునట్లు కనపడును. దానికి వేదము జ్యేష్ఠా అను పేరు పెట్టినది.జ్యేష్ఠా అనగా పెద్దది అని అందరికి తెలుయును.మరి అంత సన్నగా ఉన్న దానికి పెద్దది అను అర్ధమిచ్చు జ్యేష్ఠాఅను పేరు వేదములు ఎందుకు పెట్టినవి? ఆ నక్షత్రమునకు దేవజ్యేష్ఠుడైన ఇంద్రుడు అధిపతి అట. అనగా ఇంద్రలోకము ఆ జ్యేష్ఠా నక్షత్రములో ఉన్నదని తలంపవలెను. కాని నవీన ఖగోళశాస్త్రము ప్రకారము జ్యేష్ఠా నక్షత్రమునకు **అంతేరే** అని పేరు ఆ నక్షత్రమట నవీన ఖగోళశాస్త్రములో వ్రాసినారు, అది ఒక నక్షత్రము కాకాపోవచ్చునట. అది అనేక నక్షత్రముల గుచ్ఛముల (గెలాక్సీ) సముదాయం కావచ్చునట.ఇది ఒక నోవానో,నెబ్యూలానో కావచ్చునట. కానీ మనకు సన్నటి ఒక తార వలె కనపడును. మరి అనేక నక్షత్రముల సముదాయమైన నోవ అని తెలియుటచేతనే కదా. **ఇంద్రో జ్యేష్ఠనామధిపతి:**అని జ్యేష్ఠాఅని ఒక తారగా కాకుండా **జ్యేష్ఠానాం** బహువచనములో చెప్పుటచే అనేక తారల సముదాయమని తెలిసినట్లగుచున్నది.

ఈ విధముగా నవీన విజ్ఞానము అధికమగుకొలది వేదాలలో అసంబద్ధముగా కనపడే విషయాలు అద్భుత శాస్త్రీయ విజ్ఞానావతారాలు అగుచున్నది. అందురును గ్రహించవచ్చును. ఇట్లు చాలా పెద్దగా ఉన్న నక్షత్ర సముదాయం అంతులేని దూరము ఉండుటచే సూదిమొనంత చిన్నగా కనపడుచున్నది. వేదము అపౌరుషేయము కనుక ఇది చాల పెద్ద నక్షత్ర గుచ్ఛమని గ్రహించుటచే దీనికే జ్యేష్ఠానామకరణము చేసెను. ఇదే వేదముయొక్క అద్భుత అపౌరుషేత్వమునకు ప్రమాణము.

## తెలుగు సినీ ఇండ్రస్ట్రీలో వున్న యువ దర్శకులు




1.త్రివిక్రమ శ్రీనివాస్,(ఆకెళ్ళ శ్రీనివాసశర్మ),2.కె.దశరథ్,3.కోన వెంకట్,4.హరీష్ శంకర్,5.ఇంద్రగంటి మోహన్‌కృష్ణ,6.అవసరాల శ్రీనివాస్.

**బ్రాహ్మణుడు సమాజానికి ఆదర్శవంతంగా వుండాలి.**

**అపుడే సమాజం మనల్ని గౌరవిస్తుంది.**

**- యజ్ఞోపవీతం**

## ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:..................................................

ఊరు:..................................................

మీప్రశ్న:..................................................

..................................................

..................................................

పంపినవారి సంతకము.

**స్వామి వివేకానంద సూక్తులు:** - పని చెయ్యండి! పట్టువిడువవద్దు! ధైర్యంగా ఉండండి! దేన్నైనా, ఎలాంటిదాన్నైనా ఎదుర్కోండి.

రథసప్తమి సందర్భంగా ప్రత్యేక వ్యాసం . . .

# రథసప్తమి ప్రాశస్త్యం

**సూర్యగమనానికి సూచిక రథసప్తమి**

*సూర్యభగవానుడు మానవునికి కనిపించే ప్రత్యక్ష దైవం. మానవుని ఆయురారోగ్యాలకు సూర్యభగవానుడు మన మానవశరీరంలో అనేక రుగ్మతలను సూర్యరశ్మిద్వారా తొలగించబడతాయి.* ***కనుక మనం సూర్యభగవానుని తప్పక నిత్యం పూజించాలి.***

**హి**ందువులు సూర్యుడిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగలలో **రథ సప్తమి** ముఖ్యమైనది. సూర్యుడిని జగత్తుకు వెలుగునిచ్చే దైవంగా హిందువులు ఆరాధిస్తారు. ***మాఘ మాసంలోని శుక్లపక్షంలోని ఏడవ రోజును రథసప్తమిగా పాటిస్తారు.*** సూర్యుడి రథాన్ని ఏడు గుర్రాలు లాగుతుంటాయని, ఆ గుర్రాల గమనం ఆ రోజు దక్షిణం నుండి ఉత్తరానికి మళ్ళుతుంటాయని, పురాణాలు వెల్లడిస్తున్నాయి. ఇలా సూర్యుడి గమనం దక్షిణం నుండీ ఉత్తరానికి మారేది రథసప్తమి రోజునే అని అంటారు. రథసప్తమి రోజునుండే ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. ఇది హిందూ పురాణ గాథలయితే **ఖగోళ శాస్త్ర పరంగా రథసప్తమికి ఉన్న విశిష్టత ఏమిటంటే**

హిందువుల పురాణాలలో సూచించిన సూర్య గమన గాథను సమర్ధించే విధంగా ఖగోళ శాస్త్ర వివరణ కూడా ఉన్నది. అదేమిటంటే రథసప్తమి రోజు నుండే సూర్యుడి గమనం దక్షిణ దిశ నుండి ఉత్తర దిశకు మళ్ళుతుందని ఖగోళ శాస్త్రం కూడా చెబుతుంది. ఇలా సూర్యుడిగమనం మారడం వలన ఋతువులు ఏర్పడుతున్నాయని మనకు తెలుసు.

రథసప్తమిని సూర్యుడి జన్మదినంగా కూడా హిందువులు పాటిస్తారు. **రథసప్తమి రోజు సూర్యుడి దేవాలయాలున్న ఒరిస్సాలోని కోణార్క్‌లోనూ, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా అరసవెల్లిలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అరసవెల్లిలోని సూర్యుడి ఆలయంలో రథసప్తమి రోజు ఒక అద్భుత దృశ్యం కానవస్తుందని చెబుతారు. ఆ రోజు ఉదయం సూర్య కిరణాలు అరసవెల్లిలోని సూర్యుడి పాదాలను స్పృశిస్తాయని చెబుతారు. సంవత్సరంలో రెండు రోజులు మాత్రమే ఈ విధంగా జరుగుతుంది.** ధనుర్మాసం ఆరంభం శుభ దినం నుంచి వరసగా వాకిట్లో గొబ్బెమ్మలను పెడ్తారు. కొన్ని ప్రాంతాలలో కేవలం ఉదయాన తులసి కోట దగ్గర మాత్రమే పెడ్తారు. సాయంకాలాలు వాడల్లో ఒక్కొక్కరి ఇంట్లో ఒక్కో రోజుగా సందెగొబ్బెమ్మలు పెట్టి, దీపాలు వెలిగించి, బాలికలు, కన్నెలు గొబ్బి ఆడతారు. గొబ్బెమ్మల చుట్టూ అడుగులో అడుగేసి తిరుగుతూ ఏక కంఠంతో చప్పట్లు, తాళాలు కాగా పాడే జానపద గీతాలు మదిని పులకింప చేస్తాయి. నందగోపాలుడు వచ్చి నిలుచున్న భావనకు గురి చేస్తాయి. లక్ష్మీ కళ ఉట్టిపడుతుంది. ఆ ప్రాంగణం అంతా ముగ్గులతో, ముగ్ధలతో శోభాయమానంగా వుంటుంది.

**శ్రీ సూర్య స్యప్రాత: స్మరణమ్**

*ప్రాత: స్మరామి ఖలు తత్సవితుర్వరేణ్యం*
*రూపం హిమండల మృచో థ తనుర్యజూంషి,*
*సామాని యస్య కిరణా: ప్రభవాది హేతుం*
*బ్రహ్మో హరాత్మక మలక్ష్యమచింత్యరూపమ్.* 1
*ప్రాతర్నమామి తరణిం తనువాజ్మనోభి:*
*బ్రహ్మేంద్రపూర్వకసురై ర్నుతమర్చితం చ,*
*వృష్టిప్రమోచన వినిగ్రహ హేతుభూతం*
*త్రైలోక్య పాలన పరం త్రిగుణాత్మకం చ.* 2
*ప్రాతర్భజామి సవితారమనంతశక్తిం*
*పాపొఘశత్రుభయరోగహరం పరం చ*
*తం సర్వలోకకలనాత్మక కాలమూర్తిం*
*గోకంఠ బంధన విమోచనమాదిదేవమ్* 3

*శ్లోకత్రయమిదం భానో: ప్రాత: కాలే పఠేత్తుయ:*
*స సర్వవ్యాధి నిర్ముక్త: పరం సుఖమవాప్నుయాత్*
*ఇతి సూర్యస్య ప్రాత: స్మరణమ్*

**ఈ శ్లోకాలు ప్రాత:కాలమందు సూర్యభగవానుని ముందు నిలిచి భక్తిశ్రద్ధలతో రోజుకు 11సార్లు పఠించిని సమస్త రోగాలు మటుమాయం కాగలవు.**

**సూర్య ప్రార్థన : -**

సప్తాశ్వరథ మారూఢం ప్రచండం కశ్యపాత్మజం
శ్వేత పద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహం॥

**రథసప్తమి రోజు స్నానం చేసేటప్పుడు పఠించవలసిన శ్లోకం : -**

శ్లో॥యద్యజ్జన్మ కృతం పాపం మయా సప్తసు జన్మసు
తస్య రోగంచ శోకంచ సమస్తం హంతు సప్తమీ

**వివరణ**- రథసప్తమినాడు స్నానం చేసేటప్పుడు జిల్లేడు ఆకు, రేగిపండు తలమీద ఉంచుకుని ఈ శ్లోకం పఠిస్తే ఏడు జన్మల నుంచి వెన్నెంటి వస్తున్న పాపాలు నశిస్తాయి.



"ఓం నమో భగవతే సూర్యాయ"



"ఓం నమో భగవతే సూర్యాయ"

స్వామి వివేకానంద సూక్తులు: - మనిషిలో ముందుగానే నిక్షిప్తమైవున్న పరిపూర్ణతకు ఒక రూపాన్ని ఇచ్చేది విద్య.

# సూర్యాష్టోత్తర శతనామస్తోత్రమ్

అరుణాయ శరణ్యాయ కరుణారససింధవే,
అసమాన బలాయార్తరక్షకాయ నమో నమః. 1

ఆదిత్యాయాదిభూతాయ అఖిలాగమవేదినే,
అచ్యుతాయాఖిలజ్ఞాయ అనంతాయ నమో నమః. 2

ఇనాయ విశ్వరూపాయ ఇజ్యాయేంద్రాయ భానవే,
ఇందిరామందిరాప్తాయ వందనీయాయ తే నమః. 3

ఈశాయ సుప్రసన్నాయ సుశీలాయ సువర్చసే,
వసుప్రదాయ వసవే వాసుదేవాయ తే నమః 4

ఉజ్జ్వలాయోగ్రరూపాయ ఊర్ధ్వగాయ వివస్వతే,
ఉద్యత్కిరణజాలాయ హృషీకేశాయ తే నమః 5

ఊర్జ స్వలాయ వీరాయ నిర్జయాయ జయాయ చ,
ఊరుద్వయాభావరూపయుక్త సారథయే నమః 6

ఋషివంద్యాయ రుగ్ఘ్నస్త్రే ఋక్ష చక్రచరాయ చ,
ఋజు స్వభావచిత్తాయ నిత్యస్తుత్యాయ తే నమః. 7

ౠకారమాతృకావర్ణ రూపాయోజ్జ్వల తేజసే,
ౠక్షాధినాథమిత్రాయ పుష్కరాక్షాయ తే నమః. 8

లుప్తదంతాయ శాంతాయ కాంతిదాయ ఘనాయ చ,
కనత్కనకభూపాయ ఖద్యోతాయ నమో నమః. 9

లూనితాఖిలదైత్యాయ సత్యానంద స్వరూపిణే,
అపవర్గ ప్రదాయార్తశరణ్యాయ నమో నమః. 10

ఏకాకినే భగవతే సృష్టిస్థిత్యంత కారిణే,
గుణాత్మనే ఘృణిభృతే బృహతే బ్రహ్మణే నమః. 11

ఐశ్వర్యదాయ శర్వాయ హరిదశ్వాయ శౌరయే,
దశదిక్సంప్రకాశాయ భక్తవశ్యాయతే నమః. 12

ఓజస్కరాయ జయినే జగదానందహేతవే,
జన్మమృత్యుజరావ్యాధి వర్జితాయ నమో నమః. 13

ఔచ్చస్థాన సమారూఢ రథస్థాయా సురారయే,
కమనీయకరాయాబ్జవల్లభాయ నమోనమః. 14

అంతర్బహిః ప్రకాశాయ అచింత్యాయాత్మరూపిణే,
అచ్యుతాయామరేశాయ పరస్మైజ్యోతిషేనమః. 15

అహస్కరాయ రవయే హరయే పరమాత్మనే,
తరుణాయ వరేణ్యాయ గ్రహాణాం పతయే నమః. 16

ఓం నమో భాస్కరాయాదిమధ్యాంతరహితాయ చ,
సౌఖ్యప్రదాయ సకలజగతాం పతయే నమః. 17

నమ స్సూర్యాయ కపయే నమో నారాయణాయ చ,
నమో నమః పరేశాయ తేజోరూపాయ తే నమః. 18

ఓమ్ శ్రీం హిరణ్యగర్భాయ ఓం హ్రీం సంపత్కరాయచ,
ఓం ఐంఇష్టార్థధాయ ప్రసన్నాయ నమో నమః 19

శ్రీమతే శ్రేయసే భక్తకోటిసౌఖ్యప్రదాయినే,
నిఖిలాగమవేద్యాయ నిత్యానందాయ తే నమః 20

యో మానవస్సంతతమర్క మర్చయన్
పఠేత్ ప్రభాతే నిమలేన చేతసా,
ఇమాని నిమాని చ తస్య పుణ్యం
ఆయుర్ధనం ధాన్యముపైతి నిత్యమ్. 21

ఇమం స్తవం దేవవరస్య కీర్తయేత్
శృణోతి యో యం సుమనా స్సమాహితః,
స ముచ్యతే శోకదవాగ్ని సాగరాత్
లభేత సర్వాన్ మనసో యథేప్సితాన్. 22

**ఇతి సూర్యాష్టోత్తర శతనామస్తోత్రమ్**




**మేడిన్ ఇండియా మెట్రో కోచులు భారత్ నుండి ఆస్ట్రేలియాకు మొట్టమొదటి సారిగా ఎగుమతి చేయడం జరిగింది......ఇది మోదీ విజయం కాదా......**







వ్యాస ప్రణీతమగు ఆధ్యాత్మ రామాయణం

# ఆధ్యాత్మ రామాయణం

-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్రసంపాదకులు.

## "అరణ్య కాండము"



**రా**ముడు కవచము తొడుగుకుని, ధనువును, రెండు అక్షయ తూణీరములను తీసుకుని యుద్ధమునకు సన్నద్ధుడ య్యెను. ఖరదూషణాదులతో బాటు, వారి అనుచరులు చిత్ర విచిత్రమైన ఆయుధములు, రాళ్లు, వృక్షములు తీసుకుని రామునిపై బడిరి. రాముడు అవలీలగా వాటన్నిటినీ తన శరములచే పొడి కావించి నాడు. ఖర త్రిశిర దూషణాలందర్నీ అరజాము కాలముననే సంహరించి నాడు. లక్ష్మణుడు గుహ నుండి సీతను తీసుకుని వచ్చి రాముని కప్పగించి నాడు.రాక్షసులందరినీ రాముడొక్కనిచే చంపబడుట సీతకు ఆశ్చర్యము కల్గించినది. సీత ప్రసన్నవదనంతో రాముణ్ణి కౌగిలించుకుని, శరీరము పైగల చిరుచిరు గాయములను చేతితో నిమిరెను.మహా భయంకరులగు పద్నాల్గువేల మంది రాక్షసులూ హతులు కావడమూ చూచి, శూర్పణఖ పరుగుపరుగున లంకకు వెళ్ళి, విలపిస్తూ, సభామధ్యమునున్న రాముని పాదములపైబడి, ఘోరాతి,ఘోరముగా విలపించెను. భయముతో విలపి స్తున్న శూర్పణఖను చూచి, **'చెల్లీ అమ్మా, నీకీ వికృతరూపము కల్గించిన వారెవరు. ఇంద్రుని చేతనా, వరుణుని చేతనా, యముని చేతనా, కుబేరుని చేతనా సందేహించక చెప్పుము, వారిని వెంటనే భస్మము చేసెదను,** అని రావణుండనంగనే **'అన్నా! నీవు ప్రమత్తుడవు, మద్యపాన, స్త్రీ ఆసక్తుడవు, కన్నుల్లేని గూఢచారులను పెట్టుకుని నీవేమి రాజు కాగలవు? యుద్ధమున ఖరుడు హతుడైనాడు. దూషణ త్రిశిరాది రాక్షస శ్రేష్ఠులే గాకుండా, పద్నాల్గు వేల మంది రాక్షసులు ఒక్క రాముని చేతిలోనే హతులైనారు. మునీంద్రు అందరికీ జనస్థానము నిర్భయ సంచారము కావించబడినది. ఈ విషయము నీవెరుగవు. అందుకే నిన్ను మూఢుడను చున్నాను'. రాముడా! ఎవరు? రాక్షసులందరూ అతనిచేత ఏల చంపబడిరి? సోదరీ!"** సవిస్తముగ తెలుపుము అనంగానే ' జన స్థానము నుంచీ ఒకనాడు గౌతమీ తీరమున పోవుచుంటిని. అచట మునిజన ఆవాసమైన **'పంచవటి'** అను ఆశ్రమమున్నది. అక్కడి ఆశ్రమములో పద్మపత్ర లోచనుడు, ధరుర్బాణధారీ, జటావల్కమున శోభించువాడైన రాముణ్ణిచూచితిని. అతనివలనే అతని తమ్ముడు అక్ష్మణుడూ అందగాడే! ఆ రాముని భార్య సీత త్రిలోక సౌందర్యవతి. అపర మహాలక్ష్మి, దేవ నాగ గంధర్వ మానవ జాతుల్లో ఆమె అంతటి అందమైన యువతిని నేను చూడలేదు, చూడబోను, శుభలక్షణయగు ఆమె కారణంగానే ఆ వనము శోభించుచున్నది. అన్నా ఆమెను నీ భార్యగా కొనివచ్చుటకై నేనుద్యుక్తురాలనై అటకేగితిని. అంతట లక్ష్మణుడు నా ముక్కు చెవులను కోసెను. రాముని ప్రేరణంతోనే అతడీ దుష్కృత్యము చేసెను. నేనతి దు:ఖముతో రోదిస్తూ ఖరుని వద్దకేగి ఈ విషయము చెప్పితిని. అతడు తన సేనాపతులతో, సైన్యముతో రామునితో యుద్ధమునకు తలపడెను. మహాబాహువులు కల రాముడు ఒక్కడే అందర్నీ నిముషముల్లో సంహరించినాడు. అన్నా! రాముడే తలచుకొన్నచో ముల్లోకములోని వీరులందర్నీ అరనిముషంలో భస్మంచేయగల సమర్థుడు.

అన్నా! అత్యంత సౌందర్యవతి యైన రాముని భార్య సీత నీ భార్యయైనచో నీ జీవితమే సఫలమగును. కావున అన్నా సీతను యెటులైనను తెచ్చుకుని నీ భార్యను చేసుకొమ్ము. కానీ నీవీరూపమున వెళ్ళినచో రాముని ముందు నిలువజాలవు. అతనిని మాయా మోహితుణ్ణి చేసి, నీవు అన్యరూపములో ఆ అనన్య సౌభాగ్యవతిని చేకొనుము. అదియే నాకానందం కల్గించును' అని శూర్పణఖ అనగా, రాక్షస రాజగు రావణుడు, శూర్పణఖచే ప్రేరేపించిన ప్రేమ పూరితవాక్యులతో సీతను దక్కించుకొనే ఆలోచనా ధోరణితో అంత:పురము ప్రవేశించెను.

హంసతూలికా తల్పమున పరుండినాడే తక్క అతనికి ఆ రాత్రి నిదుర పట్టలేదు. మనుష్య మాత్రుడూ, ఏకాకియైన రామునిచే అతిభయంకర వీరుడగు నా సోదరుడు ఎటుల సంహరింపబడినాడు. ఆశ్చర్యముగ ఉన్నది. లేదా రాముడు మానవుడు కాడా? మహాబలిష్టులగు నా బలగముతో సహా నన్ను సంహరింపచేయుటకు బ్రహ్మచేత ప్రార్థింపబడిన మహావిష్ణువే మనుష్యరూపమున రాముడై జన్మించెనా? ఇది శుభతరుణము. పరమాత్మచేత నేను వధింపబడిన వైకుంఠం చేరెదను. అట్లు గాకున్న యీ రాక్షస రాజ్యమును చిరకాలము పాలించెదను. రాముని కడకు తప్పక వెళ్లెదను. అని నిశ్చయించుకొనెను.

ఈ విధముగ రాత్రంతయు ఆలోచించిన రావణుడు, రాముడు పరమేశ్వరుడు యగు **'హరి'** యని గ్రహించి, **'విరోధ బుద్ధితోనే విష్ణువును చేరెదను గాక. భక్తితోడ భగవతుడు ప్రసన్నుడు కాడుకదా** యని రావణుడొక నిశ్చయమునకు వచ్చెను.

**మిగతా వచ్చేసంచికలో . . .**

**గత ఏడాది శివరాత్రికి చందా సేకరించి**
**ఇటీవల పంపినవారు**
**శ్రీడి.వి.అవధాని,భీమవరం రూ.1296/-**
వీరికి మా ధన్యవాదాలు.
- అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం,
త్రిపురాంతకం.ప్రకాశంజిల్లా.






# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

గత సంచిక తరువాయి

**779.** **దశరథకృత శనిస్తోత్రం :** ప్రతి దినము పఠించిన శనిపీడతొలగును. శని మహాదశ యందు, అంతర్దశలందు పఠించి ఫలితమందండి.

*ఓం నమ: కృష్ణాయ నీలాయ: శితి కంఠనిభాయచ । నమ:*
*పురుష గాత్రాయ స్థూలరోమావ్రితాయచ ॥*
*నమోనీలమణి గ్రీవ నీలోత్పలనిభాయచ ।*
*నమోనిత్యం క్షుధార్తాయ హృత్యస్తాయనమోనమ: ॥*
*నమ: కాలాగ్ని రూపాయకృతాంతాయ నమోనమ: ।*
*నమోఘోరాయ రౌద్రాయ కరాళినే ॥*
*నమస్తే సర్వభక్షాయ వలీముఖ నమోస్తుతే ।*
*సూర్యపుత్ర నమస్తే స్తు కాశ్యపాయ నమోనమ: ।*
*నమో మందగతే తుభ్యం కృష్ణవర్ణనమోస్తుతే ।*
*తపసాదగ్ధదేహాయ నిత్యం యోగరతాయచ ॥*
*జ్ఞానచక్షో నమస్తేస్తు కాశ్యపాత్మజసూనవే ।*
*తుష్టోదదాతి రాజ్యంచరుష్టోహరతి తక్షణాత్ ।*
*దేవాసుర మనుష్యాశ్చ పశపక్షి మహోరగా:*
*త్వయా విలోకితాస్సర్వేస్యమాశుప్రజంతితే ॥*

<u>శనీశ్వర మంత్రం</u> :

***"ఓమ్ శమగ్నిరగ్ని భిస్కరచ్ఛన్న స్తపతు సూర్య: ।***
***శం వాతో వాత్వరపా అపస్రిథ: ।***

(నిత్యమూ ఏడు సార్లు జపించేది).

**780.** సత్యము పలికే వానికి లభ్యం కానిది వుండదు. క్రమశిక్షణ లేని వ్యక్తి ఎండుటాకు లాంటివాడు. వాని అభివృద్ధి తాత్కాలికమే గాని శాశ్వతంగాదు.

**781.** **(అ)** స్పష్టమైన చూపు కొరకు **"ఓం జ్యోతిషాంపతయేనమ:"** అను మంత్రమును నిత్యమూ 108 సార్లు జపించేది.

**(ఆ)** దురలవాట్ల నుండి విముక్తి కొరకు **"ఓం ఋషీకేవాయనమ:'** అని జపించేది.

**(ఇ)** చేస్తున్న ఉద్యోగంలో సంతృప్తి కొరకు **"ఓం శర్మణేనమ:"** అని జపించండి.

**(ఈ)** ఆరోగ్య కరమైన బిడ్డలు పుట్టుటకు **"ఓం విధాత్రేనమ:"** అని జపించేది.

**(ఉ)** దుష్టశక్తులనుండి కాపాడుకొనుటకు **"ఓం స్థవిష్ఠాయనమ:"** అని జపించేది.

**782.** "ధర్మోవిశ్వస్యజగత: ప్రతిష్ఠా లోకే ధర్మిష్ఠం ప్రజా ఉప సర్పన్తి ధర్మేణ । పాపమ పనుదతి ధర్మే సర్వం ప్రతిష్ఠితం తస్మాత్ ధర్మం పరమం వదంతి ॥ "

ఈ సృష్టిని ధర్మమే భరిస్తుంది. ధర్మానికి బద్ధుడైన వాని దగ్గరకే జనులంతా వెళ్తారు. ధర్మం ద్వారా మనిషి చేసిన పాపం నశి స్తుంది. ధర్మంలోనే అన్నీ మిళితమైవున్నాయి. అన్నింటికన్నా యీ కలియుగంలో ధర్మమే గొప్పది. ఏనాటికైనా ధర్మమే జయి స్తుంది.

**783.** ప్రతిఫలం ఆశించకుండా చేసే పనులు మహాసముద్రం కంటె గొప్పవి. చెట్టు తనపండు తాను తినదు. నదీ తన నీరు తాను త్రాగదు. అట్లే సత్పురుషులు చేయు పనులు పరులకోసమే చేస్తారు.

**784.** <u>**శ్రీ హనూమన్మృత్యుంజయ మంత్రము**</u> :

***ఓమ్ నమో భగవతే మహాబలపరాక్రమాయ ।***
***మహావిపత్తి నివారణాయ ।***
***భక్తజన మనోభీష్ట కల్పనా కల్పద్రుమాయ దుష్టజన మనోరథస్తంభనాయ ।***
***ప్రభంజన ప్రాణ ప్రియాయశ్రీమ్ ॥***

(ఈ మంత్ర పఠన ప్రభావముచే శత్రువులే మిత్రులవుతారు)

**785.** తపస్సు చేత పాపాన్ని క్షీణింపజేసుకోవాలి. శాంత స్వరూపులుగా మెలగాలి. రాగద్వేషాలకతీతులుగా మెలగాలి. జ్ఞాననేత్రంతో సంచరిస్తూ మోక్షం పట్ల ఆసక్తితోనుండాలంటూ ఆదిశంకరులవారు ఆత్మబోధలో చెప్పారు.

**786.** <u>**కర్తరి**</u> :సూర్యుడు భరణి 3,4 పాదములలో సంచరించే కాలమును చిన్న కర్తరి యని, డొల్లు కర్తరియని అంటారు. కృత్తికా నక్షత్రములో, రోహిణి 1వ పాదములో సంచరించే కాలమును అగ్ని కర్తరి లేక పెద్ద కర్తరి అని అంటారు. గృహ సంబంధిత పనులు చేయరాదు.

**787.** <u>**దుష్ట తారలు – దానములు**</u> : జన్మతారకు శానం (తోట కూర), విపత్తారకు గుడం(బెల్లం), ప్రత్యక్తారకు లవణము (ఉప్పు),నైధనతారకు సువర్ణ, దక్షిణలతో కూడిన తిలదానం గావించిన ఆ దోషములు తొలగును.

**788.** ఇంట్లో వెలిగించిన దీపాలు తూర్పు ముఖంగానూ, ఉత్తర ముఖంగాను పెట్టినట్లయితే ఆ యింట లక్ష్మీదేవి తాండ విస్తుంది.

**789.** సంధ్యాదీపం ఉషోదయం వరకు ఏ యింట దీపం వెలుగుతూ వుంటుందో ఆ యింట అష్టైశ్వర్యము లుండును.

మిగతా ప్రక్క పేజీలో . . .

# యజ్ఞ ప్రాశస్త్యము

## యజ్ఞం అంటే తనను తాను భగవంతునికి సమర్పించుకోవడమే!



మనిషి కష్టం కలగగానే కుంగిపోయి కష్టాలు కన్నీళ్లు, ఇబ్బందులు మనుషులకి రావడం సహజమే కదా! ఆ కష్టాలను అధిగమించగలననే ధైర్యం వుంటే వాటిని సులభంగా అధిగమించగలరు.మనిషి జీవితం ఒక చిరుదీపం లాంటిది. ఎటునుండి ఏ గాలి ఎప్పుడు వీచి ఆ దీపం ఆరిపోతుందో తెలియదు.అయినా ఆ దీపం తానున్న కొద్దిసేపు కాంతిని అందించి జనులకు ఎంతగానో మేలు చేస్తుంది. అటువంటి ప్రయత్నమే మానవుడు చేయాలి. ప్రతీ మనిషి తన జీవితాన్ని సరి దిద్దుకునేందుకు తగిన మార్గాన్ని చూపించేదే 'ధర్మం'.ధర్మబద్ధంగా జీవించే ప్రతి వ్యక్తి ఆచరించాల్సిన ఐదు యజ్ఞాలు చేయాలని వేదం తెల్పుతుంది.

**'యజ్ఞం'** అనేది అనాదిగా వస్తున్న ఒక హిందూ సంప్రదాయం. వేదంలో **యజ్ఞోవై విష్ణు** అని చెప్పబడింది. అనగా యజ్ఞం విష్ణు రూపంగా భావించవచ్చు. కేవలం మంత్రాలు చదువుతూ అగ్నికి ఆహుతులు సమర్పించడమే యజ్ఞం అనుకుంటే పొరపాటే. ఒక నిర్ణీతమైన, నిర్దుష్టమైన, ఉన్నతమైన ఆశయాన్ని సాధించడం కోసం ఒక దృఢమైన సంకల్పంతో శరీరాన్ని, మనస్సును,ఆత్మను పవిత్రంగా ఉంచుకొని దీక్షగా ఏకోన్ముఖంగా జరిపించే కార్యక్రమమే యజ్ఞమని చెబుతారు. అదేవిధంగా పేదవిహితమైన సంప్రదాయబద్ధమైన శుభకార్యలన్నీ యజ్ఞాలేనని భగవద్గీత చెబుతుంది. వీటితోపాటు ఈ చరాచర సృష్టిపట్ల, జీవితాన్ని ప్రసాదించిన భగవంతుని పట్ల కృతజ్ఞతను ప్రకటించడమే యజ్ఞమని మరోనిర్వచనమూ ఉంది. కృతజ్ఞతాప్రకటన, నిస్వార్థత్యాగం, నిస్వార్ధ భావప్రకటనలు కూడా యజ్ఞమనే పదానికి అర్థాలుగా చెప్పబడుతున్నాయి.

పండితులు యజ్ఞాలను ఐదు విధాలుగా విభజించారు. అవి దేవయజ్ఞం, పితృయజ్ఞం, రుషియజ్ఞం, మనుష్యయజ్ఞం, భూత యజ్ఞం అంటూ నామకరణం చేశారు. ఈ ఐదు యజ్ఞాలను ప్రతి ఒక్కరూ చేసి తీరాలని భారతీయ సంస్కృతినొక్కి చెబుతుంది. యజ్ఞం చేయగా, పదిమందికి పంచి పెట్టగా మిగిలిన యజ్ఞశేషాన్ని మాత్రమే భుజించాలని పంచయజ్ఞ సిద్ధాంతం చెబుతుంది. యజ్ఞంచేయా మిగిలిన ప్రసాదాన్ని అమృతం అంటారు. అలా కానిది విషతుల్యమే అవుతుంది.

**దైవయజ్ఞం** : ప్రకృతి శక్తుల్ని నిర్వహించే అద్భుతమైన చైతన్యాన్ని దైవం అనుకుంటే... ఆ విశ్వ నిర్వహణా శక్తినే దైవశక్తి అని, వాటికి కృతజ్ఞల ప్రకటించే విధానమే దైవయజ్ఞమనీ అంటారు ప్రకృతిలోని పంచభూతాలను పంచదైవాలుగా గుర్తించి అటువంటి శక్తులన్నీ దేహంలో కూడా ఉన్నయని పెద్దలు విశ్లేషంచారు. వాటిని ఆరాధించే తత్వమే దైవయజ్ఞమనని మనకు లభించిన పాంచభౌతిక మైన ఈ జన్మ దైవదత్తమైనది. కనుక, ప్రాణశక్తిని మూలశక్తిగా ఆరాధించి, దైవశక్తిగా పూజంచి, అహంకారాన్ని త్యజించమని దైవ యజ్ఞమని సిద్ధాంతం చెబుతుంది.

**పితృయజ్ఞం** : మాతృదేవోభవ అంటూ ఇలపై వెలసిన ఇద్దరుదైవాలుగా జన్మనిచ్చిన కన్న తల్లిదండ్రులను గుర్తించమని ఈ యజ్ఞభావనచెబుతుంది. తల్లిదండ్రులపై ఆదరం ప్రకటించమని, ప్రేమాభిమానాలను ప్రదర్శించమని, వారిపట్ల కృతాజ్ఞతాభావాన్ని ప్రకటించడమే విధ్యుక్తదర్మంగా భావించమని పితృయజ్ఞం ఆదేశిస్తుంది. ఈ యజ్ఞ నిర్వహణ వలన కుటుంబ వ్యవస్థ,తద్వారా చక్కటి సమాజ వ్యవస్థ సాధ్యపడుతుంది.

**రుషియజ్ఞం** : మనిషిని మనిషిగా తీర్చదిద్ది, సంస్కార జ్ఞానాలను ప్రసాదించి, విజ్ఞానభిక్ష, పెట్టిన మేధావులు మన రుషులు.మానవులు పశువులుగా జీవించకుండా తమ భోదనల ద్వారా ప్రవర్తనా నియమావళిపి, వివాహ వ్యవస్థను, కుటుంబ వ్యవస్థను. సంస్కారవంతమైన రాగరిక జీవన శైలిని, సమాజాన్ని ఏర్పరిచింది రుషులే.సనాతన సంప్రదాయాలకు రూపకల్పన చైసి, దిశానిర్దేశం చేసిన మహానుభావులు మన రుషులు. వారిపట్ల కృతజ్ఞతను ప్రకటించడమే రుషి యజ్ఞం. మంచి గ్రంధపఠన చేయడం, మంచి అలవాట్లు అభ్యాసం చేసుకోవడం, జ్ఞానసముపార్ధన చేయడం, అలా సముపార్జించిన జ్ఞానాన్ని పదిమందికి పంచిపెట్టమని రుషి యజ్ఞం చెబుతుంది.

**మనుష్య యజ్ఞం :** సమాజంలో ఎందరి సహాయసహకారాలతోనో, సామరస్య భావనలతోనో మాత్రమే మన మరుగడ సాధ్యమవుతుంది .అందుకే మనుష్యయజ్ఞంలో భాగంగా మానవసేవ మాధవసేవ అయింది. అతిధి దేవుడయ్యాడు. అతిధిదేవోభవ అయింది. పక్కనున్న వారికి సాయమందించి, దానధర్మాలు చేయడం ద్వారా దరిద్రనారాయణుల సేవద్వారా మాత్రమే ఈ మనుష్య యజ్ఞం సాధ్యమవుతుంది.

**భూత యజ్ఞం :** మనతో పాటు మన చూట్టూ బతుకుతున్న ఎన్నో ప్రాణులు మన జీవన విధానానికి ఆధారం కల్పిస్తున్నాయని,వాటి ఉనికిని గుర్తించి, వాటితోబాటు మనకున్న బంధాన్ని, అనుబంధాన్ని వ్యక్తికరించడమే భతయజ్ఞం అవుతుంది. వృక్షాలను పెంచి పోషిస్తూ పచ్చని ప్రకృతిని పర్యావరణాన్ని స్థాపించడంలోనూ జంతువులకు కూడా ఆహారాన్ని సమకూర్చి, వాటికి రక్షణ కల్పిస్తూ ఆదుకునేందుకు,జీవన సమతుల్యాన్ని సాధించడంలో ఈ భూతయజ్ఞం సాయపడుతుంది. జీవితాన్నే ఒక పవిత్ర యజ్ఞమను కుంటే మన జీవితకాలమంత యజ్ఞసమయమే! అన్న యజ్ఞంతో ఆరంభించిన దైనందన జీవితం ప్రకృతిలోనే పరమాత్మను దర్శించే దైవయజ్ఞాన్ని, మాతాపితరుల సేవచేసే పితృయజ్ఞాన్ని, సనాతన సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా జీవితాన్ని మలుచుకునే రుషి యజ్ఞాన్ని , తొటి మనుషులకు మహయ సహకారాలరందిస్తూ, సానుభూతిని ప్రదర్శించే మనుష్యయజ్ఞాన్ని,ప్రకృతి సమతుల్యాన్ని సాధిస్తూ అహింసా సిద్ధాంతాన్ని పాటిస్తూ, మరెన్నో జీవులకు ఆశ్రయం, ఆదారం కల్పిస్తూ భూతయజ్ఞాన్ని నిర్వహించగలిగితే జన్మ సార్ధకమైనట్లే!

స్వామి వివేకానంద సూక్తులు: - భయపడవద్దు! జాగరూకతతో పనిలో నిమగ్నం కండి! గమ్యం చేరుకునేంతవరకూ ఆగవద్దు.

# ఈ పుస్తకాల కోసం సంప్రదించండి!

శ్రీఓరుగంటి వేంకటరమణయ్య రచనలు:-

**మారికాపుర శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి చరిత్ర స్థలపురాణంతో..** రూ. 25/-

**పాణిగ్రహణం లేక దాంపత్యం**

అన్నిమతాల వివాహ సాంప్రదాయాలు, హిందూ వివాహమంత్రాలు-వాటి వివరాలురూ. 25/

**శ్రీకాశీభట్ల సుబ్బరాయశర్మ రచనలు:-**

**ఓంకార విజ్ఞానము**

ఓంకారశక్తి వివరము రూ. 50/-

**పరకాయప్రవేశ విద్య**

మనిషి శరీరంలో పరకాయ ప్రవేశం ఎలా?రూ. 25/

**గీతా ప్రెస్‌వారి**

**సంధ్యోపాసవిధి** రూ. 25/-

**ఇతరములు:-**

**ఆరోగ్యభాగ్యంకోసం హోమియోపతి**

డా॥పరకాల రమణారావు **రూ.30/**

**యజుర్వేద సంధ్యావందనం పుస్తకం** రూ. 25/-

**యజుర్వేద సంధ్యావందన వి.సి.డి**

**+ సంధ్యావందన పుస్తకము** రూ. 130/-

ఈ పుస్తకాలు కావలసినవారు ఆ పుస్తకం వెలతో+ కొరియర్‌చార్జి రూ.30/- కలిపి పంపిన డి.టి.డి.సి.కొరియర్‌లో పంపగలం. ఇతర రాష్ట్రాల వారు మరియు గ్రామీణ ప్రాంతాల వారు పుస్తకం వెలతోపాటుఅదనంగా రూ.35/-లు పంపిన రిజిష్టర్ పార్శిల్ ద్వారా పంపగలము.

**వివరాలకు:-**


**యజ్ఞోపవీతం**

శివాలయం వీధి,

మార్కాపురం-523316,

ప్రకాశంజిల్లా,ఆంధ్రప్రదేశ్.

సెల్: 9966250595/9440458966


## మహాభారతం పంచమవేదంగా ప్రసిద్ధి గడించింది. మహాభారతాన్ని అధ్యయనం చతుర్వర్ణాల వారూచేయవచ్చు........

సాక్షాత్తూ విష్ణుస్వరూపులే ఐన వ్యాసభగవానులవారు శ్రీమహా భాగవతం అద్భుతపురాణాన్ని రచించారు. ఇది సాక్షాత్తూ పరబ్రహ్మ స్వరూపమే! దాని మొదటి వ్యాసులవారు తమ కుమారుడైన శుకయోగీంద్రులచేత చదివించారు. ఆ శుక మహర్షి దానిని పరీక్షిత్తు అనే మహారాజుకు ఉపదేశం చేసారు. ఆ పరిక్షిత్తు పాండవుల మనుమడు. ఆయన గంగ ఒడ్డున ప్రాయోపవేశ దీక్షలో ఉండగా శ్రీశుకులు వచ్చి ఆయనకు భాగవతం చెప్పారు. ద్వాపర యుగం చివరలో శ్రీహరి యొక్క దివ్యకళతో శ్రీవేదవ్యాసభగవానులవారు అవతరించారు. ఒకనాటి సూర్యోదయ సమయం వ్యాసులవారు బదరికాశ్రమం దగ్గర సరస్వతీ పుణ్యనదీ జలాలలో స్నానం పూర్తిచేసుకున్నారు. ఒంటరిగా కూర్చుని రాబోయే కలియుగం యెలా ఉంటుందో అందులో మానవజాతి ప్రవర్తన యెలా ఉంటుందో అని అనుకున్నారు. అది ఎంత ఘోరంగా ఉండేదీ వారిమనస్సుకు రాగానే వారికి ఎంతో విచారం కలిగింది.

ఎలా ఈ మానవజాతికి హితం చేకూర్చాలి? అని ఆలోచించారు. కలియుగంలో మానవుల శక్తి స్వల్పం. బహు విస్తారంగా ఉండే వేదాన్ని అభ్యసించటం కలిలో మనుషులకు శక్తికి మించిన పని. అందుచేత ఎంతో ఆలోచించి, సులభంగా ఉండటం కోసం ముందుగా వేదరాశిని నాలుగు విభాగాలుగా చేసారు.

వాటిలో ఋగ్వేదాన్ని పైలుడనే మహర్షికి ఉపదేశించారు. అలాగే సామవేదాన్ని జైమిని మహర్షికి ఇచ్చారు. యజుర్వేదాన్ని వైశంపాయనుడికి ఇచ్చారు. అధర్వవేదాన్ని సుమంతుడికి ఇచ్చారు.


అప్పుడు ఆయన చక్కగా మహాభారతాన్ని మానవులకు అందరికీ ఉపయుక్తం అయ్యేటట్లుగా నిర్మించారు. ఈ మహాభారతం చెప్పే సందర్భంలో భగవానులు వేదార్థసారం అంతా దానిలో నిక్షేపించారు. అందుకే, . స్త్రీలూ, పురుషులూ అనే బేధం లేక అందరూ మహాభారతాన్ని అధ్యయనం చేసి, మేలు పొందవచ్చు.




## సోమయాజుల శర్మకు నోరి పురస్కారం

-ప్రకటించిన నరసింహ శాస్త్రి చారిటబుల్ ట్రస్టు

ప్రతిష్టాత్మక కవి సామ్రాట్ నోరి నరసింహ శాస్త్రి పురస్కారం ఈ ఏడాది గరిమెళ్ల అచ్యుత సత్యశేషగిరి సోమయాజులు శర్మకు ప్రదానం చేస్తున్నట్టు నోరి నంసింహ శాస్త్రి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు నోరి సుబ్రహ్మణ్య శాస్త్రి ఒక ప్రకటనలో తెలిపారు. మహాభారత కంటకోద్ధార తదితర 18సంస్కృత గ్రంథాలు, తెలుగులో సుమారు 14 కృతులు, పీఠికలు, వ్యాసాలు, అనువా దాలు ఎన్నో చేసిన లబ్ద ప్రతిష్టులు అయిన సోమయాజులు శర్మకు ఈ పురష్కరం అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రూ.15 వేల నగదు, పళ్లెము, సన్మాన పత్రాన్ని ఈ పురష్కారం క్రింద అందజేస్తామని తెలపారు. ఫిబ్రవరి 7న నోరి నరసింహ శాస్త్రి 116వ జయంతి సందర్భంగా చిక్కడపల్లి త్యాగరాయ గానసభల ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తామని ఆయన వెల్లడించారు.



# మగవారి పెళ్ళికోసం ఏమి చేయాలి?



పెళ్ళి ఆలస్యమవుతున్న అమ్మాయిలకు (రుక్మిణీ కళ్యాణం చదువుతే త్వరగా పెళ్ళి అవుతుందని,లలితా దేవిని పూజాంచ మని,కాత్యాయినీ వ్రత మని ఇలా ) చాలా పరిష్కారమార్గాలు మన పెద్దలు చెప్పారు.కానీ పెళ్ళికాని అబ్బాయిలకు ఏదైనా పరిష్కారమార్గాలు వున్నాయా? అని సందేహంగా వుండేది. ఎందుకంటే నేటి కాలంలో అమ్మాయిలకు డిమాండ్ ఎక్కువగా వుంది. అమ్మాయిల సంఖ్య తక్కువ. అబ్బాయిల సంఖ్య ఎక్కువ.అందువలన ఇపుడు అబ్బాలకు పెళ్ళి అవడం కష్టమైపోయింది.అందువలన మంచి భార్య లభించాలంటే ఎంతో అదృష్ట చేసుకొని వుండాలి. అందువలన అటువంటి అదృష్టాన్ని కలిగించే ఉపాయం ఏమైనా ఉన్నదా? అని ఎంతో కాలంగా వెతుకు తున్నాము. అలా వెతకగా చివరికి ఈ క్రింది స్తోత్రం కనిపించింది.క్షీరసాగరం నుండి లక్ష్మీదేవి ఉద్భవించినపుడు దేవతలందరూ కలిసి అమ్మవారిని స్తోత్రం చేశారు. కనుక దీనిని **"సర్వదేవకృత లక్ష్మీ స్తోత్రం"**అంటారు. ఈ స్తోత్రం అత్యంత శక్తివంతమైనది. కనీసం 41రోజులు క్రమం తప్పకుండా పారాయణం చేసి,ప్రతి శుక్రవారం అమ్మవారికి ఆవు పాలతో చేసిన పరమాన్నం నైవేద్యం పెట్టినవారికి ఎంత కష్టంగా వున్ననూ ఆ కష్టములు తొలగి సమస్త సంపదలు లభిస్తాయి. వివాహం ఆలశ్యమవుతున్న అబ్బాయిలకు అతిత్వరలో సౌందర్యవతియైన,అనుకూలవతియైన వివాహం అవుతుంది.లక్ష్మీదేవి వంటి భార్య లభిస్తుంది.దీంట్లో సంశయము లేదు.ఇంకా దీనివలన కలుగు సంపదలు అన్నీ ఇన్నీ అని చెప్పనలవి కావు.

## సర్వదేవకృత లక్ష్మీ స్తోత్రం



*క్షమస్వ భగవత్యంబ క్షమాశీలే పరాత్పరే।*
*శుద్ధ తత్వ స్వరూపేచ కోపాది పరివర్జితే॥*

*ఉపమే సర్వ సాధ్వీనాం దేవీనాం దేవపూజితే।*
*త్వయా వినా జగత్సర్వం మృత తుల్యంచ నిష్ఫలం॥*

*సర్వ సంపత్సరూపాత్వం సర్వేషాం సర్వరూపిణీ।*
*రాసేశ్వర్యధి దేవీత్వం త్వత్కలా సర్వ యోషిత:॥*

*కైలాసే పార్వతీ త్వంచ క్షీరోధే సింధుకన్యకా।*
*స్వర్గేచ స్వర్గ లక్ష్మీస్త్వం మర్త్యలక్ష్మీశ్చ భూతలే॥*

*వైకుంఠేచ మహాలక్ష్మీ దేవదేవీ సరస్వతీ ।*
*గంగాచ తులసీత్వంచ సావిత్రీ బ్రహ్మలోకత:॥*

*కృష్ణప్రాణాది దేవీత్వం గోలోకే రాధికాస్వయం ।*
*రాసే రాసేశ్వరీత్వంచ బృందావనే వనే ॥*

*కృష్ణప్రియాత్వం భాండీరే చంద్రాచందనకాననే ।*
*విరజా చంపక వనే శతశృంగేచ సుందరీ ॥*

*పద్మావతీ పద్మ వనే మాలతీ మాలతీ వనే ।*
*కుంద దంతీ కుందవనే సుశీలా కేతకీ వనే॥*

*కదంబమాలా త్వం దేవీ కదంబ కాననే పిచ ।*
*రాజలక్ష్మీ: రాజగేహే గృహలక్ష్మీ ర్గృహే గృహే ॥*

*ఇత్యుక్త్వా దేవతా సర్వా: మునయో మనవస్తదా।*
*రురూ దుర్న మ్రవదనా: శుష్క కంఠోష్ఠ తాలుకా:॥*

*ఇతి లక్ష్మీ స్థవం పుణ్యం సర్వదేవై: కృతం శుభం।*
*య:పఠేత్ప్రారుత్థాయ సవై సర్వం లభేధ్రువం॥*

*అభార్యో లభతే భార్యాం వినీతాం సుసుతాం సతీం।*
*సుశీలాం సుందరీం రమ్యామతి సుప్రియవాదినీం॥*

*పుత్ర పౌత్ర వతీం శుద్ధాం కులజాం కోమలాం వరాం।*
*అపుత్రో లభతే పుత్రం వైష్ణవం చిరజీవినం॥*

*పరమైశ్వర్య యుక్తంచ విద్యావంతం యశస్వినమ్।*
*భ్రష్టరాజ్యో లభేద్రాజ్యం భ్రష్టశ్రీర్లభేతే శ్రియమ్॥*

*హత బంధుర్లభేద్బంధుం ధనభ్రష్టో ధనం లభేత్।*
*కీర్తి హీనో లభేత్కీర్తిం ప్రతిష్టాంచ లభేద్ధ్రువం॥*

*సర్వమంగళ స్తోత్రం శోకసంతాప నాశనం।*
*హర్షానంద కరం శాశ్వద్ధర్మమోక్ష సుహృత్పదమ్॥*

*ఇతి సర్వదేవ కృత లక్ష్మీ స్తోత్రం సంపూర్ణమ్॥*

స్వామి వివేకానంద సూక్తులు:- మన కష్టాలకు కారణం భయమే.నిర్భయత్వం క్షణాల్లో స్వర్గప్రాప్తిని కలిగిస్తుంది.

## తెలంగాణలోనూ బ్రాహ్మణ కార్పోరేషన్

తెలంగాణ బ్రాహ్మణ సమాజంలో ఆర్ధికంగా వెనుకబడిన పేదల కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం చురుగ్గా పరిశీలిస్తోంది. సిఎం చంద్రశేఖరరావు ఈ అంశంపై ఉన్నతాధికారులతో సమీక్షించినట్లు తెలిసింది.గ్రేటర్ హైదారాబాద్ నగర పాలక సంస్థ ఎన్నికల నేపధ్యంలో నియమావళి అమల్లో ఉంది. వీలైనంత త్వరగా బ్రాహ్మణుల సంక్షేమ సంస్థకు మార్గదర్శకాలు ఖరారు చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. ఎన్నికల తర్వాత కార్పొరేషన్‌పై ఉత్తర్వులు జారీ చేసే అవకాశముంది. సంస్థ ఏర్పాటుకు విధి విధానాలను ఖరారు చేయాలని సీనియర్ ఐఏఎస్ అధికారి దానకిషోర్, ప్రభుత్వ సలహాదారుడు రమణాచారిని సిఎం ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్ సహా పది జిల్లాల్లో బ్రాహ్మణుల సంక్షేమం కోసం, పేద విద్యార్థులను ఆర్ధికంగా ఆదుకునేందుకు, ఉపకార వేతనాలు ఇవ్వడం, నిరుద్యోగులకు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం తదితర అంశాలపై విధివిధానాలకు కసరత్తు చేస్తున్నారు. కార్పోరేషన్ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో లోతుగా అధ్యయనం చేయాలని కెసిఆర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా బ్రాహ్మణుల్లో పేదలను ఆర్ధికంగా ఆదుకునేందుకు అర్హులైన విద్యార్థులకు ఉపకారవేతనాలు మంజూరు చేసే లక్ష్యంతో బ్రాహ్మణ సంక్షేమ సంస్థకు ఏర్పాటు చేసిన విషయం విదితమే కదా!

## తెలంగాణాలో వాస్తుశాస్త్ర ఆగమ పండితుల కమిటీ ఏర్పాటు

తెలంగాణ వార్తలు

రాష్ట్రంలోని ఆలయాలు, వాటి పరిసరాల్లో వాస్తును పరిశీలించేందుకు రెవెన్యూ, దేవాదాయ శాఖల ద్వారా వాస్తు శాస్త్ర ఆగమ పండితుల కమిటీని ఏర్పాటుచేస్తూ ప్రభుత్వ కార్యదర్శి ఎన్ శివశంకర్ ఉత్తర్వులు జారీచేశారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆగమ శాస్త్ర పండితుల కమిటీని నిర్ణయించిందని పేర్కొన్నారు. తెలంగాణలోని ఆలయాల్లో వాస్తును పరిశీలించేందుకు ఏర్పాటు చేసిన ఈ కమిటికి ఆగమ పండితులు ఎస్ రాఘవూంద్రాచార్య, కే వెంకటాచార్య,కారంపూడి నర్సింహాచార్య,సోమశేఖరశర్మ, శంకరయ్య,మహంతయ్యలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

(డి.కాశీనాథ్‌శర్మ)

**గమనిక:** ఈ సంచికతో పాటు త్రిపురాంతక మహాక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా "అన్నదానం" కొరకు చందా రశీదు పుస్తకం (10రశీదులు) పంపుతున్నాము. చందాను తమ శక్తాను సారం వసూలు చేసి పంపగలరు.

-యజ్ఞోపవీతం.


**చందాదరులకు గమనిక: ప్రతినెలా 20వతేదీలోగా మీకు "యజ్ఞోపవీతం"పత్రిక అందనట్లయితే 20-30లోగా మీరు మీచందానెంబరు తెలుపుతూ, సెల్:9966250595కు యస్.యం.యస్.తెలపండి!**

## వైభవంగా రుద్రహోమం

విప్ర సమితి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం షిరిడి సాయి ఆలయ సముదాయంలోని శివాలయంలో లక్షపత్రిపూజ, రుద్రహోమం వైభవంగా నిర్వహించారు. బంగారు చూర్ణం, పాదరసం, కుంకుమపువ్వు తదితర 58ద్రవ్యాలతో స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం లక్షబిల్వార్చన, రాత్రి రుద్రహోమం లక్ష కుంకుమార్చన చేశారు. వేదపండితులు చతుర్వేదపారాయణ చేశారు. ధర్మస్థాపనే విప్రసమితి లక్ష్యమని కమిటి సభ్యులు పేర్కొన్నారు. నెలకు ఒక కార్యక్రమంలో భాగంగా పరమేశ్వరుని జన్మ నక్షత్రమైన ఆర్ద్ర నక్షత్రం రోజున కార్యక్రమాలు నిర్వహించామని వెల్లడించారు. విప్ర సమితి సభ్యులు తంగిరాల శ్రీనివాసశర్మ, ప్రయాగ వెంకటేశ్వర్లు, సోమాశి రాజేష్, అనుముల ఫణిశంకరం, ప్రవా శ్రీనివాస్, సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమ నిర్వహణకు కృషి చేశారు. బ్రాహ్మణ సేవాపరిషత్తు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లక్షపత్రిపూజ చేస్తున్న దృశ్యం



శ్రీలక్ష్మీమదనందనంత్రిపసన్న:

**శ్రీ అనంతపద్మనాభ టూర్స్ & ట్రావెల్స్,**



**ఉత్తరభారత (కాశీ,బదరి) యాత్ర** - తేదీ 2-5-2016 నుండి 28-5-2016 వరకు

**ప్రతి నిత్యం దేవతార్చన, మడితో తీర్థ ప్రసాదము, 2 టీ/కాఫీ, రాత్రి ఉపాహారము, వసతి సౌకర్యము, బస్సు, రైలు, యాత్రికుల లగేజి కూలి చార్జీలు కలిపి.**

**యాత్రాస్థలములు:** పూరిజగన్నాథ్, కోణార్క్, సాక్షిగోపాల్, భువనేశ్వర్, గయ, కాశి, అలహాబాద్ (ప్రయాగ), అయోధ్య, నైమిశారణ్యము, హరిద్వార్, ఋషికేష్, ఢిల్లీ, ఆగ్రా, మధురా, బృందావన్, అజ్మీర్, పుష్కర్, మాతృగయా, సోమనాధ్, ద్వారకా, బేడిద్వారకా, నాగనాథ్, అహ్మదాబాద్ మొ॥ **సీటు ఒక్కింటికి చార్జీ రూ.18,700/-**

**సీటు ఒక్కింటికి ముందుగా రూ.3000/- చెల్లించి మీ బెర్తు రిజర్వు చేయించుకోగలరు.** కేదార్‌నాథ్ వెళ్ళుటకు ఏర్పాటు చేయబడును. వాటి చార్జీలు అదనం. **వ్యవస్థాపకులు:**- డి.విజయేంద్ర చార్య, ప్లాట్‌నెం.12, రోడ్‌నెం.4, ఆనంద్‌నగర్, బండ్లగూడ, నాగోల్, హైదరాబాద్, సెల్:09440702447, 9866305191

**సూచన: నేపాల్ (ముక్తినాథ్), వైష్ణవీదేవి యాత్ర ఏప్రిల్ 11 నుండి 15 రోజుల యాత్ర కలదు. సీటు ఒక్కింటికి చార్జీ రూ.14,500/-**

స్వామి వివేకానంద సూక్తులు: - పవిత్రులూ, మంచివారైన వ్యక్తుల చెంతకు దు:ఖం ఎన్నటికీ చేరదు.

# హ్యూస్టన్ 66వ నెల నెలా తెలుగు వెన్నెల సాహిత్య కార్యక్రమంలో "మధురవాణి" అంతర్జాల పత్రిక ఆవిష్కరణ దిగ్విజయం

(మధురవాణి అంతర్జాల పత్రిక ఆవిష్కరణ వీడియోhttps://www.youtube.com/watch?v=bhyr6w2kfV0 లింకులో చూడవచ్చును)

**హ్యూస్టన్** మహానగరంలో 66వ **నెల నెల తెలుగు వెన్నెల కార్యక్రమం** జనవరి 23తేదీన షుగర్ ల్యాండ్‌లోని శ్రీ బేంక్వెట్ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. దాదాపు 60 మంది ప్రేక్షకులు విచ్చేసిన ఈ కార్యక్రమానికి డల్లాస్; ఆస్టిన్ మరియు శాన్ ఆంటోనియో నుండి అతిధులు రావడం విశేషం.వెన్నెల కార్యవర్గం తరుపున సురేష్ పిల్లుట్ల ఆత్మీయ అతిధులు పుడూర్ జగదీశ్వరన్, సత్యం మందపాటి, తుర్లపాటి ప్రసాద్‌ని వేదిక పైకి ఆహ్వానించి కార్యక్రమం ప్రారంభించారు.వంగూరి చిట్టెన్‌రాజు విశిష్ట అతిధుల విశిష్టతని ,వారితో తమ అనుబంధాన్ని, సభకు పరిచయం చేసారు. **అమెరికాలో మొట్టమొదటి అవధానాన్ని** నిర్వహించిన పుడూర్ జగదీశ్వరన్ **(డాలస్) 'తెలుగు కవితా వైభవం"** అంశాన్ని పద్యాలాపనతో ప్రారంభించారు. నన్నయ్య, తిక్కన్న, పోతన, ముద్దు పళని శ్రీనాధుడు వంటి గొప్ప కవుల శైలి కళ్ళకి కట్టినట్టు వారు వివరించిన తీరు పద్య ఉదాహరణలతో రాగయుక్తంగా వినిపించిన తీరు సభికులని ఆకట్టుకుంది. సుప్రసిద్ధ రచయిత సత్యం మందపాటి(ఆస్టిన్) సాంప్రదాయ పత్రికని నడపడానికి పెట్టుబడి, సంపాదకుడు, రచయిత, పాఠకుడు నాలుగు స్తంభాలని, పత్రికలు వేడి పకోడీలలా దొరకని పరిస్థితి నుండి నడపడం కష్టమయి, మూత పడిపోవడం వెనుక గల కారణాలు పంచుకున్నారు, తర్వాత అంతర్జాల పత్రికలకు అటువంటి సమస్యలు లేవని రచయితలే సంపాదకులుగా మారడం, సాహిత్యానికి మంచి వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. అలానే తన రచనా వ్యాసంగం అనుభవాలు కూడా పంచుకున్నారు. సాహిత్య విశ్లేషకులు తుర్లపాటి ప్రసాద్ **(శాన్ ఏంటోనియో)** సుమారు మూడు శతాబ్దాల పాటు సాగిన కవిత్రయం **'మహాభారతం ఆంధ్రీకరణ'** పద్య ఉదాహరణలు, అంశంపై వారి పట్టు సభికులని అలరించింది. ప్రసంగం చివరన సత్యదేవ్ సంధించిన సమస్యను అవధాని జగదీశ్వరన్ అవలీలగా ఛేధించి సభికులని ఆశ్చర్యపరిచారు. స్వీయ రచనల విభాగంలో నాగ అంబటిపూడి తెలుగు గొప్పదనాన్ని తెలియజేస్తూ కవితచదివి వినిపించారు. ఉమ పోచంపల్లి, మేడిలక్ష్మి తమ కవితలని వినిపించారు. చిలుకూరి సత్యదేవ్ **" మాతృదేవోభవ"**అన్న కవితను చదివి వినిపించారు.తర్వాత ముఖ్య అంశం **మధుర వాణి అంతర్జాల పత్రిక ఆవిష్కరణ** ఈ విశేష అంశం వెన్నెల ముఖ్య అతిధులు, తెలుగు, సాంస్కృతిక సమితి సభ్యులు, మరియు సాహితీ ఆత్మీయుల సమక్షంలో అత్యంత కోలాహలంగా సాగింది. **'మధురవాణి'** పత్రిక నిర్వాహకులు చిలుకూరి సత్యదేవ్, మధు పెమ్మరాజు, శాయి రాచకొండ, సురేష్ పిల్లుట్ల, శ్రీనివాస్ పెండ్యాల, దీప్తి పెండ్యాల వేదికని అలంకరించారు. 40 సంవత్సారాల క్రితం మధురవాణి పుట్టుక విశేషాలను మరొక నిర్వాహకులైన వంగూరి చిట్టేన్ రాజు క్లుప్తంగా వివరించగా, ఈ నాటి వెబ్ సైట్ ని అతి తక్కువ సమయంలో, అన్ని హంగులతో, అత్యంత నాణ్యతతో డిజైన్ మరియు డెవలప్ చేసిన శ్రీనివాస్ పెండ్యాల వెబ్‌సైట్ ఫీచర్స్ వివరించారు. ఏడాదికి నాలుగు సార్లు వెలువడే ఈ అంతర్జాల పత్రిక www.madhuravani.com లో అందుబాటులో ఉంటుంది అని నిర్వాహకులు ప్రకటించారు. హ్యూస్టన్ తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షులు అర్జున్ ఘట్టమనేని, పూర్వ అధ్యక్షులు రాజ్‌పసల,ఉష రంగరాజ్ ట్రస్టీ అతిధులని సత్కరించారు. మధు పెమ్మరాజు సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని పేరు, పేరునా ధన్యవాదాలు చెప్పడంతో వేడుక ముగిసింది.

## కడపలో త్యాగరాజస్వామివారి 169వ ఆరాధన ఉత్సవాలు

కడప: కడప నగరంలో జనవరి 29వ తేదీన యన్.జి.ఓ కాలనిలో సంగీత సాగర సమాఖ్యవారి ఆధ్వర్యంలో 169వ త్యాగరాజ స్వామివారి ఆరాధన మహోత్సవం జరిగింది.ఈ సందర్భంగా వాగ్గేయ కారుడు శ్రీత్యాగరాజ స్వామి వారి కీర్తనల ప్రాశస్త్యం గురించి సభాధ్యక్షులు డా॥గోపీనాథ్ వివరించారు.ఈ ఉత్సవం సమాఖ్య అధ్యక్షులు శ్రీమతి కే.వి.సరోజాదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయని శ్రీమతి వసంతలక్ష్మి మరియు టి.వి.యస్.ప్రకాష్ శిష్యబృందం త్యాగరాజస్వామి కీర్తనలు ఆలపించి ఆహుతు లను అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ఉమ,డా॥శైలజ,ఉష,రేణులక్ష్మీ, నిర్మల,అరుణ,సుగుణ తదితరులు పాల్గొన్నారు.తదుపరి కైలాససాగర్ వందన సమర్పణ గావించారు.



## మాచర్లలో సామూహిక ఉపనయనాలు



మాచర్లలో ఫిబ్రవరి 22వతేదీన ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమం శ్రీజగద్గురు ఆదిశంకరా చార్య బ్రాహ్మణ అర్చక పురోహిత సేవా సమితి మరియు శ్రీగాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి దేవస్థానంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు .సాగివెంకటేశ్వరరావుకు సెల్:9490846560, 08642-224288ను సంప్రదించాలని వారు కోరారు.

అర్చకుల వార్తలు

## ఆందోళన బాటలో అర్చకులు

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయ అర్చకులు 2016 ఫిబ్రవరి మొదటి వారం నుండి ఆందోళన చేయాలని భావిస్తున్నట్టు ఎపి అర్చక సమాఖ్య ప్రకటించింది. ఈ మేరకు ఎపి అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి అగ్నిహోత్రం ఆత్రేయ బాబు ఒక ప్రకటన విడుదల చేస్తూ, అర్చకుల సమస్యలను పరిష్కరించేందుకు దేవాదామ శాఖ, ప్రభుత్వం ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. దేవాదయ, ధర్మాదాయ చట్టంలో సవరణ(33/2007) చేసినప్పటికీ, ఈ సవరణలోని అంశాలు ఏవి ఇప్పటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. అర్చకులు సర్వీసు చేసినంత కాలం వారి సర్వీసు భూములను వారికే వదులుతామని ఎన్నికల ప్రణాళికలో టిడిపి పేర్కొందని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ హామీని అమలు చేయడం లేదన్నారు. కొన్నిచోట్ల సర్వీసు భూములను సాగు చేస్తున్న అర్చకుల నుండి ఈ భూములను ప్రభుత్వం వెనక్కు తీసుతుంటోందని విమర్శించారు. అర్చకులకు ఇస్తున్న కొద్ది పాటి వేతనాలు కూడా ఏళ్లబడి బకాయిలుగా ఉంటున్నాయన్నారు. అర్చకులు తమ జీవితం కోసం ఇతర వృత్తులను ఆశ్రయించాల్సి వస్తోందని, ఈపరిస్థితి ఇలాగే సాగితే దేవాలయాల్లో పూజలు నిర్వహించేందుకు అర్చకులకు కొరత ఏర్పడుతుందని హెచ్చరించారు. అర్చకుల సమస్యలపై చర్చించేందుకు ఈనెల చివరలో సమావేశమై భవిష్యత్ కార్యా చరణను రూపొందిస్తామన్నారు. దేవాలయ వ్యవస్థను కాపాడేందుకు ఉత్సాహం చూపించే ప్రజలు, రాజకీయపార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ధార్మికసంస్థల ప్రతినిధులు తమకు సహకరించాలని కోరారు.

## అన్నవరంలో పురోహితుల నిరసన

ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలో వ్రత పురోహితులపై ఆలయ కార్యనిర్వహణాధికారి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనితో బుధవారం వ్రత పురోహితులు నిరసన వ్యక్తం చేశారు. ఆలయ ఇఒ కాకర్ల నాగేశ్వరరావు ప్రతి నెలా మొదటి మంగళవారం **'డయల్ యువర్ఇఒ'** కార్యక్రమం నిర్వహిస్తుంటారు. భక్తులు తన దృష్టికి తీసుకువచే సమస్యలపై ఇఒ ఈ కార్యక్రమం ద్వారా స్పందిస్తుంటారు. ఈ కార్యక్రమంలో ఒక భక్తుడు అన్నవరం ఆలయంలో వ్రతం చేయించుకునే భక్తుల నుండి డబ్బులు డిమాండు చేస్తున్నారని ఇఒకు ఫిర్యాదుచేశారు. అనంతరం ఇఒ **'భక్తుల నుండి డబ్బులు అడుక్కునేది మాంసం ముక్కలు తినడానికేనా'** అని వ్రత పురోహితులనుద్దేశించి వ్యాఖ్యానించారు. కాగా ఇఒ వ్యాఖ్యలతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహిస్తూ వ్రత పురోహితులు బుధవారం ఆలయం వద్ద నిరసనకు దిగారు. ఇఒ తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తమకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని, వ్రత పురోహితుల సంఘం అధ్యక్షుడు కర్రి నాని హెచ్చరించారు. అంతకు ముందు వారు జిల్లాకు చెందిన రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఇఒపై ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఇఒ నాగేశ్వరరావును వివరణ కోరగా భక్తులు చేసిన ఫిర్యాదుపై ఒకరిద్దరిని ఉద్దేశించి తాను వ్యాఖ్యానించానని, పురోహితుల వ్యవస్థను కించపరిచే ఉద్దేశ్యం తనకు లేదన్నారు. పురోహితులపై తనకు అపారమైన గౌరవం ఉందని, దేవస్థానం గౌరవ ప్రతిష్టలు పెంచేందుకే తాను కృషి చేస్తున్నానన్నారు. ఒక వేళ తన వ్యాఖ్యల వల్ల ఎవరికైన బాధ కలిగించితే విచారం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు.


## దేవాలయాల ఇఓలకు 'చెక్'

ఎపిలోని హిందూ దేవాలయాల్లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు, ఇతర ఆలయ సిబ్బందికి 'చెక్' పెట్టాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్ణయించింది. దేవాలయాల్లో ఇఓలు పరిపాలనాపరంగా ఉన్నత స్థాయిలో ఉంటున్నారు. దాంతో ఇఓలు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారన్న అపవాదు వస్తోంది. ఆలయాల్లో కీలకమైన భూమిక పోషిస్తున్న అర్చకులపై ఇఓలు పెత్తనం చేస్తున్నారు. చాలా ఆలయాల్లో అర్చకుల పట్ల గౌరవంగా, మర్యాదగా ఉండటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా అన్నవరం ఆలయంలో ఒక అర్చకుడి పట్ల సదురు ఇఓ దురుసుగా ప్రవర్తించారని, దాంతో అర్చకులంతా నిరసన వ్యక్తం చేయడంతో పాటు ఆందోళనకు పూనుకున్నారు. గతంలో అనేక దేవాలయాల్లో ఈ తరహా సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా సిబ్బందితో పాటు ఇఓల కోసం ప్రత్యేకంగా **'ప్రవర్తనా నియమావళి'** రూపొందించాలని దేవాదయ శాఖ కమిషనర్ వైవి అనురాధ భావిస్తున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నియమావళి లోపభూయిష్టంగా ఉండటంతో సమర్థమైన ప్రవర్తనా నియమావళి రూపొందించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. ఇఓలకు డ్రస్ కోడ్ ఉండాలని, విధిగా పంచె, కండువా, ఉత్తరీయం ధరించి ఆలయ విధులకు హాజరయ్యేలా నియమావళి రూపొందించాలని భావిస్తున్నారు. ఇఓలుగా నియమాం చేసే ముందు వారికి సంస్కృతం, వేదాలు, ఆగమశస్త్రంలో కొంతైన అవగాహన ఉండేలా చూడాలని భావిస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల పట్ల ఇఓలతో పాటు దేవాలయ సిబ్బంది అంతా మర్యదగా గౌరవంగా ప్రవర్తించేలా చూడాలని భావిస్తున్నారు. ఇఓల నియామకం పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరుగుతుంది. జనరల్ నాలెడ్జ్, ఇంగ్లీషు, కరెంట్అఫైర్స్, రాజకీయాల తదితర అంశాలపైన వీరికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. అందుకే వీరిని ప్రభుత్వసిబ్బందిగా పరిగణిస్తూన్నారు. ఈ విధానంలో సవిధ మార్పులు తీసుకురావాలన్న ప్రతిపాదన ముందుకు వచ్చింది. ఆయల నిర్వహణపై అవగాహణ ఉండాలన్నది ప్రధానమైన అంశంగా మారింది. ప్రస్తుతం పనిచేస్తున్న ఇఓలకు **'ఓరియంటేషన్ ట్రైనింగ్'** ఇవ్వాలని భావిస్తున్నారు. దేవాదాయ మంత్రి మాణిక్యాల రావుతో దేవాదాయ శాఖ కమిషనర్ ఈ అంశంపై పలు పర్యాయాలు చర్చించారు. కమిషనర్ ప్రతిపాదనకు మంత్రి ఆమోదం తెలిపినట్టు తెలుస్తోంది. ఒక్క ఇఓలకే కాకుండా దేవాలయాల్లో పని చేసే అందరికీ 'ప్రవర్తనా నియమావళి'ని రూపొందించి అమలు చేయాలని మంత్రి సూచించినట్టు తెలిసింది.

స్వామి వివేకానంద సూక్తులు: - మనస్సు ఎంత నిర్మలంగా ఉంటే, దాన్ని నియంత్రించడం అంత సులభం.

# బ్రాహ్మణ ఆణిముత్యాలు:

"సంచార సాహితీ యోధుడు"
కీ॥శే॥ అద్దేపల్లి రామమోహనరావు



ప్రగతిశీలతకు, ప్రతిభకు మారుపేరైన కవి, విమర్శకుడు, ఉపన్యాసకుడు డాక్టర్ అద్దేపల్లి రామమోహనరావు మరణవార్త తెలుగు సాహిత్య ప్రపంచానికి ఒక పెద్ద దిగ్భ్రాంతి.నిత్య సాహిత్య సంచారి, నిరంతర రచనాశీలి అయిన ఆయన కూడా ప్రాచీన ముద్ర నుంచి ప్రగతి వైపు నడిచారు. **రక్తసంధ్య, మధుజ్వాల, అంతర్జ్వాల, గోదావరి నా ప్రతిబింబం, అయినా ధైర్యంగానే, పొగ చూరిన ఆకాశం, ఆకుపచ్చని సజీవ సముద్రం, నా నేల వంటి అనేక కవితా సంపుటాలు ఆయన వెలువరించారు. నువ్వుఆర్యుడవైతేనేమిటి, ద్రావిడువవైతేనేమిటి నీ వొంట్లో బహుళజాతి రక్తం ప్రవహిస్తున్నపుడు**'అని ప్రశ్నించిన సాహసి.'**గోదావరి నీళ్ళు దోసిట్లోకి తీసుకున్నాను... నా ముఖం కనిపించలేదు. వీరేశలింగం కనిపించాడు**' అని చారిత్రక వారసత్వాన్ని చెబుతాడు.'**శ్రీశ్రీ కవితా ప్రస్థానం' పేర శ్రీశ్రీ పై తొలి పరిశీలనా గ్రంథం ఆయనదే కావడం ఒక చారిత్రక యదార్థం.**

జాషువా పద్యాలంటే అద్దేపల్లికి మరీ ఇష్టం ఆయనపై రాసిన పుస్తకాన్ని ఇటీవలె **ప్రజాశక్తి బుక్‌హౌస్** పునర్ముద్రించింది. ప్రముఖ తమిళ రచయిత **చిన్నప్ప భారతి** ఏర్పాటు చేసిన ఆయన రచించిన **'పొగచూరిన ఆకాశం'** గ్రంథానికి 2011లో ప్రధానం చేసిన సందర్భంలో సాహిత్య పురస్కారాన్ని తన భావజాలాన్ని ప్రస్ఫుటంగా ప్రకటించారు. **'నే సలాము చేస్తా ఈ జనానికి పేదవాడి కోసం పోరు చేసేవాళ్లకు'** అని ఆయన పాడుతుంటే సభలో కరతాళధ్వనులు మార్మోగుతుండటం అంతరికీ అనుభవమే.

చాలా మంది రచయితలు రాతగాళ్లమే గాని, కూతగాళ్లం కాదని చెబుతుంటారు. కానీ అద్దేపల్లి మంచి వక్త సాంస్కృతిక కాలుష్యం గురించిన ఆయన ఉపన్యాసం ఉద్రూతలూపుతుంది. సామ్రాజ్యవాద అధిపత్యాలపై ఆగ్రహం నిప్పులు కక్కుతుంది. పద్యాలు, పాటలు శ్రావ్యంగా ఆలపించగల గాత్రం మకుటంతో రాసిన గజళ్లు అలా తీగసాగుతుంటాయి. **ఈ ధనమంత పోనీయవ్వనమంత పోనీ ఆనాటి బాల్యాన్ని ఒకసారి రానీ అని పాడుతుంటే ప్రతివారూ చిన్నపిల్లలై పోవలసిందే !**ఎనభైఏళ్లు అని చెబితే తప్ప నమ్మలేనంత హుషారుగా ఉండే వ్యక్తి ఆయన శ్రీకాకుళం నుంచి చిత్తూరు, హైదరాబాద్‌నుంచి ఆదిలాబాదువరకూ చిన్న, పెద్ద, తేడా లేకుండా సాహిత్యకారులందరికీ ఆత్మీయంగా మసలుతూ స్నేహం పంచిన అక్షర యోధుడు.మేంసలాము చేస్తాం అద్దేపల్లికి.... చైతన్య స్నేహం పంచి వెళ్లేవాడికి.....***(తెలకపల్లి రవి వ్యాసం ఆధారంగా)***


అద్దేపల్లి వారు యువ కవులకు వెన్నుదన్నుగా నిలిచేవారు. సుమారు 600 కవితా సంపుటిలకు ఆయన ముందు మాట వ్రాసిన భారతదేశంలోనే ప్రసిద్ధి చెందిన కవి అద్దేపల్లివారు. ఆయన చేత ముందు మాట వ్రాయించుకున్న యువకవులు,కనీస సంస్కారం లేక కొందరు ఆవిష్కరణ సభకు కూడా పిలవనివారు ఎందరో వున్నారు. మరికొందరు యువకవులు సభలకు పిలిచి ఆయనకు బస్సు చార్జీలు కూడా ఇవ్వని వారు కూడా చాలామందే వున్నారు. అద్దేపల్లి భేషజాలు లేవు. గర్వలేదు.సాదాసీదాగా వుండడం,అలా ఉండడానికే ఇష్టపడతారు. నోట్లో చుట్టా,జీనుప్యాంటు,గళ్ళ షర్టు,భుజానికి ఒక సంచి వుండి ఆరడుగుల ఆజాను భావుడాయన.ఆయనకోసం ఎదురుతెన్నులు చూడడానికి,ఆయనకోసం ఏ.సి.రూములు,ఆయన కోసం కారు లాంటి వాహనాలు కావాలని కోరుకోరు. ఆయనలోని గొప్పతనం ఇది. ఆయన మరణం సాహితీలోకానికి తీరనిలోటు. అవార్డుల కోసం ఆయన ఏనాడు వెంపర్లాడలేదు.పైరవీలు చేయడానికి ఇష్టపడరు. వాటిని తృణప్రాయణం అంటారు. అదే ఆయనలోని సుగుణం. అందుకే ఆయనకు ఎలాంటి అవార్డులు లేకున్నా ప్రపంచంలో తెలుగు సాహితీలోకంలో ఆచంద్రార్కం నిలిచిపోయే ఘనతను సంపాదించారు.ఆయన మరణవార్త వినగానే సుదీరప్రాంతాలవారైన కవులు అనేకమంది తరలివచ్చారు కానీ అతి దగ్గరగా వున్నవారు ఆయన్ను ప్రతి రచనకూ వినియోగించు కున్నవారు ఆయన ఆఖరిచూపుల్ని చూచేందుకు రాకపోవడం చాలా శోచనీయం.**-యజ్ఞోపవీతం.**

**ఇదీ మన భారతదేశం**

**ఇండియా - పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ జరిగితే**

**ఆ మ్యాచ్‌లో ఇండియా గెలిచింది. పాకిస్తాన్ ఓ క్రికెట్ అభిమాని తన అభిమానియైన క్రికెటర్ గెలిచాడన్న ఆనందంతో తన ఇంటిపై ఇండియా జెండాను ఎగుర వేశాడు. దాన్ని పాకిస్తాన్ దేశద్రోహంగా పరిగణించి ఆ వ్యక్తికి జీవిత ఖైదీ విధించింది.అతని గురించి కోర్టులో వాధించేందుకు ఒక్క న్యాయవాధి వాధించేందుకు కూడా భయపడుతున్నాడు. ఇది పాకిస్తాన్‌లోని పరిస్థితి. ఇదే ఇండియాలో పాకిస్థాన్ సానుబూతి పరులు,జెండాలు పట్టుకుని పురవీధుల్లో తిరుగుతారు.పాకిస్తాన్ జిందాబాద్ అని నినాదాలు చేస్తారు. అంతేకాదు కేరళలో ముస్లీం లీగ్‌పార్టీ యం.యల్.ఏ.తన కారుకు ఆకుపచ్చరంగు వేయించుకుని,పాకిస్తాన్ జెండా పెట్టుకొని తిరుగుతుంటే, ఇది నా భారతదేశమేనా అని అనుమానం రాక తప్పదు.**





# గృహంలో గడప యొక్క ప్రాధాన్యత మరియు గడప మీద కూర్చోకూడదంటారు ఎందుకని?

ఏ గృహానికయినా గడపలు తప్పనిసరి. పల్లెటూళ్లలో నిర్మించుకునే గృహాలను ఒక్కసారి గుర్తు చేసుకుంటే ఇంటి సింహద్వారానికి గడపలే కాకుండా ఆ ఇంటిలో ఏ గదికైనా గడపలు లేకుండా ద్వారాలు బిగించబడవు. గడపలేని గృహం, కడుపులేని దేహం లాంటిది. పెదాలు లేని నోరులాగే గడపలేని గృహాలు ఉండకూడదు.

**అలంకరణలో భాగంగా......**

గడప చాలా ప్రాధాన్యత కలిగినది. ఇంట్లో ఆయా గదులకు గడపలు లేకున్నా సరేకానీ తప్పనిసరిగా గృహం సింహద్వారానికి గడప నిర్మించుకోవాలి. గడప ఉన్నప్పుడే ఆ గడపని శుద్ధిచేసుకుంటూ ఉంటాం. ఆ గడపను పసుపు, కుంకుమతో, బియ్యంపిండితో అలంకరించుకుంటూ ఉంటాం. మన సంస్కృతిలో ప్రధానమైన భాగం గడపకి అలంకరణ. పసుపులో యాంటీబయటిక్ గుణం ఉంది. అందుకని సాధారణంగా మనం ఆయా వీధుల గుండా అనేక పరిసరాలలో సంచరించే ఎన్నో లక్షల బ్యాక్టీరియాలను మన చెప్పులకు, మన కాళ్లకు అంటించుకుని గృహంలోకి ప్రవేశిస్తుంటాము.

**యాంటి బ్యాక్టీరియా......**

ఉదాయాన్నే పసుపు నీళ్లతో శుద్ధిచూసినటువంటి ఆ గడపలోకి అంతకన్నా ముందు చక్కని ఆవుపేడతో కల్లాపి చల్లినటువంటి వాకిళ్లలోకి మనం అడుగుపెట్టినప్పటి నుంచి మన కాళ్లను ఈ ఆవుపేడలో ఉండే యాంటీబయాటిక్, గడపకు ఉండే పసుపు అలంకరణలు మనకు తెలియకుండానే మన కాళ్లను శుద్ధిచేస్తాయి. అనేక లక్షల సూక్ష్మజీవులను మన కాళ్లనుండి దూరం చేస్తాయి. **ఇంటికి శ్రీరామరక్ష.......**

అందుకనే ఆ గడపకి పసుపు, కుంకుమలతో అలంకరించమని మన పెద్దలు చెప్పారు. దీనిలోని ప్రాధాన్యత ఏమిటంటే..... రోగాలను దరిచేయనీయకుండా మన గూటిని అపరిశుభ్రతకు తావులేకుండా ఉంచుకోవడానికి ఇంటికి గడప ఉండాలంటారు మన పెద్దలు. అయితే తప్పనిసరిగా గృహం యొక్క అన్ని ద్వారాలకు గడపలు ఉండాల్సిన అవసరం ఉంది. ఐతే కొన్ని సాధ్యం కాని పరిస్థితిలో మిగతా గదులకు లేకున్నా..... సింహద్వారపు గుమ్మానికి తప్పనిసరిగా గడప ఉండవలెనుఅంతేగాదు ప్రతిరోజూ.... ఆ గడపను శుద్ధిచేసుకొవాలి. అప్పుడే ఆ ఇంటికి గడప శ్రీరామ రక్ష.

**గడప మీద కూర్చోకూడదంటారు ఎందుకని?**

ఇంటి సింహద్వారం గడపకి మన హైందం ధర్మంలో ప్రత్యేక స్థానం ఉంది. గడప అంటే లక్ష్మీ దేవితో సమానం అంటారు. అందుకే లక్ష్మీదేవికి ఇష్టమైన పసుపు రాసి కుంకుమ బొట్టు పెడతారు. సంధ్యవేళ శ్రీమహా విష్ణువు నరసింహ అవతారం ఎత్తి హిరణ్యకశివుని గడప మీద కూర్చొని సంహరించాడు. లక్ష్మీదేవికి ఇష్టమైనది కావున విష్ణు నివాసం కూడా. ఇంకొక కారణం గుమ్మం వద్ద వ్యతిరేక తరంగాలు ప్రసరిస్తుంటాయి. పాములు, క్రిమి కీటకాలు ఇంట్లోకి రాకుండా రక్షణగా పసుపురాసేవారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి 8 పథకాలు

రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం ఇటీవల ఏర్పాటైన కార్పొరేషన్ రూపొందించిన ఎనిమిది పథకాలను ఆ సామాజిక వర్గీయులు సద్వినియోగం చేసుకొవాలని ఆ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చెంగవల్లి వెంకట్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలోని జానకీ రామ కల్యాణమండపంలో బ్రాహ్మణ సంక్షేమ పథకాలపై జరిగిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. 8 పథకాలలో ఒకటైన ద్రోణాచార్య నైపుణ్య అభివృద్ధి పథకాన్ని ప్రారంభించారు. **కార్పొరేషన్ ఇటీవల బ్రాహ్మణుల విద్యా సౌకర్యాల కోసం భారతి, శిక్షణ నిమిత్తం వశిష్ట, నైపుణ్యం పెంపునకు ద్రోణాచార్య, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కోసం చాణక్య, ఆరోగ్యం కోసం చక్ర, ఆహారం కోసం కశ్యప, ఆరామ క్షేత్రాలకోసం విశ్వనాథ్, సంస్కృతి కోసం ఆదిశంకరాచార్య పేర్లతో పథకాలను రూపొందించిందని చెప్పారు.** బ్రాహ్మణ విద్యార్థులకు 18వేల స్కాలర్‌షిప్‌లు కేటాయించగా ఇప్పటి వరకు కేవలం 13వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ వేదిక కన్వీనర్ దొక్కా నాథ్‌బాబు, రాష్ట్ర బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రాణి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు.



# పురాణ మీమాంస

శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

గత సంచిక తరువాయి . . .

## మత(త్రయ ఏకాదశీ, వైష్ణవ ఏకాదశీ, స్మార్తఏకాదశీలకు గల తేడా ఏమిటి?

మత(త్రయం అంటే, స్మార్త, మాధ్వ, వైష్ణవ సాంప్రదాయములు మూడింటినీ కలిపి మత(త్రయం అంటారు. భారతీయ సంస్కృతిలో ప్రతిరోజూ సూర్యోదయానికి రెండు గంటల ముందు ఉష:కాలము పూజాదులు నిత్య సంస్కారములు ప్రారంభించవలెనని ధర్మశాస్త్రం చెబుతుంది. ఆ సందర్భంలో ఉష:కాలము ప్రారంభంలో వున్నతిథిని సంధ్యావందనాది నిత్య సంస్కారములలో వైష్ణవులు ఉపయోగిస్తారు. స్మార్తులు (శైవ సాంప్రదాయ) ఉష:కాలంలో నిత్య సంస్కారములు (సంధ్యావందనాదులు) చేసినా సూర్యోదయానికి వున్న తిథిని వాడుకుంటారు. అందువలన ఈ నియమానుసారంగా ఏకాదశుల నిర్ణయంలో మార్పులు సంతరించుకున్నాయి. ఉష:కాలం ఆధారంగా వైష్ణవ ఏకాదశీ,, సూర్యోదయం లెక్కలో స్మార్తఏకాదశీ నిర్ణయింపబడతాయి. అయితే పండుగల విషయంలో స్మార్తుల తిథి ప్రకారం నిర్ణయిస్తే, వైష్ణవులు నక్షత్రం ప్రకారం నిర్ణయిస్తారు.

**పార్వతీ దేవి తన వివాహం నిమిత్తంగా శివుని గూర్చి తపస్సు ప్రారంభిస్తూ గణపతిని ఆరాధించినది అంటారు. ఎలా సాధ్యం?**

నిజమే అలాగే జరిగింది. గణేశపురాణంలోని విషయం యిది. మీ అనుమానమేమిటి అంటే గణపతి పార్వతీ తనయుడు కదా! వివాహమునకు ముందు ఆమె గణపతిని అర్చించడం ఎలా సాధ్యం అనే కదా! ఒక విషయం తెలుసుకోండి. భారతీయ సంస్కృతికి ఆధారం వేదములు. వేదములు సృష్ట్యాదినుండే వున్నాయి.వేదమంత్రాలలోని ప్రారంభ మంత్రం **" గణానాంత్వా గణానాంత్వా గణపతిగ్ంహవామహే". కదా! సృష్ట్యారంభంలో గణపతి ఉన్నాడు. అనే కథనాలతో గణపతితత్వం చెప్పబడిపది. మీ అనుమానానికి సమాధానం ఒకటే. పార్వతి పూజించిన గణపతి సృష్ట్యాదినుండి వున్న గణపతి, గణపతి సృష్టికి మూలం అని " వల్లభేశోపనిషత్"**వున్నది. లఘువుగా గణపతి గూర్చి చెప్పడం కష్టమే. వివిధ కథలు గణపతికి సంబంధించినవి జరిగినవి. బ్రహ వవైవర్త పురాణంలో విష్ణువే గణపతి స్వరూపంగా మారిన కథ ఉన్నది. పార్వతిదేవి బ్రహ్మకల్పంలో లేదు. కానీ బ్రహ్మకల్పానికే గణపతి ఉన్నాడు. బ్రహ్మవైవర్త పురాణం మొత్తం చదవండి. పద్మపురాణం చదవండి. ఇంకా విశేషాలు తెలుస్తాయి.

## దేవాలయంలో చేయు ప్రదక్షిణాల సంఖ్య విషయం శాస్త్రబద్ధమయినదా?

శాస్త్రాలలో అన్ని విషయాలు వ్రాసివుండవు. దేశకాల పరిస్థితుల దృష్ట్యా పెద్దలు ఆచరించిన ప్రతి విషయాన్నీ కూడా శాస్త్రంగా గ్రహించడం అనేది మన సాంప్రదాయం. అది సత్సాంప్రదాయమయితే ఆచరించితీరవలసినదే. అలాగే దేవుని అర్చించే విషయంలో పెద్దలు ఏర్పాటు చేసిన సాంప్రదాయం ప్రదక్షిణలు. ప్రతి దేవుని పూజలో **'ఆత్మప్రదక్షిణ'** చెప్పబడినదే కదా! యిక సంఖ్య విషయంగా సంఖ్యలు ఒకటి, మూడు, అయిదు, పదకొండు, నలభైఒకటి, నూట ఎనిమిది ప్రదక్షిణాల సంఖ్య మనకు పెద్దల ద్వారా చెప్పబడిన సాంప్రదాయము.

**చెట్లు కొట్టడం, బావి పూడ్చడం, వంటివి లక్ష్మీప్రదం కాదు అంటారు. ఎందుకు?**

శ్రీమద్దేవీ భాగవతం నవమస్కంధం (గోలోకఖండం)చదివితే వీటి మీద పూర్తి సందేహ నివృత్తి కలుగుతుంది. యిందలి విశేషం ఏమనగా లక్ష్మీ, సరస్వతీ, దుర్గా, రాధ ప్రకృతులు. అంటే ప్రకృతి లక్ష్మీ స్వరూపం. లక్ష్మీ స్వరూపమయిన ప్రకృతిని మనం పాడు చేయవచ్చా! పాడుచేయకూడదు. అందుకే ప్రకృతిలో భాగమయిన చెట్లను నరకడం బావిని పూడ్చడం వంటివి లక్ష్మీప్రదం కాదు అంటారు. ఏదేని అత్యవసర విషయ నిమిత్తంగా చెట్టుకొట్టదలచినా,బావిని పూడ్చదలచినా లక్ష్మీ దుర్గా పూజలు చేసి ఈ పనిని కావిస్తారు.

**రామాయణంలో రాముడు కష్టాలు అనుభవించాడు. కావున "గర్భిణీస్త్రీలు రామాయణం పారాయణ చేయవద్దు" అని కొందరు అంటారు. వారి వాదన నిజమేనా?**

రామావతారం, కృష్ణావతారం రెండూ కూడా బాధ్యతలు నెరవేర్చుటకు ఏర్పడిన అవతారములు. రామావతారంలో రాముడు బాధ్యతలు పూర్తి చేసుకున్నాడా? లేక కష్టాలు అనుభవించాడా? రాముడు తాను కష్టపడినట్లుగా ఎక్కడయినా అన్నాడా? బాధ్యత కోసం విశ్వామిత్రుడితో అరణ్యాలకు వెళ్ళారు. బాధ్యత కోసం తండ్రి ఆజ్ఞమేర అరణ్యవాసం చేశారు. బాధ్యత కోసం సీతను రక్షించడం కోసం లంకకు వెళ్ళి రావణవధ చేసి సీతను రక్షించారు. యిలా అసలు రామావతారమే బాధ్యతలతో కూడిన అవతారం. చదివితే గర్భస్థ శిశువుకు ధర్మజ్ఞానం కలుగుతుంది.బాధ్యతల పట్ల అవగాహన బాధ్యతలు నెరవేర్చడం కోసం ఆసక్తి పెరుగుతాయి. అంతేగాదు, **శ్రీరామ జననకాండం పారాయణం చేయుటం వలన సుఖప్రసవ మవుతుందని ఉమా సంహితలో వుంది.** ఇంక సందేహం దేనికీ?

**మనిషికి కష్టం ఎందుకు వస్తుంది?**

**"ఆశ"** ప్రధానమయిన కారణం. గీతాచార్యుడు దీనికి వివరంగా తెల్పిన విషయం ఏమిటి అంటే విషయవాంఛలయందు ఆసక్తి కలవానికి కోరిక కలిగి అది తీరక క్రోధం కలుగుతుంది. క్రోధం మోహం కలుగచేస్తుంది. యిది చివరకు బుద్ధి నాశనమునకు దారి

మిగతా ప్రక్కపేజీలో . . .

22వ పేజీ తరువాయి . . .

తీస్తుంది. అందువలన కోరిక అనేది ప్రధానంగా కష్టాలకు మార్గం అయితే మరొక పక్క అనుబంధం అనేది కష్టాలకు ముఖ్యకారణం అవుతూ వుంటుంది. అందువలన బంధు, మిత్ర, వస్తు ఏ విషయంలో అయినా అనుబంధానికి లోనవ్వకుండా కేవలం డ్యూటీ మైండెడ్‌గా పని చేసుకుంటూ పోయే వారికి సుఖమే లభిస్తుంది. **" నేను నా విధి నిర్వహణ సరిగా చేశానా? లేదా?"** అనే పరిశీలన మాత్రమే చేసుకుంటూ ఫలితం గూర్చి ఆలోచింపని వ్యక్తి ఎప్పుడూ సుఖంగానే వుంటాడు.

**నేటి సమాజంలో "విడాకులు"తీసుకునే దంపతులు ఎక్కువ అయ్యారు. దీనికి దైవ సంబంధంగా ఏదైనా లోపాలు చేయడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడుతున్నదా?**

విధి బలవత్తరం. విధి బ్రహ్మ లిఖితమును ఎవరూ తప్పించలేరు. కానీ మీరు అడిగిన ప్రశ్నను నైతికంగా పరిశీలిస్తే పూర్వం స్త్రీలు **"తనను తన భర్త బాగా చూసుకోవాలి. తను తన భర్తకు తగిన రీతిలో నడవాలి"** అని ఆశించేవారు. ఎంతటి దుర్మార్గుడ యిన భర్తను అయిన సరే మార్చుకొని అతనితో జీవితాంతం కాపురం చేయాలి అనే ఉద్దేశ్యంతో కాలక్షేపం చేసే వారు. వారి పెద్దలు కూడా స్త్రీలకు **" సతీసుమతి సావిత్రి"** కథలు బోధించి **"భర్తను నీకు అనుకూలంగా మార్చుకో"**అని చెప్పేవారు. పురుషులవు వివాహం నాడు అగ్ని సాక్షిగా చేసిన ప్రమాణాలు, వాటి విలువ, ధర్మం బోధించి మార్చుకోసం ప్రయ త్నించేవారు. అందువలన విడాకుల విషయం చాలా తక్కువ. అయితే నేటి సమాజంలో భార్యాభర్తలు చాలావరకు ఒకరినిఒకరు ఆకర్షించి వారిని పరస్ప రం తమ వైపునకు తిప్పుడం కోసం ప్రయత్నించడంతో వారికి ఓర్పు వుండటం లేదు. దానికి కారణం వారి చదువు, ఉద్యోగాల ద్వారా వారికి వున్న టెన్షన్స్ మాత్రమే. ఆ టెన్షన్‌ల ప్రభావంగా భార్యభర్తలు ఒకరిని ఒకరు ఓర్పుగా సరిచేసుకునే ప్రయత్నాలు చేయలేక విడాకులు కోసం ప్రయత్నిస్తున్నారు. సంఘం కూడా విడాకులను వ్యతిరేకించడం లేదు. పెద్దలు సర్దిచెప్పడంలో విఫ లం అవుతున్నారు. కారణం పెద్దలు పిల్లల దగ్గర కుటుంబ గౌరవం, సాంప్రదాయముల విషయం కన్నా ఉద్యోగ విషయాలకే ప్రాధాన్యతలు యిస్తూ సంచవించడం, సాంప్రదాయ విషయాలలో ఔన్నత్యం కంటే ధనసంపాదనలోను ఉద్యోగ విషయంలోను ఔన్నత్యానికి ప్రాధాన్యం యివ్వడం పెరిగింది

**నిత్యాన్నదాన సత్రాల సమాచారం ఇవ్వండి! ప్రచురిస్తాం!**

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా రాష్ట్రాలోని పుణ్యక్షేత్రాల్లో వున్న నిత్యాన్నదాన సత్రాల వివరాలు,చిరునామా,సెల్ నెంబరు అధ్యక్ష,కార్యదర్శుల వివరాలు తెలపండి. మీ పేరుతో సేకరణగా ప్రచురిస్తాం. -యజ్ఞోపవీతం,డస్క్

## వార్తలు

## ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి నూతన కార్యవర్గం

ఈసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగాయి. రెండు ప్యానెల్ పోటీ చేసారు. చీమలమఱ్ఱి వెంకటసుబ్బారావు, బొల్లాపల్లి వెంకట సుబ్బా రావు ప్యానెల్ జనవరి 24వ తేదీన జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. అధ్యక్షులుగా సి.వి.యల్. సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా ముదివర్తి వెంకట కృపాసాగర్, ప్రధాన కార్యదర్శిగా ధేమవకొండ వెంకట సుబ్బారావు,సహకార్యదర్శిగా మహంకాళి వెంకటశేషయ్య, కోశాధికారిగా యమ్.వి.కె.శర్మ,కార్యవర్గసభ్యులుగా గంజాం శ్రీరంగ నాథ ప్రసాదు,చుండిబాలాజి,మద్దులూరి హరి ప్రేమనాథ్, లక్కరాజు కామేశ్వరరావు,శెనగవరపు శివకుమారు,సముద్రాల భీమ శంకర శాస్త్రి ఎన్నికయ్యారు.

## మచిలీపట్నంలో 35రి విద్యార్థులకు రూ.12లక్షల స్కాలర్‌షిప్‌ల పంపిణి

కృష్ణాజిల్లాలోని బ్రాహ్మిణ్ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్టు ఛైర్మన్ సర్వా రామ్మోహన్ ప్రసాద్ ఆధ్వర్యంలో జనవరి 26వతేదీన సామవేద పాఠశాలలో 359మంది విద్యార్థులకు 12లక్షల81వేల 600లు పంపిణీచేశారు. యం.బి.యస్,ఇంజనీరింగ్,పి.జి.కోర్సు, సంగీ తం,వేదం,పి.హెచ్.డి.వంటి కోర్సులు చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు లబ్దిపొందారు. వచ్చే ఏడాది కి ఈట్రస్టు ఏర్పాటుచేసి 20సంవత్స రాలు పూర్తిఅవుతున్నందున 15 నుండి 18లక్షల రూపాయలను స్కాలర్‌షిప్‌లను ఇవ్వాని భావిస్తున్నట్లు సర్వా రామ్మోహన్‌ప్రసాద్ తెలిపారు. వచ్చిన వారకి ఉచిత భోజన వసతిని సమవేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ ఏర్పాటుచేశారు. విద్యార్థులకు ఇచ్చిన చెక్కులను అక్కడే నగదుగా మార్చుకొనేందుకు యస్.బి. హెచ్. మరియు ఆంధ్రాబ్యాంకు వారు కౌంటర్లు ఏర్పాటు చేశారు.

## ఫిబ్రవరి 14నుండి 18వరకు విశాఖ శ్రీశారదా పీఠ వార్షికోత్సవాలు మరియు అష్టబంధన మహాకుంభాభిషేకం,వేదశాస్త్ర మహాసభ



విశాఖశ్రీ శారదాపీఠంలోజగద్గురు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర స్వామి వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14వతేదీ నుండి 18వతేదీ వరకు మూడురోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించబడ నున్నాయి. ఈ కార్యక్రమ ములను భక్తులెల్లరూ స్వయంగా వెళ్ళి వీక్షించవచ్చు. మరిన్ని వివరాలకు: 0891-2763332, 999 03 93333,944055 8589,9966669658లను సంప్రదిం చ వచుచీ కార్యక్రమాల నిర్వాహణకు విరాళాలు ఇవ్వవచ్చునని పీఠం వారు తెలిపారు.

# మనం గుర్తుంచుకోవలసిన సూక్తులు

**1.**రాజు సన్నిధిగాని, దైవ సన్నిధికిగాని, శిశువు దగ్గరకు గాని, మిత్రుని దగ్గరకు గాని, జ్యోతిష్కుని దగ్గరకు గాని, శూన్యహస్తములతో బోరాదు.

**2.**పుత్రుని గాని, శిష్యుని గాని లాలింపరాదు. గారాభము చేయరాదు. అట్లుచేసిన దుష్ఫలితములు గలుగును.

**3.**వదలివేయవలసినవారు: భర్తమాట వినని స్త్రీ, దుష్టబుద్ధిగల స్నేహితుని, మాట వినని సేవకుని, దయలేని రాజును,సర్వభక్షకుడగు బ్రాహ్మణుని, ముఖ్యంగా చేసిన మేలును మరచువానిని.

**4.**పండితులు, శాస్త్రపరులు జన్మించెదరుగాని, దానగుణముగల వ్యక్తి అరుదుగా జన్మించును.

**5.**పదిమందికి జీవనోపాధి గలిగించని జీవనము నిరర్థకము

**6.**మైత్రిని గోరువారు వాగ్వివాదము చేతురాదు. ధన సంబంధముంచుకొనరాదు.

**7.**భర్తలేని సమయంలో అతిథి భార్యతో మాట్లడరాదు.

**8.**తులసి చెట్టు మూల భాగమున సర్వతీర్థములు, మధ్య భాగమున సర్వదేవతులు, అగ్రభాగమున సర్వవేదములు, ఉండునని శాస్త్రవచనములు.

**9.**తనకున్న దానితో తృప్తి చెందువాడు, భూలోకమునందే సర్వసుఖము అనుభవించినట్టి వాడగును.

**10.**ఋణముగాని, వ్యాధిగాని, వాసనగాని ఒకింత మిగిలియున్నను ప్రమాదమును కలుగ జేయును.

**11.**వేదం ప్రభువులాగా ధర్మాలను శాసించి చెప్తే వాటినే పురాణాలు స్నేహితునిలాగా కథారూపములో చెపుతాయి. ఆ కారణము వలనే పురాణములను వేదమన్నారు.

**12.**ఆలయంలో ఈ క్రింది పనులు నిషిద్ధములు:

పాదరక్షలు వేసుకొనరాదు, ఎంగిలి చేతితో నమస్కరించగూడదు, గట్టిగా మాట్లాడుట, అరచుట, దెబ్బలాటతగదు, దేవుని యెదుట ఇతరులకు నమస్కరింపగూడదు, స్త్రీలతో పరిహాసములుగా మాట్లాడరాదు, ఆలయమండపములో భోజనము చేయరాదు. భగవంతుని ఎదురుగా కాళ్ళు చాచరాదు.

**13.**పిలువక పోయినను పోదగిన స్థలములు: పుట్టింటికి (తండ్రి యింటికి), స్నేహితుని యింటికి, గురువుగారి యింటికి, రాజు గారి గృహమునకు.

**14.**స్వయంగా దానం చేసిన దానికంటే ఇతరులు చేసిన దానాన్ని సద్వినియోగం పరిస్తే దానం చేసిన వారికంటే రెట్టింపు పుణ్యం వస్తుంది.

**15.**గొప్పవారికి మనం కుడివైపునుంచి దారి యివ్వాలి. అది మర్యాద ప్రదక్షిణం అవుతుంది. దానికి విపరీతమయిన అదివారిని అవమాన పరచినట్లవుతుంది.

**16.**ధర్మసభలయందు మనస్సుకు ప్రియంగాను, మేలు చేకూర్చునదదియును, పరిమితముగను, సత్యమైనదదిగను, మధురమైన దదియునుగా పలుకవలయును.

**17.**పరమాత్మ ఆజ్ఞలేనిదే. పూచిక పుల్లకూడా కదలదు. మెదలదు. ఇబ్బంది పుచ్చుకొని ఆనందంగా అనుభవించవలె. లేనిదానికి అర్రులు చాచగూడదు. ఇతరులను గూర్చి ఈర్ష్య పడగూడదు. ఇది ఉపనిషత్ వచనము.

**18.**పాపకర్మల యందు ప్రయుక్తంబులయిన సత్కార్యములు విఫలములు. అలాగే కృతఘ్నునికి చేయు ఉపకృతులు గూడా నిష్ఫలంబులు.

**19.**సత్యము, అహింస ఉత్తమోత్తమ ధర్మ యుగళము ఈ రెండు ధర్మగుణములకు అవినాభావ సంబంధం వుంది. ఒకదానిచే నొకటిని కాపాడుకొనవలయును.

**20.**విద్యతో సమానమైన నేత్రం లేదు. సత్యంతో సమానమైన గొప్పవ్రతం లేదు. కోరికతోసమానమైన దు:ఖం లేదు. త్యాగంతో సమానమయిన సుఖం లేదు. *సేకరణ: కంఠంరాజు వెంకటేశ్వర్లు, నెల్లూరు.*

## మనిషిలోని శత్రుగణాలు

మనిషితనలోని శత్రుగణం పట్ల అప్రమత్తంగా ఉండకపోతే అన్ని విధాలా పతనం తప్పదు.

మొదటి శత్రువు కామం (కోరిక) : మనిషి కోరికలకు అడ్డుకట్ట వేయకపోతే అతడి కొంప మునుగుతుంది.

రెండో శత్రువు క్రోధం ( కోపం) : ఇది యుక్తాయుక్తవిచక్షణను నశింపజేస్తుంది.


మూడో శత్రువు లోభం (పిసినారితనం) : లోభి డబ్బును తప్ప దేనిని ప్రేమించడు.

నాలుగో శత్రువు మోహం (అమితంగా ఇష్టపడటం) : తాను కోరేది ఎలాంటిదైనా అదే కావాలనిపిస్తుంది.

అయిదో శత్రువు మదం ( కొవ్వు పట్టడం) : అధికారం, డబ్బు వల్ల మనుషుల్లో మదం పెరుగుతుంది.

ఆరో శత్రువు మాత్సర్యం ( అసూయ ) : ఎదుటివాడి పురోగతి కంటకింపుగా మారి, వారిని పడదోయాలని

స్వామి వివేకానంద సూక్తులు: - లోకం బలవంతులను, శక్తిమంతులను మాత్రమే ఆదరిస్తుంది.





# '9' అంకె ప్రాధాన్యత ఏమిటి?

సంఖ్యా శాస్త్రంలో తొమ్మిదం అంకెను ' **బ్రహ్మ సంఖ్య** ' అంటారు.
**దైవ సంఖ్య;వృద్ధి సంఖ్య** అని కూడా అంటారు.
**పురాణ సంఖ్య** అని కూడా పురు ఉంది.
మరి ఈ తొమ్మిదవ సంఖ్య గొప్పతనమేమిటో తెలుసుకుందామా!!
మీరు ఏదైనా మీ ఇష్టం వచ్చిన సంఖ్యను తీసుకుని ఆ సంఖ్యను తొమ్మిది చేత హెచ్చించండి.హెచ్చించిన ఫలితాన్ని మొత్తం కలిపి ఏ సంఖ్యను చేయండి. తొమ్మిదే వస్తుంది.
123456789×9 = 1111111101 మొత్తం అంకెలను కలిపి చూడండి తొమ్మిది అవుతుంది.
ఈ విధంగా ఎంత చిన్న, ఎంత పెద్ద సంఖ్యనైనా తొమ్మిది చేత హెచ్చించి చూడండి. ఇలాగే తొమ్మిదవ ఎక్కాన్ని కూడా పరీక్షించండి. శేషాలను కలిపి చూడండి.. తొమ్మిదే వస్తుంది.
కృతయుగం- 17,28,000; త్రేతాయుగం-12,96,000;ద్వాపరయుగం-8,64,000.
ఏ యుగపు సంవత్సరాలు కలిపినా తొమ్మిదే వస్తుంది.
ఇది తొమ్మిదవ అంకెకు మాత్రమే ఉన్న ప్రత్యేకత!
సున్నా తీసివేస్తే మనకున్న అంకెలు మొత్తం తొమ్మిదేగదా!
మహా ఇతిహాసమని పేరుపొందిన మహాభారతంలోని మొత్తం తొమ్మిదవ సంఖ్యతో ముడిపడి ఉంది ... మహాభారతంలోని పర్వాలు 18, మహాభారత యుద్ధదినాలి 18,మహాభారత సైన్యం అక్షహిణులు. భగవద్గీత అధ్యాయలు 18. (ఒకటి ఎనిమిది కలిపితే తొమ్మిది అవుతుంది కదా!)
భగవాన్ వ్యాసమహర్షి రచించిన పురాణాలు కూడా 18.
ఒకటి నుండి తొమ్మిది వరకు మొత్తం అంకెలు కూడితే **'తొమ్మిది'** వస్తుంది.
1+2+3+4+5+6+7+8+9=81, 8+1 = 9
మనిషి శరీరానికి ఉన్న రంధ్రాలు కూడా **'తొమ్మిది'**
సర్పానికి తప్ప సృష్టిలోని ప్రతి ప్రాణికి తొమ్మిది రంధ్రాలు ఉండవలసిందేనట.
గంటకు 3,600 సెకండ్లు-3+6+0+0=9
రోజుకి 1,440 నిముషాలు-1+4+4+0=9
నెలలు 720గంటలు-7+2+0+=9
సంవత్సారానికి 360 రోజులు-3+6+0=9
60సంవత్సరాలకు 720నెలలు-7+2+0=9.
తొమ్మిదిని మృత్యుంజయ సంఖ్యగా భావిస్తారు.
బిడ్డ తల్లి గర్భంలో ఉండేది 270 రోజులు. 2+7+0=9
మరి ఇన్ని కారణాలు ఉన్న తొమ్మిది గొప్పదే కదా!

బ్రాహ్మణుడిగా మీరు గర్వపడాలంటే
"యజ్ఞోపవీతం" మీ ఇంట్లో ఉండాల్సిందే!

'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావంతన వి.సి.డి మరియు సంధ్యావందన పుస్తకమును ఉచితంగా పంపబడును.

# ధర్మరక్షణ కోసం లాఠీ పట్టాలి.



ప్రసంగిస్తున్న సిద్దేశ్వరానందభారతీస్వామి

ధర్మరక్షణ కోసం ప్రతి ఒక్కరూ లాఠీ పట్టుకోవాలని కుర్తాళం సిద్ధేశ్వర పీఠాధిపతి సిద్ధేశ్వరానందభారతీ స్వామి పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరి గ్రామంలోని శాతవాహన నగరంలో జరుగుతున్న హిందూ చైతన్య శిబిరంలో ఆయన అనుగ్రహ భాషణం చేశారు. ధర్మరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.దీని కోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌కృషిని స్వామి కొనియాడారు. భారతదేశం యోగులు తొలినాళ్ల నుంచి లోక కల్యాణాన్ని ఆచరిస్తూ ధర్మాన్ని రక్షించాలన్న దిశగానే తాము కఠోర దీక్షలతో రాష్ట్రీయ స్వయంసేవక్ ఉద్భవించిన విషయాన్ని గుర్తు చేశారు. రామనామంతో తన జీవితాన్ని ధన్యం చేసుకున్నారని తాను కూడా కన్యాకుమారిలోని వివేకానంద స్మారకశిల వద్ద తపస్సు చేసిన విషయాన్ని చెబుతూ ఆ శిల శక్తి కేంద్రంలాంటిదని వివరించారు. స్వామి వివేకానందుడు విలువలు మూర్తీభవించిన మహోన్నతుడని, ఆయనకు భవానీమాత అనుగ్రహం ఎంతో ఉందన్నారు. తపస్వులను, యోగులను తయారు చేయమని మాత ఇచ్చిన ఆదేశంతో ఆయన భారతదేశాన్ని తపస్సంపన్నమైన యోగ సౌభాగ్య దేశంగా,జ్ఞాన విజ్ఞాన గనిగా రూపొందించాలని భావించారని తెలిపారు. వివేకానరద ఆశయాల కోసం అందరూ పాటుపడాలని స్వామి పిలుపుపిచ్చారు. దేశంలో పెచ్చు పెరగుతుండటంతో అధర్మాలను నిరోధించేందుకు ధర్మాచార్యులు, సంత్‌లు కత్తి పట్టటానికి సిద్దంగా ఉన్నారని భారతీస్వామి తెలిపారు.

# పూజచేసే సమయంలో నేల మీద కూర్చుని పూజ చేయకూడదని పెద్దలంటారు.

పూజ, వ్రతాలు,నోములు, ధ్యానం, స్తోత్రాదులు చేసేటపుడు భగవంతునికి ఎదురుగా ఆసనం మీద ఆసీనులు కావాలంటారు. ఉచితాసనం పైన కూర్చునే ధార్మిక కార్యాలు చేయాలని **బ్రహ్మాండ పురాణం** చెప్తోంది. ఆసనం లేకుండా చేసే పూజ, దైవకార్యాలు ఎటువంటి ఫలాన్ని ఇవ్వవని శాస్త్రం చెప్తోంది. ఇలా ఉచితాసనం అంటే ఎటువంటి ఆసనం ఉండాలన్న ధర్మ సందేహానికి సమాధానం బ్రహాండ పురాణమే వివరాలను అందిస్తోంది. **దేవాలయాల్లో పూజారులు నేలపైన ఒక వేళ కూర్చుని పూజ చేసినట్లయితే వారికి కష్టాలు, మానసిక వేదన, చిత్రమైనబాధలు, దు:ఖాలు కలుగుతాయట. అందుకనే వారు జింక చర్మం, పులి చర్మం లాంటివి ఆసనాలుగా ఉపయోగిస్తారు. రాతి మీద కూర్చుని పూజచేస్తే అనారోగ్యాలు కలుగుతాయి. చెక్కపైన కూర్చుని చేస్తే దురదృష్టం సంపద నష్టం లాంటివి కలుగుతాయి. గడ్డి పైన కూర్చుని పూజ చేస్తే ఇతరుల నుంచి అవహేళన, అమర్యాద కలుగుతాయి. వెదురు చాపపై కూర్చుని పూజించటం కూడా దారిద్ర్యానికి గురౌతారు. బట్టపైన కూర్చుని పూజచేస్తే హాని కలుగుతుంది. ప్రత్యేకంగా పూజకోసమే తయారు చేసుకున్న పుల్లల చాపపై కూర్చుని చేస్తే అదృష్టం, సంపద వృద్ధి కలుగుతాయి. ఏకాగ్రత కలుగుతుంది.** కానీ ఈ చాపపై కూర్చునే భోజనాదులు చేయడం వంటి కార్యాలు చేయకూడదు.కృష్ణ జింక చర్మం పైన కూర్చుని పూజ చేయడం సర్వ శ్రేష్టం అంటారు. తివాచి పైన కూర్చుని కూడా పూజ చేయవచ్చు. దీన్ని కూడా పవిత్రంగానే భద్ర పరుచు కోవాలి. అలాగే ఎరుపు రంగు కంబళిపైన కూడా కూర్చుని పూజ చేయవచ్చు. దీన్ని బట్టి పూజ చేసేందుకు మనసుతో పాటుగా ఆసనం కూడా కావల్సిందే. సుఖాసనంలోనే భగవంతుని నామాన్ని స్థిరంగా మననం చేయవచ్చుగదా!

ఇది గమనించండి మహాశయా!

## మనం వాడే మందులు అసలైనవా ? లేక నకిలీవా? అని కనుగొనే విధానం

ప్రతి మందు యొక్క లేబుల్ మీద 9 అంకెల ఒక యూనిక్ ఐడీ నంబర్ ఉంటుంది.ఆ ఐడీ నంబర్ 9901099010 అనే నంబర్‌కు మెసేజ్ చేసినట్లయితే, 10 సెకన్ల తరువాత ఒక రిప్లై మెసేజ్ వస్తుంది. ఆ రిప్లై మెసేజ్‌లో వచ్చిన మందు యొక్క బ్యాచ్ నెంబర్ మరియు ఫార్మా కంపెనీ పేరు, మీరు వాడే మందులతో సరిపోయిందో లేదో సరి చూసుకోండి. ఆ నంబర్లు సరిపోతే మందులు సరైనవనీ, లేకపోతే నకిలీవని తెలుసుకోండి.అలా నంబర్లు సరిపోని పక్షంలో, మరలా అదే మెసేజ్‌ను తిరిగి పంపండి. అది కంప్లైంటుగా రిజిస్టర్ అవుతుంది.

స్వామి వివేకానంద సూక్తులు: - ఈ లోకంలో నేను అసహ్యించుకునేది ఒక్కటే-అది కపటం.



# ఆచమనం అంటే . ..?



**పూ**జలు, వ్రతాల్లో" ఆచమనం" అనే మాట చాలాసార్లు వింటాం. కానీ ఆ పదానికి అర్ధం చాలామందికి సరిగా తెలీదు. అందుకే **"ఆచమనం"** అంటే ఏమిటో, **దాని వెనుక ఉన్న శాస్త్రీయత ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.** ఆచమనం అనే ఆచారం అపరిమితమైనది. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకూ రోజులో అనేకసార్లు చేయొచ్చు. చేయాలి. ముఖ ప్రక్షాళన అయిన తర్వాత, బయటకు ఎక్కడికైనా వెళ్ళి వచ్చిన తర్వాత ముఖం, కాళ్ళూచేతులూ కడుక్కున్న తర్వాత-ఇలా ఎన్ని సార్లు అయినా ఆచమనం చేయొచ్చు. ఆచమనం ఎవరైనా, ఎపుడైనా చేయొచ్చు. కానీ, చేసే వ్యక్తి శుచిగా, శుభ్రంగా ఉండాలి. ఒక్కొక్కసారి ఒక్కొక్క ఉద్ధరణి చొప్పున మంత్రయుక్తంగా మూడు సార్లు చేతిలో నీరు పోసుకుని తాగాలి. ఆచమనం గురించి సంస్కృతంలో**"గోకర్ణాకృతి హస్తేన మాషమచ్న జలం పిబేత్"** అని వర్ణించారు. అంటే, **కుడి అరచేతిని ఆవు చెవి ఆకారంలో ఉంచి,** ఇందులో మూడు ఉద్ధరణిల నీటిని (ఒక మినపగింజ మునిగేంత పరిమాణంలో నీళ్ళు) పోసి, వాటిని తాగాలి. చేతిలో పోసే నీళ్ళు అంతకంటే ఎక్కువ కానీ, తక్కువ కానీ ఉండకూడదు. నీరు కొలత అంతే ఉండాలి కానీ, ఎన్ని సార్లు అయినా చేయొచ్చు.ఆచమనం ఎన్ని సార్లు అయినా చేయొచ్చు అని చెప్తున్నారు బాగానే ఉంది. అసలు ఆచమనం ఎందుకు చేయాలి? నీటిని అరచేతిలో పోసుకుని తాగడం వల్ల ప్రయోజనం ఏమిటి? అలా ఎందుకు తాగాలి? ఉద్ధరణితో తిన్నగా నోట్లో పోసుకుని ఎందుకు తాగకూడదు? మూడు ఉద్దరణిల నీరు మాత్రమే ఎందుకు తీసుకోవాలి. నీరు కొంత ఎక్కువో తక్కుతో అయితే ఏమవుతుంది? **"కేశవాయి స్వాహా, నారాయణాయ స్వాహా, మాధవాయ స్వాహా...."** అని మాత్రమే ఎందుకు చెప్పాలి?-ఇలాంటి సందేహాలు కలగడం సహజం. దేవుడు ఆచారాల పట్ల, నమ్మకం లేని నాస్తికులు అయితే వీటిని అపహాస్యం చేస్తారు కూడా. అందుకే **ఆచమనం చేయడంలో పరమార్ధం ఏమిటో విపులంగా తెలుసుకుందాం.** మన గొంతు ముందుభాగం లోంచి శబ్దాలు వస్తాయి. దీన్ని స్వరపేటిక అంటాం. దీనిచుట్టూ కార్టిలేజ్ కవచం ఉంటుంది. కనుక కొంతవరకూ రక్షణ లభిస్తుంది. అయినప్పటికీ, ఇది ఎంతో అద్భుతమైనదో, అంత సున్నితమైనది. ఈ గొంతు స్థానంలో చిన్నదెబ్బ తగిలినా ప్రమాదం. స్వరపేటిక దెబ్బతిని మాట పడిపోవచ్చు. ఒక్కోసారి ప్రాణమే పోవచ్చు. స్వరపేటిక లోపలి భాగంలో ధ్వని ఉత్పాదక పొరలు ఉంటాయి. ఇవి ఇంగ్లీషు అక్షరం **వి** ఆకారంలో పరస్పరం కలిసిపోయి ఉంటాయి. ఈ తంత్రులు సూక్ష్మంగా ఉండి, ఎపెక్స్ ముందుభాగంలో పాతుకుని ఉంటాయి. స్వరపేటిక కవాటాలు పల్చటి మాంసపు పొరతో ముడిపడి ఉంటాయి. ఈ శరీర నిర్మాణం గురించి చెప్పుకోవడం ఎందుకంటే, **మన భావవ్యక్తీకరణకు కారకమైన స్వరపేటిక మహా సున్నితమైనది. ముక్కు, నోరు, నాలుక, పెదవులు, పళ్ళు, గొంతు, నాళాలు, అంగిలి, కొండనాలుక, గొంతు లోపలి భాగం, శ్వాసనాళం, స్వరతంత్రులు వాటిచుట్టూ ఉన్న ప్రదేశం ఇవన్నీ ఎంతో నాజుకైనవి. వీటికి బలం కలిగిచడమే ఆచమనం. పరమోద్దేశం.** ఆచమనంలో మూడు ఉద్దరణిల నీరు మాత్రమే తాగాలి అని చెప్పుకున్నాం కదా! గొంతులోంచి శబ్దం వెలువవడేటప్పుడు అక్కడున్న గాలి బయటికొస్తుంది. ఇలా లోపలినుండి గాలి బయటకు వస్తున్నప్పుడు అందులోవేగం ఉండకూడదు. శబ్దం సులువుగా, స్పష్టంగా రావాలి. ఇలా కొన్ని నీటిని జాగ్రత్తగా చేతిలోకి తీసుకుని, అంతే జాగ్రత్తగా మెల్లగా తాగడం అనే అలవాటు వల్ల మనం చేసే ప్రతి పనిలో శ్రద్ధ, జాగ్రత్త, అలవడుతుంది. రోజులో ఆచమనం పేరుతో అనేక సార్లు మెల్లగా నీరు తాగడం వల్ల గొంతు, ఇతర అవయవాలు వ్యాయామం చేసినట్టు అవుతుంది. **"కేశవాయ స్వాహా"** అన్నప్పుడు అది గొంతు నుండి వెలువడుతుంది. **"నారాయణాయ స్వాహా"**అనే మంత్రం నాలుక సాయంతోబయటకు వస్తుంది. చివరగా **"మాధవాయ స్వాహా"** అనే మంత్రం పెదవుల సాయంతో వెలువడుతుంది. ఆచమనం అనే ఆచారాన్ని పాటించి ఈ మంత్రాలను ఉచ్చరించడంవల్ల మేలు జరుగుతుంది. ఇక ఉద్దరణితో తిన్నగా ఎందుకు తాగకూడదు, చేతిలో వేసునేందుకు తాగాలి అంటే, మన చేతుల్లో కొంత విద్యుత్తు ప్రవహిస్తూ ఉంటుంది. చేతిలో నీళ్ళు వేసుకుని తాగడం వల్ల ఆ నీరు విద్యుత్తును పీల్చుకుని నోటి ద్వారా శరీరంలోనికి ప్రవహిస్తుంది. అక్కడ ఉన్న విద్యుత్తుతో కలిసి శరీరం అంతాసమానత్వం ఉండేలా, సమ ధాతువుగా ఉండేలా చేస్తుంది. ఒక ఉద్దరణి చొప్పున కొద్దికొద్దిగా నీరు సేవించడం వల్ల ఆ కొద్దిపాటి విద్యుత్తు పెదాలు మొదలు నాలుక, గొంతు, ప్రేగుల వరకూ ఉన్న సున్నితమైన అవయవాలను ఉత్తేజపరుస్తాయి. ఈ ప్రయోజనాలే కాకుండా ఒక పవిత్ర ఆచారంగా భావిస్తూ రోజులో అనేకసార్లు పాటించడం వల్ల మనసు దానిమీద కేంద్రీకృతమై, లేనిపోని బాధలు,భయాలు తొలుగుతాయి. ఏదో అలవాటుగా పాటించే ఆచారాలవెనుక ఎన్నొ ప్రయోజనాలు ఉన్నాయి. శాస్త్రీయత ఉంది.

స్వామి వివేకానంద సూక్తులు: - హృదయానికి, మెదడుకు సంఘర్షణ కలిగి నప్పుడు, హృదయాన్ని అనుసరించు.

## ఆలయాల్లో దర్శనం,వసతి,విరాళాలు ఇక ఆన్‌లైన్‌లోనే చేయవచ్చు!



మీరు కోరుకున్న రోజు ... మీరు కోరుకున్న సమయంలో మీ ఇష్టదైవాన్ని దర్శించుకోవచ్చు! మీకు ఇష్టమైన సేవను చేయించుకోవచ్చు! ఇంట్లో కూర్చోనే మీ ఇష్టదైవం హుండీలో విరాళాలూ వేయవచ్చు! ఈ సౌకర్యాలన్నీ కేవలం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరుడికి మాత్రమే పరిమితం కాదు! ఇప్పుడు నవ్యాంధ్రలోని 115 దేవాలయాల్లో ఈ సౌకర్యాలన్నీ అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తుంది. రాష్ట్రంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాలను గుర్తించి అక్కడ ఈ సదుపాయాన్ని కల్పిస్తోంది. పండుగలు,ముఖ్యమైన రోజుల్లో ఆలయాల్లో రద్దీ తీవ్రంగా ఉంటున్నందున భక్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని దేవాదాయ శాఖ గుర్తించింది. దీనిని ఎలా నివారించాలనే దానిపై పలు కొణాల్లో ఆలోచన చేసిన అధికారులు **'ఆన్‌లైన్ సేవ'** అమలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటివరకు ఆ విధానం ఒక్క తిరుమల తిరుపతి దేవస్థానానికి పరిమితం కాగా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలైన సింహాచలం,శ్రీశైలం,ద్వారకా తిరుమల, అన్నవరం, కాణిపాకం ఆలయాలతో పాటు మొత్తం22 దేవాలయాల్లో ఇటీవలే ప్రయోగాత్మకంగా **'ఆన్‌లైన్ సేవ'** ప్రారంభించారు. దర్శనం, వసతి, ఇతర సేవల బుకింగ్ సౌకర్యాలను తీసుకొచ్చారు. తొలి విడతలో భాగంగా ఫిబ్రవరి నాటికి మొత్తం 69 ఆలయాల్లో దీనిని అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 115 ఆలయాల్లో ఆన్ లైన్ సేవను అందుబాటులోకి తెస్తారు. ఇందుకు కావలసిన రుసుములను ఆన్‌లైన్‌లో చెల్లిస్తే భక్తులు కోరుకున్న రోజున అర్చకులు వారి పేరు మీద పూజలు చేస్తారు.ఆయా రోజుల్లో ముందుగా బుకింగ్ చేసుకున్న వారికి **ఎస్ ఎమ్ ఎస్** లను పంపుతారు. ఇప్పటికే ఆన్‌లైన్ సౌకర్యం ఉన్న ఆలయాలను www.opendowments.gov.in లోకి వెళ్లి కోరుకున్న ఆలయ వెబ్‌సైట్‌పై క్లిక్ చేస్తే ఆ ఆలయ వివరాలు వస్తాయి. అక్కడున్న ఆప్షన్ల ద్వారా దర్శనం, వసతిని బుక్ చేసుకోవచ్చు. **మీ సేవా** కేంద్రాల్లో కూడా భక్తులు దర్శనం,వసతి,సేవలను బుక్ చేసుకోవచ్చు. సేవలతో పాటు విరాళాలను కూడా ఆన్‌లైన్ ద్వారానే ఇచ్చే సౌకర్యాన్ని దేవాదాయ శాఖ తీసుకొస్తోంది.

### మానవధర్మచంద్రిక

*యజ్ఞోపవీతంలో గత రెండు సంవత్సరాలుగా ధారావాహికంగా ప్రచురింపబడిన 'మానవధర్మచంద్రిక" పుస్తక రూపంలో అతి త్వరలో వెలువడుతుంది.ముందుగా రిజర్వుచేసుకోండి.*

# వార్తలు

## ఐవైఆర్‌కు బ్రాహ్మణ కార్పొరేషన్ బాధ్యతలు...



సీఎస్‌గా పదవీ వరమణ చేసిన ఐ.వై.ఆర్. కృష్ణారావును బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. **అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ అర్చక, ఇతర ఉద్యోగుల సంక్షేమ నిధి ట్రస్టు చైర్మన్‌గానూ నియమించింది.** ఈ మేరకు దేవాదయ శాఖ ముఖ్య కార్యదర్శి జె.ఎస్.వి ప్రసాద్ జనవరి 29వతేదీన రెండు జీవోలు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఐవైఆర్‌కు నెలసరి అలవెన్సులు, సిబ్బంది సంఖ్యను కూడా ఖరారు చేస్తూ ఉత్త ర్వుల్లో పేర్కొన్నారు. బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయిండంలో సీఎస్ హోదాలో కృష్ణారావు కృషి చేశారు. ఈ నేపధ్యంలో ఆయన్నే కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించింది. **అయితే కృష్ణారావుకు సమాచారహక్కు చట్టం ప్రధానకమిషనర్ పదవిస్తారని ఐఏఎస్ అధికారులు భావించారు.** కానీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడంపై వారు విస్మయం చెందారు. రాష్ట్ర విభజన నాటినుంచి సీఎస్‌గా ఐవైఆర్ కష్టపడి పనిచేయడమేగాక అన్ని శాఖల్ని సమన్వ యంతో ముందుకు తీసుకెళ్లారని, ఆయనకు **రాష్ట్ర సమాచారహక్కు చట్టం ప్రధాన కమిషనర్ పదవి ఇవ్వకపోవడం అన్యాయమని వారు అభిప్రాయపడుతున్నారు.**

## బ్రాహ్మణుల కోసం 'చాణక్య' పథకం

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వచ్చే బ్రాహ్యణుల కోసం ముందుకు వచ్చే బ్రాహ్మణులకోసం **'చాణక్య'** పేరుతో కొత్త పథకాన్ని ఎపి బ్రాహ్మణసంక్షేమ సంస్ధ ప్రారంభిస్తోదని ఈ సంస్థ మేనేజింద్ డైరెక్టర్ వెంకట్ చంగవల్లి తెలిపారు. ఈ మేరకు ఫిబ్రవరి 2వతేది ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ పథకంలో రెండు విభాగాలున్నాయన్నారు.**స్వయం ఉపాధికోసం చాణక్య పథకం**(సిఎస్-ఎస్‌యు) పేరుతో ఒక పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలి పారు. **ఈ పథకం కింద మూడు లక్షల నుండి 10 లక్షల రూపాయల పెట్టుబడి వరకు విలువైన ప్రాజెక్టులకు చేయూత ఇస్తామన్నారు**. ఈ ఫథకం కింద ప్రాజెక్టు వ్యయంలో యాభై శాతం మించకుండా రెండు లక్షల రూపాయలు ఒకే పర్యాయం ఆర్థికసాయం (వన్‌టైం ఫైనాన్షి యల్ అసిస్టెన్స్) చేస్తామన్నారు. అలాగే **మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే వారికోసం చాణిక్య స్కీమ్ ఫర్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్యూనర్స్ పథకాన్ని ప్రారంభిస్తున్నామ న్నారు. ఈపథకం క్రింద రూ.10లక్షల నుండి 5కోట్ల వరకు పెట్టుబడికి సంబంధించిన పరిశ్రమలకు చేయూత ఇస్తామన్నారు. ప్రాజెక్టు మొత్తం ఖర్చులో 20శాతం (రూ.50లక్షలకు మించకుండా) సబ్సిడీగా ఇస్తామని వివరించారు.పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు 2016 మార్చి 10వరకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.** అదనపు సమాచారం కావాలనుకున్న వారు 040-2476 7879 నెంబర్‌కు ఫోన్ చేయాలని వెంకట్ చెంగవల్లి తెలిపారు.

# విద్యా,ఉద్యోగ సమాచారం

## ఏ.పి.పి.యస్.సి గ్రూప్స్‌లో సిలబస్ భారీ మార్పు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ నియామక మండలి నిర్వహించే గ్రూప్ 1,2,4 పాఠ్యాంశాల్లో మార్పులు రానున్నాయి. దీనిపై ఇప్పటికే నిపుణులైన అచార్యుల అధ్వర్యంలో కసరత్తు ప్రారంభమైంది. ప్రస్తుతం 13 జిల్లాలతో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌కు తగినట్లుగా ప్రధానంగా చరిత్రభూగోళశాస్త్రంలో మార్పులు రాబోతున్నాయి. ఇతర పాఠ్యాంశాల్లోనూ మార్పులు తేవాలని ఏపీపీఎస్సీ భావిస్తోంది. అలాగే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా జనరల్ స్టడీస్ ఆంగ్లం గణితం పొలిటికల్ సైన్స్, లైఫ్ సైన్స్‌లోనూ మార్పులు తీసుకురావాలని యోచిస్తున్నామని ఏపీపీఎస్సీ ఛైర్మన్ ప్రొఫెసర్ ఉదయ్ భాస్కర్ తెలిపారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఇంజినీర్లు, ఇతర పోస్టుల భర్తీకి సంబంధించిన రాతపరీక్షల పాఠ్యాంశాల్లోనూ మార్పులు తెస్తామని చెప్పారు. సిలబస్ ఫలనా గ్రూపులో చదివిన వారికే అనుకూలంగా ఉందని కాకుండా అందరికి వర్తించే అంశానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. మార్చిన ప్రతి పాఠ్యాంశాన్ని ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందరికీ అందుబాటులో ఉంచి అర్థం చేసుకోవటానికి అనుకూలంగా తయారు చేస్తామని తెలిపారు. సిలబస్ ప్రక్రియను వీలైనంత త్వరలోనే చేస్తామని నూతన సంవత్సరం ఆరంభంలోనే గ్రూప్-1,2,4 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి త్వరలోనే ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఛైర్మన్ ఉదయ్ భాస్కర్ తెలిపారు.

**తెలంగాణ అటవీ శాఖలో 2007 పోస్టులు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అటవీ శాఖలో పలుఉద్యోగాలు భర్తీకి మార్గం సుగమైంది. అటవీ శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు ఉద్యోగాలు భర్తీ చేపట్టాలని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా 2007 పోస్టుల భర్తీకి సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ) అనుమతి కూడా ఇవ్వడంతో నియామకాలకు సంబందించిన ప్రక్రియ తుది దశకు చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియను అటవీ శాఖమంత్రి జోగురామన్న ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. రాష్ట్ర అటవీ శాఖలో సుమారు 5000 మంది ఉద్యోగులుండగా దాదాపు 2007 పోస్టుల ఖాళీగా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఉద్యోగుల కొరతతో కీలకమైన పనులను పూర్తి చేయలుకపోతున్నామని అటవీ సంపదకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పించలేకపోతున్నామని అధికారులు ఇటీవల ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్ట్ రేంజ్ అఫీసర్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు మొదలైన పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అటవీ శాఖలోని పలు విభాగాలలో గత పదేండ్లలో వందల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయగా వారి స్థానంలో నియామకాలను చేపట్టకపోగా అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పనులు వెళ్ళదీస్తున్నారు.

**ప్రస్తుతం అటవీ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు**

**ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు ................51,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు....................198**

**బీట్ ఆఫీసర్లు..............................574,అసిస్టెంట్,బీట్‌ఆఫీసర్లు.....................1184**

సోర్సింగ్ ఉద్యోగాలే కాకుండా పూర్తిస్థాయిలో అడవుల రక్షణపై ఎక్కువ దృష్టి సారించలేకపోతున్నట్లుఅధికారుల పేర్కొన్నారు. అందెవల్లనే త్వరలో పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం సంబంధిత శాఖకు ఆదేశాలను జారీ చేసినట్లు సమాచారం తెలిసింది. **ఆంధ్రప్రదేశ్‌లో 14,000 కానిస్టేబుల్స్ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్!** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 14000 కానిస్టేబుల్ పోస్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు కొత్త రాష్ట్రం కావడంతో పాటుగా నూతన రాజధానిని నిర్మించబోతుండటంతో భారీ స్థాయిలో పోలీసు పోస్టుల అవసరం అయ్యాయి. ఇందులో భాగంగానే నోటిఫికేషన్ ఇవ్వడానికి కావలసిన వయోకాలపరిమితికి సంబంధించిన ఉత్తర్వులు మరియు దేహ దారుఢ్య పరీక్షలకు సంబంధించి ఉత్తర్వులు వెల్లడైతే వీలైనంత త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని డీజీపీ వెల్లడించారు.



# మహిళల కోసం



**బంగారు వస్తువు తయారు తరుగు ఎంత పోతుంది:**

100గ్రాములకు బిస్కెట్ ను వస్తూవులుగా మలచడంలో నిజానికి ఒక గ్రాము తరుగు రావచ్చు....గాలిలో కలిసి పోతుంది

**మరి 8%నుంచి 12% వరకు తరుగులు ఎందుకు తీసుకుంటారు?**

అనాదిగా వస్తున్న పద్ధతి నిజానికి కూలీలు చాలా తక్కువ వేస్తారు. ఆ నష్టం సొగొట్టుకోవడానికి షాపు రెంట్లు పెట్టుబడులు ఆదాయం వీటిలోనే రాబట్టుకొంటారు.

**22ct91.6 అంటే?** బిస్కెట్ బంగారం 24 క్యారెట్ లు 100% తో వస్తువు తయారుకాదు. బిస్కెట్ వంగదు విరగుతుంది.అందుకోసం ఇందులో 2క్యారెట్లు (84)వెండి. రాగి ఏదొ ఒకటి తప్పనిసరిగా కలపాలి. అప్పుడు ఆర్నమెంట్ బంగారం లేదా 22క్యారెట్స్ 91.6 అందురు.అయితే రాగా అంతకు మించి కలిపివేసినా అందరికీ అర్థం కాదు బంగారంలో మోసం నమ్మకంగా ఇక్కడే జరగవచ్చు.

**KDMబంగారం అంటే? దీనికి తరుగులు ఎందుకు ఎక్కువ:**

kdmలేదా ప్లాటినం బంగారం కంటే ఎక్కువ రేటు వుంటాయి ఇవీ రాగి వెండి లాగే వేరేలోహాలు రాగి వెండికి బదులుగా అదుకులకు మాత్రమే స్వల్పంగా వీటిని వాడాతారు. వీటితో అతికినప్పుడు ఇవి ఆవిరయ్యే కేవలం బంగారం మాత్రమే మిగిలి జాయింట్ అతుక్కుంటుంది. అందువల్ల బంగారు క్వాలిటీ తగ్గదు**kdm**వాడటం వలన షాపు వారికి ఆదాయం తగ్గుతుంది కాబట్టి తరుగులు ఎక్కువ తీస్తారు.

## ఉసిరి చెట్టు వద్ద ప్రార్థన

శ్రీ

ధాత్రీదేవి నమస్తుభ్యం
సర్వపాప క్షయంకరీ
పుత్రాన్ దేహి మహా ప్రాబ్దే
యశోదేహి బలంతమే

ప్రజ్ఞాం మేధాంచ సౌభాగ్యం
విష్ణు భక్తించ శాశ్వతీం
నిరోగం కురుమాం నిత్యం
నిష్పాపం కురు సర్వదా..

*గమనిక:-*

స్త్రీలు ఉసిరిక చెట్టుకు ప్రదక్షిణ చేసేటప్పుడు ఈ పై శ్లోకంతోపాటు 21నామాలు చదివిన మీరు కోరిన కోర్కెలు నెరవేరుతాయి.

### 21 నామములు

*ఓం ధాత్రై నమ:*
*ఓం శాంత్యై నమ:*
*ఓం కాంత్యై నమ:*
*ఓం మేధాయై నమ:*
*ఓం కళ్యాణ్యై నమ:*
*ఓం విష్ణువక్షే నమ:*
*ఓం మహాలక్ష్మ్యై నమ:*
*ఓం ప్రకృత్యై నమ:*
*ఓం ఇందిరాయై నమ:*
*ఓం సౌందర్యై నమ:*
*ఓం రమాయై నమ:*
*ఓం లోకమాత్రై నమ:*
*ఓం అబ్ధితనయాయై నమ:*
*ఓం గాయత్రై నమ:*
*ఓం సావిత్రై నమ:*
*ఓం విశ్వరూపాయై నమ:*
*ఓం స్వరూపాయై నమ:*
*ఓం కమనీయాయై నమ:*
*ఓం అవ్యక్తాయై నమ:*
*ఓం కమరాయై నమ:*
*ఓం జగద్ధాత్రై నమ:*

## కుంకుమ పెట్టుకొనేముందు ప్రతి వారు ఈ క్రింది శ్లోకాన్ని పఠించాలి.

*కుంకుమం శోభనం దివ్యం సర్వదా మంగళప్రదమ్!*
*ధారణేనాస్య శుభదం శాంతిరస్తు సదామమ!!*

**చూపుడు వేలితో కుంకుమ ధరించరాదు."శుభమైనదీ, ఎల్లవేళలా మంగళముల నిచ్చునదీ అయిన ఈ కుంకుమను ధరించుటవల్ల శుభములు ప్రాప్తిస్తాయి. దీనిధారణచే ఎల్ల వేళలా నాకు శాంతి కలుగుగాక!"**

## సాష్టాంగ నమస్కారం అంటే .....?

స+అష్ట+అంగ= సాష్టాంగ.అనగా 8 అంగములతో నమస్కారము చేయడము. అలా నమస్కారము చేసే సమయంలో ఈ శ్లోకం చదవాలి.

***శ్లో: ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా।***
***పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామం సాష్టాంగ ముచ్యతే॥***

అష్టాంగాలు : **ఉరసు అంటే తొడలు, శిరసు అంటే తల, దృష్టిఅనగా కళ్ళు, మనసు అనగా హృదయం, వచసు అనగా నోరు, పద్భ్యాం అనగా పాదములు, కరాభ్యాం అనగా చేతులు, కరాభ్యాం అనగా చెవులు. బోర్లా పడుకుని పై శ్లోకం చదువుకుంటూ నమస్కరించి ఆయా అంగములు నేలకు తగిలించాలి. స్త్రీలు సాష్టాంగ నమస్కారము చేయకూడదు.పంచాంగ నమస్కారమే చేయాలి. వక్షస్తలము, కంటి భాగము నేలకు తగలరాదు.**

స్వామి వివేకానంద సూక్తులు:- ఒక ధ్యేయంతో కృషి చేస్తే నేడు కాకపోతే రేపైనా విజయం తప్పదు.

రెగ్యులర్

## చిన్నారుల పేజి

# పద్మపాద బయన్న కథ

కఠోపనిషత్తులోని కథ :



**జ**గద్గురువులైన ఆది శంకరాచార్యాలవారికి సనందుడనే శిష్యుడుండేవాడు. ఆ సనందుడు మిక్కిలి గురుభక్తి విద్యలపై ఆసక్తి కలవాడు. తన ఏకాగ్రత వినయవిధేయతన వలన కొద్దికాలం లోనే విద్యలు నేర్చి శంకరభగవత్పాదులకు ప్రియ శిష్యుడైనాడు పద్మపాదుడు. **"ఏ కారణంగా సనందుడు గురువుగారికింత ప్రియుడైనాడో"** అని చర్చించకుంటున్న తన శిష్యులను విన్నారు శంకరులు. వారికి సనందుని అపారమైన గురుభక్తిని చూపాలని నిశ్చయించుకున్నారు.

ఒకసారి ఆదిశంకరులు తమ శిష్యసమేతముగా గంగాతీరమునకు వెళ్ళినప్పుడు ఆవలి గట్టునున్న సనందుని చూచి **"నాయన! సనందా శీఘ్రముగా ఇటు రా!"** అని పిలిచినారు. గురు ఆజ్ఞయే తప్ప, ఇతరము గూర్చి ఆలోచించని సనందుని వెంటనే కళ్ళుమూసుకుని అనన్యమైన గురుభక్తితో ఇవతలి గట్టుకి నీటి మీద నడచి వచ్చాడు! అప్పుడు సనందుడు నీటిలో మునిగిపోకుండా అతని పాదాలక్రింద పద్మాలను మొలిపించింది గంగాభవాని.ఆ ఆశ్చర్యకరమైన సంఘటన చూచి ముగ్ధులైన శిష్యులు సనందుని గురుభక్తి తెలుసుకున్నారు. అప్పటి నుంచి **సనందుడు పద్మపాదుడనే పేరుతో** ప్రసిద్ధుడైనాడు.

చోళదేశంలో పుట్టిన పద్మపాదుడు బాల్యము నుంచి అఖండ నృసింహభక్తుడు. స్వామి సాక్షాత్కారము కోసం పవిత్రమైన అహోబిల అడవులలో ఎన్నో ఏండ్లు తీవ్ర తపస్సు చేసినాడు. కాని నరహరి కరుణించలేదు. శిష్యుని భక్తి పరిపక్వమైనదని గ్రహించిన ఆది శంకరులు ఒకనాడు పద్మపాదుని పిలిచి దగ్గరలో ఉన్న చెంచుగూడెం లోని కొండగుహలో నృసింహస్వామికై తపస్సు చేయమని ఆజ్ఞాపించాడు. గురు ఆజ్ఞపై పద్మపాదుడు కొండగుహ చేరి ఘోర తపస్సు ప్రారంభించాడు.

తాపసి వచ్చాడని తెలియగానే పరుగు పరుగున సాధుసేవ చేద్దామని వచ్చాడు. చెంచుగూడెం దొర బయన్న. **స్వామీ! నేను బయన్నను ఈ నేల ఏలికను. దేనికోసం నీవు ఇక్కడికి వచ్చావు దొర** ? అని అడిగాడు. **"సింహం ముఖముతో మనిషి శరీరంతో ఉండే దేవుని వెదుకుతున్నా"** అన్నాడు పద్మనాభుడు. అడవినంతా ఎఱిగిన ఆ బయన్న తానెన్నడూ అట్టి వింత జంతువును చూడలేదన్నాడు. బయన్న మూఢభక్తుడు. **ఉంది** అని రూఢిగా చెప్పిన పద్మపాదుని మాటలువిని **"స్వామి" ఆ మృగము నిజంగా ఉంటే కట్టేసి తెస్తా లేకుంటే ప్రాణాలు వదిలేస్తా"** అని ఆ నరసింహమును వెనుక బయలుదేరాడు బయన్న!

పద్మపాదుడు వర్ణించిన నృసింహస్వామి అద్భుత రూపాన్ని మనస్సులో ముద్రించుకున్నాడు బయన్న. ఏకాగ్రచిత్తంతో నిద్రాహారాలు మాని అడవంతా తిరిగాడు బయన్న. ఎంత శ్రమించిన అణువణువూ పరీక్షగా చూచినా ఎక్కగా కనబడలేదు స్వామి. " **నీవు కనిపించని ప్రాణమెందులకు?"** అని బయన్న ప్రాణత్యాగం చేయబోయాడు. బయన్న నిస్వార్ధ నిష్కల్మష మూఢభక్తికి మెచ్చి నృసింహుడు ప్రత్యక్షమయ్యాడు. వెంటనే స్వామిని తీగలతో కట్టేసి పద్మపాదుని ముందర నిలబెట్టాడు బయన్న! కళ్ళముందరే బయన్నకు కనబడుతున్న నృసింహుడు పద్మపాదునకు కనబడలేదు. **"స్వామీ! ఏమి నా పాపము?"** అని ఆక్రోశించాడు పద్మపాదుడు. **"నాయనా! పద్మపాదా! కోటి సంవత్సరములు నా రూపాన్ని ధ్యానం చేసినా అలవడని ఏకాగ్రత భక్తి ఈ బయన్న ఒక్కరోజులో సాధించాడు. ఈ సత్పురుషుని సాంగత్యం వలనే నీకు నా మాటలు వినబడుతున్నాయి. నీవు విచారించకు. నీ అఖండ గురుభక్తికి మెచ్చాను. అవసరమైనప్పుడు నేనే నీకు దర్శనమిచ్చి నిన్ను కాపాడెదను"** అని ఆశీర్వదించి అదృశ్యమయ్యాడు స్వామి.

**పిల్లలూ! ఈ కథలోని నీతులను మరొక్కమారు చూద్దాం!**

**1.**పద్మపాదుని గురుభక్తి అనన్యము. గురుకృప లేని ఏ విద్యా రాణించదు.ఇహపరసాధనానికి దిక్కయిన గురుదేవుని అత్యాధరుతో పూజించాలి.


**2.**ఏకాగ్రత నిశ్చల భక్తి యొక్క గొప్పతనము మనకీ కథలో బయన్న ద్వారా తెలిసినది.నిద్రాహారాలు మాని ఏకాత్ర చిత్తముతో స్వామిని వెదకిన బయ్యన్నను కరుణించాడు నృసింహుడు.

# హిందువుల్లో అంతమంది దేవుళ్ళు ఎందుకని కొందరి వాదం.

ఒకసారి ఒక ఆంగ్లేయుడు సత్యశోధన కోసం అనేక మత గ్రంథాలు శోధించాడు **ఆయన స్వతహాగా క్రిస్టియన్. అన్ని మతాలు వెదికి చివరకి హిందూ సనాతనధర్మంలో ఉన్న రామాయణ, భారత, భాగవత, పురాణాలు, వేదాలు ఉపనిషత్తులు చదివాడు. ఎన్నోఏళ్ల నుండి తాను చేస్తున్న సత్యాన్వేషణ హిందూ సనాతన ధర్మం వలన లభించింది అని అన్నాడు.** తరువాత మనం పైన వేసిన ప్రశ్నకి అయన ఇలా సమాధానం చెప్పాడు. –

తల్లి తన బిడ్డకి ఆకలి వేసినప్పుడు చేతిలో గరిటె పట్టుకుని అన్నపూర్ణాదేవిలా మారుతుంది. అమ్మా! ఈ లెక్క నాకు అర్థం కాలేదు అంటే పుస్తకం తీసుకొని ఇలా చెయ్యమని సరస్వతి అవుతుంది. అమ్మా! ఖర్చులకి డబ్బులు కావాలంటే తన చేతితో డబ్బు ఇచ్చి లక్ష్మీదేవిలా మారుతుంది. ఏదైనా తప్పు చేస్తే దండించి ఆదిపరాశక్తిలా మారిపోతుంది. ఇలా ఎదురుగా ఉన్న తల్లి వివిధ సందర్భాలలో వివిధ రకాలైన అవతారాలు ధరిస్తుంటే, తనను సృష్టి చేసిన దేవుడు తన పిల్లల కోసం ఎన్ని అవతారలైనా ధరిస్తాడు. అందుకే హిందూమతంలో ఇంతమంది దేవుళ్ళు, దేవతలు ఉన్నారు అన్నాడు. అలానే కాకుండా హిందూధర్మంలో ఉండి ఏమి లేదు అనుకునేవారు కూడా సరిగ్గా ఆరాధిస్తే ఆ ఫలితం తెలుస్తుంది. ఎలాగంటే . . .మంచు చూడడానికి మనకి ఒకేలా కనిపిస్తుంది. కాని ఆ మంచులో నివసించేవారు చేప్పేమాట **"మంచులో 47 రకాలు ఉన్నాయి".** అంటారు. దూరంగా ఉండే మనకి ఒకటే. కాని దగ్గరకి వెళ్లి పరిశీలించిన వారికే తెలుస్తుంది. ఇటు తన వారికి సందేశం ఇచ్చాడు. మరో ప్రక్క అశ్రద్ధ చేస్తున్న మనకీ సందేశం ఇచ్చాడు.విలువలు తెలుసుకోకపోతే కూలబడేది. దీనిని మన భగవత్ బంధువులందరికీ పంపండి.

## షట్ చక్రాలు అంటే ఏమిటి?




షట్ చక్రాలు అనే మాటను వినడమే తప్ప చాలామందికి అవేమిటో తెలియకపోవచ్చు. బాగా యోగ సాధన చేసినవారికి మాత్రమే అవేమిటో తెలుస్తాయి. మానవ శరీరానికి సంబంధించినవే ఈ షట్ చక్రాలు. ఆ చక్రాల పేర్లేమిటో, మన శరీరంలో అని ఎక్కడ ఉంటాయో తెలుసుకుందాం. అవి **1.** మూలాధారం-భూలోకం-పృధ్విభూతస్థానం. **2.** స్వాదిస్థానం-భువర్లోకం- జలభూత స్థానం **3.** మణిపూరకం-సువర్లోకం-అగ్నిభూత స్థానం. **4.** అనాహతం-మహ్లోకం- వాయుభూతస్థానం, **5.** విశుద్ధం- జనలోకం-ఆకాశభూతస్థానం. **6.** ఆజ్ఞాచక్రం- తపోలోకం-జీవాత్మస్థానం **7.** సహస్రారం-సత్యలోకం- పరమాత్మ స్థానం.

***మూలాధారం:*** మలరంధ్రానికి 2 అంగుళాల పైభాగంలో ఉంటుంది. దీని రంగు ఎర్రగా రక్తవర్ణంలో ఉంటుంది. 4రేకులు కల తామరపువ్వు ఆకారంలో ఉంటుంది. ఈ చక్రానికి అధిపతి గణపతి, వాహనం ఏనుగు.

***స్వాధిష్టానం:*** ఇది జననేంద్రియం వెనుకభాగాన, వెన్నుముకలోఉంటుంది. అధినేత బ్రహ్మ. తత్వం జలం, సింధూర వర్ణంలో ఉంటుంది. 6రేకుల పద్మాకారంలో ఉంటుంది. వాహనం మకరం.

***మణిపూరకం:*** బొడ్డుకు మూలంలో వెన్నుపాములో ఉంటుంది. అధిపతి విష్ణువు. 10 రేకుల పద్మాకారంలో బంగారు రంగులో ఉంటుంది. వాహనం కప్ప.

***అనాహత చక్రం.:*** హృదయం వెనుక వెన్నుముకలో ఉంటుంది. అధినేత రుద్రుడు. 12 రేకుల తామరపువ్వులా నీలం రంగులో ఉంటుంది. తత్వం వాయువు. వాహనం లేడి.

***విశుద్ధ చక్రం:*** కంఠంలోని ముడిలో ఉంటుంది. అధిపతి జీవుడు. నలుపురంగులో ఉంటుంది. తత్వం ఆకాశం, వాహనం ఏనుగు.

***ఆజ్ఞాచక్రం:*** రెండు కనుబొమ్మల మధ్యలో భ్రుకుటి స్థానంలో ఉంటుంది. అధిపతి ఈశ్వరుడు. రెండు దళాలుగల పద్మం ఆకారంలో, తెలుపు రంగులో ఉంటుంది.

***సహస్రారం:*** కపాలం పైభాగంలో, మనం మూడు అని పిలిచే చోట ఉంటుంది. దీనినే బ్రహ్మ రంధ్రం అంటారు. అధిపతి పరమేశ్వరుడు. వేయిరేకుల పద్మం ఆకృతిలో ఉంటుంది. సుషుమ్నా నాడి పై కొన మీద ఈ చక్రం ఉంటుంది. దీనికి ఫలం ముక్తి.

**ఆరోగ్య యజ్ఞం**

# కూల్ వాటర్ ఎందుకు త్రాగకూడదు?

**మ**న కడుపులో ఎప్పుడూ..........(జఠరాగ్ని) మన శరీర ఉష్ణోగ్రత కంటే, కాస్త ఎక్కువగా వేడి వుంటుంది.....వుండాలి కూడా, ఆ వేడి మీదనే, మనం తిన్న ఆహారం జీర్ణమవుతుంది.(తిరిగి వండబడుతుంది) జీర్ణక్రియ సజావుగా సాగాలంటే, మినిమం టెంపరేచర్ పొట్టలో వుండాలి.

చల్లని నీరు త్రాగగానే , జఠరాగ్ని పొట్ట చల్లారిపోతుంది.చల్లారిన ప్రేగులు, కణాలు, నాడులు ........తిరిగి వేడెక్కడానికి కొంత టైమ్ తీసుకుంటాయి. ఈ సమయం ఉదా: 15 నిమిషాలు పట్టిందనుకోండి,ఈ 15ని॥లు పొట్టలో ప్రేగులు స్తబ్దుగా వుండి పోతాయి. లేదా స్లో అయిపోతాయి. తిన్న ఆహారం అరగడం లేటయ్యే కొద్దీ .....గ్యాస్.... పొట్టలో తయారవుతాయి. **ఇంకో విషయం ఏంటంటే?** గోరు వెచ్చని నీరు త్రాగడం వల్ల పొట్టలో కొవ్వులు త్వరగా కరుగుతాయి. చల్లని నీటి వల్ల కొవ్వులు గడ్డకట్టి జీర్ణమయ్యేందుకు లేటవుతాయి. భోజనం వెంటనే నీరు త్రాగవద్దు. రెండుగంటల గ్యాప్ వుండాలి.త్రాగాలనిపిస్తే గోరువెచ్చని నీరు త్రాగండి.చలికాలం బిందెలో నీరు కూడా త్రాగవద్దు.అతి వేడివి త్రాగినా, లివర్‌కు ....ప్రేగులకూ నష్టమే.

# ఒకే ఒక చిట్కా బరువు తగ్గిపోవచ్చు!

ఈమధ్య కాలంలో చాలా మందిని పట్టి వేధిస్తున్న సమస్య అధిక బరువు. ఇందుకు చాలామంది, చాలవిధాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. చేయాలని ఉన్నా కూడా, సమయాభావం వల్లనో, బద్ధకం వల్లనో వారి ప్రయత్నాలను ఏరోజుకి ఆ రోజు వాయిదావేసుకుంటూ వస్తుంటారు. అలాంటి బద్ధకస్తులకు కూడా ఇంటిదగ్గరే ఉండి బరువు తగ్గే సలహాలు ఇస్తున్నారు ఆయుర్వేద నిపుణులు. వారు సూచిస్తున్న పరిష్కారం ఏమిటంటే **'తమలపాకు'.** ప్రతి రోజు మన డైట్‌లో తమలపాకు భాగం చెయ్యడం వలన బరువు తగ్గించ వచ్చునట. తమలపాకు మన జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచి మన శరీరంలోని కొవ్వును తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. **"లేత మరియు ఆకుపచ్చ రంగులో ఉన్న తమలపాకులో 5-6 మిరియాల గింజలు వేసి, తమలపాకును మడిచి తినాలని,అలా ఒక నెలరోజులు చేస్తే చాలవరకు బరువు తగ్గిపోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. "ఇలా ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో తమలపాకును తినడం వలన, మిరియాలతో ఉండే ఫ్యాతో న్యూట్రి ఎంట్స్ పెప్పరిన్ కొవ్వుతో రసాయనిక చర్య జరిగి, కొవ్వు విచ్ఛిన్నం జరుగుతుందని చెబుతున్నారు. అంతే కాకుండా తమలపాకు కడుపు ఉబ్బరం వ్యాధిని, గ్యాస్ట్రిక్ ఆమ్లాల వలన వచ్చే చెడు ప్రభావాలను కూడా నిరోధిస్తుందని సలహా ఇస్తున్నారు.**

## షుగర్ వ్యాధిని తరిమి కొట్టే సంచలన ఔషధం మధుధ్వంషి కషాయం

-100శాతం ఫలితాలు ఇస్తున్న ఆయుర్వేదిక్ మందు - డాక్టర్ లక్ష్మణ్ స్వామి

మానవుని దేహంలో అతి భయంకరమైన షుగర్ వ్యాధిని తరిమికొట్టదానికి వంద శాతం ఫలితాలు ఇస్తున్న సరికొత్త సంచలన ఔషధం అని లక్ష్మణ్ స్వామి తెలిపారు. కరీంనగర్ జిల్లా జగిత్యాలలో నివాసం ఉంటున్న లక్ష్మణ్ స్వామి అనే వైద్యుడు మాట్లాడుతూ మధుమేహ వ్యాధి(చెక్కర వ్యాధి) ఉన్న వ్యక్తులు బ్లడ్ రిపోర్టు ఆధారంగా ఆయుర్వేదక మందు ఔషధాన్ని పద్దతి ప్రకారం తీసుకోవాలని వివరించారు. ఔషధం స్వీకరించిన సంబంధిత వ్యక్తులలో షుగర్ వ్యాధి వంద శాతం తగ్గినట్లు సాక్ష్యాధారాలు ఉన్నాయని స్పష్టం చేసారు. ముఖ్యంగా షుగర్ వ్యాధిపై భయం, చింత, మానసిక వేదన ఇకపై ఉండదని ధీమా వ్యక్తం చేసారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని కరీంనగర్,ఆదిలబాద్, మంచిర్యాల, మెదక్ జిల్లాల ప్రాంతాలకు చెందిప షుగర్ వ్యాధి గ్రస్తులు ఔషధం వాడినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ కషాయం సికింద్రబాద్, నిజమాబాద్, జగిత్యాలలో లభిస్తుందని చెప్పారు. పిల్లలకు వచ్చే, టైప్-1లో సైతం అద్భుతమైన ఫలితాలు పొందిన వ్యక్తులు ఫేస్‌బుక్‌లో సైతం షుగర్ వ్యాధిని ఔషధం ఉందని షేర్ చేసి వందల సంఖ్యలో ప్రచారం చేస్తున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9908289830 అనే నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

**యజ్ఞోపవీతం జీవితచందా రూ. 2,000/- చెల్లించి,బ్రాహ్మణ ఔన్నత్యానికి కృషిచేయండి!**
**యజ్ఞోపవీతం పత్రిక ప్రతి బ్రాహ్మణునిఅభ్యున్నతికి వేదిక!**
**వివరాలకు: 9966250595.**



# ఫిబ్రవరి నెల రాశి ఫలాలు

పంచాంగకర్త :
శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,
సెల్ : 9848520336.

**మేషం :**



మంచి మంచి ప్రణాళికలు చేస్తారు. అంతట గౌరవ మర్యాదలు పొందాలి అనే ధోరణితో ఎక్కువ. శ్రమ చేస్తారు. జీవన శైలి బాగుంటుంది. అయితే ప్రతిపనిలోను అడ్డంకులు ఉంటాయి. మీకు కొన్ని శుభపరిణామములు, మరికొన్ని చికాకు ఘటనలతో కాలక్షేపం చేయు స్థితి ఏర్పడుతుంది. కుటుంబం ఉద్యోగం, వ్యాపారం, ఋణం అన్ని విషయములు బాగానే సాగును. విద్యార్థులకు మంచి ఫలితాలుంటాయి. ఆర్థిక విషయాలయందు అంతా బాగానే ఉంటుంది. సుఖ జీవనం చేస్తారు. వెసులుబాటు బాగుంటుంది. ఆరోగ్యం విషయంలో విచిత్ర సంఘటనలు వుంటాయి. గురు, శుక్ర బలం బాగున్నా, దేహ బాధ తప్పదు.

**వృషభం:**




అతి శ్రమ,చికాకులు ఎక్కువగా పొందుతారు. శని కుజ సంచారంలో మిశ్రమ ఫలితాలు ఉంటాయి. చివరి వారంలో పనులు అసలు పూర్తి కాజాలవు. ఓర్పు ఎక్కువ ఉంటుంది. ఏ పని అయినా ఒకటికి రెండుసార్లు చేయవలసినదే. అంతేకాకుండా మీరు అనవసర విషయాలయందు కూడా జోక్యం చేసుకొని సమస్యలు తెచ్చుకుంటారు. అద్భుతమయిన ఫలితాలు మీకు వస్తాయి. విద్యార్థులకు కాలము అనుకూలము. ఆర్థిక విషయముల యందు యిబ్బంది ఉండదు. అయితే చిన్న చిన్న చికాకులు తరచుగా వస్తుంటాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. చివరి వారం యిబ్బందికరం అవుతుంది.

**మిధునం:**



సర్వత్రా విజయంగానే నడుచును. అయితే కొత్త ప్రయోగాల జోలికి వెళ్ళకుండా ఉంటే మంచిది. రాహువు తృతీయంలో సంచారం ప్రారంభించి అనుకూలిస్తారు. మీకు రాబోవు కాలంలో కూడా చాలా మంచి ధైర్యం ప్రదర్శించి అనుకూల ఫలితాలు అందుకునే అవకాశం వస్తుంది. ఉద్యోగ వ్యాపార, ఋణ, కుటుంబ విషయముల యందు శుభపరిణామములే. విద్యార్థులకు కాలము అనుకూలము. ఆరోగ్య విషయంలో బహు శ్రద్ధ జాగ్రత్తలు తీసుకోండి. పెద్దగా యిబ్బందులు ఉండవు.

**కర్కాటకం:**




మంచి ఫలితాలు పొందే ప్రయత్నంలో అనేక అవరోధములు వస్తాయి. ఈ నెలలో రాహువు, సంచారం సరిగా లేని దృష్ట్యా కొంచెం ఎక్కువ జాగ్రత్తలు తీసుకోండి. రాహు శాంతి చేయించండి. అంతేకాకుండా, కొన్ని సందర్భాలలో చికాకులు, కొన్ని సందర్భాలలో అద్భుత లాభాలు వచ్చే కాలము. మీయొక్క కుటుంబ, వృత్తి జీవనం, ఈనెల అంతా బాగానే నడుచును. విద్యార్థులకు శుభకాలమే. ఆరోగ్య విషయంలో అంతా శుభప్రదంగానే ఉంటుంది. పెద్దగా య్బిందులు 21 వరకు రావు.

**సింహం :**



రాహు శాంతి చేయించండి. రాహువు జన్మంలో సంచారం ప్రారంభించి మానసిక సమస్యలు ఎన్నో తెచ్చే అవకాశం ఉన్నది. అందువలన శాంతి చేయించండి. యిక ఈ నెల 15 వరకు మొండి ధైర్యంతో కార్యములు సాధించుకుంటారు. శ్రమ ఎక్కువ అయినా ఫలితం బాగుంటుంది. 15వ తేదీ తరువాత కేవలం శ్రమ మాత్రమే ఉండే అవకాశం ఉన్నది. 15 తరువాత ఏ కొత్త విషయములు పరిధిలోకి తీసుకోవద్దు. విద్యార్థులకు అంతా క్షేమము, లాభం, ఆర్థిక విషయ ముల యందు ఆదాయం, వ్యయం రెండూ కూడా యిబ్బందికరం లేకుండా ఉంటాయి. ఆరోగ్య విషయంలో చిన్న చిన్న చికాకుల తప్పని సరిగా వస్తాయి. జాగ్రత్తలు తీసుకోవాలి.

మిగతా ప్రక్క పేజీలో . . .

| | |
|---|---|
| **కన్య :**  | రాహు శాంతి చేయించండి. రాహువు వ్యయంలో సంచారం ప్రారంభించి చికాకులు పెంచుతారు. నేత్ర బాధలు పెరుగుతాయి. అందువలన బహు జాగ్రత్తలు అవసరం. మానసికంగా ఏదో తెలియని భయము, ఆందోళన వంటివి ఎక్కువ అవుతాయి. అయితే ఈ నెల అన్ని వ్యవహారములు కూడా సరిగా సాగక పోవడం వంటి ఫలితాలు ఉంటాయి. 15వ తేదీ తరువాత కాలం కొంత వరకు అనుకూలం, తెలివి బాగుంటుంది. విద్యార్థులకు గురు, శుక్ర బలం అనుకూలం. ఆర్థిక విషయములయందు ఆదాయము తక్కువ, వ్యయం ఎక్కువ ఉన్ననూ సంతోషంగా గడుపుతారు. ఆరోగ్య విషయంలో బహు శ్రద్ధ, జాగ్రత్తలు పాటించి యిబ్బందులు లేని జీవనం గడుపుతారు. |
| **తుల :**  | క్రమక్రమంగా పనులు వేగం చేయిస్తారు. కొత్త పనులు చేయవద్దు. వ్యయ రాహు దోషంకూడా పోయిన కారణంగా పనులు చాలా పెద్ద స్థాయిలో సానుకూలం అవుతాయి. మానసిక ధైర్యం చాలా గొప్పవరము. యీ నెల అంతా ఉద్యోగ, వ్యాపార విషయముల యందు మంచి ఫలితాలు అందుతాయి. విద్యార్థులకు కాలం అనుకూలమే. ఆర్థిక విషయాలయందు ఆదాయం లాభదాయకము. ఖర్చులు అదుపులో ఉండవు. ఒత్తిడి పడతారు. ఆరోగ్య విషయాలలో మంచి ఫలితాలు అందుతాయి. గురు శుక్ర బలం అనుకూలం ఎక్కువ. |
| **వృశ్చికం:**  | మంచి జీవన ప్రాణాళికలకు ఎన్నో అవరోధములు ఉంటాయి. రాహు సంచారం దశమంలో మంచిదే. ఈ నెల కుజ సంచారం బాగా లేదు. కానీ స్థాన చలన ప్రయత్నాలు బాగా సాగుతాయి. ఉద్యోగ,వ్యాపార విషయాలలో నష్టం ఉండదు కానీ, పనులు వేగం తక్కువ. కుటుంబ విషయంలో మీకు మంచి ఫలితములు అందుతాయి. కానీ అన్ని రకములయిన పనులకు చిన్న చికాకులు ఉంటాయి. విధ్యార్థులకు మంచి శ్రమయుక్తము. ఆర్థిక విషయము లయందు చిన్న చిన్న జాగ్రత్తలు పాటించాలి. అందరితోనూ ఆర్థిక చికాకులు రాగలవు. ఆరోగ్య విషయాలలో అంతా కూడా సానుకూల స్థితియే. అయితే ఎలర్జీల విషయంలో జాగ్రత్త అవసరం. |
| **ధనుస్సు :**  | 20వ తేదీ నుండి ఆరోగ్య చికాకులు పెరుగుతాయి, ప్రశాంతత తక్కువ. నిర్దిష్టంగా ప్రణాళికలు చేసినా వాటిని అమలు చేయుటలో సమస్యలు ఎదురు అవుతాయి. తెలివి బాగా అమలు చేస్తారు కానీ ఫలితాలు పొందడంలో మాత్రం అడ్డకులు ఎక్కువ. మీకు ఉద్యోగ ,వ్యాపారం విషయంలో 20వ తేదీ తరువాత బాగా చికాకులు ఉం టాయి. సంతోషం 20వతేదీ వరకు బాగున్నా 20 నుండి చిన్న చిన్న చికాకులు ఉంటాయి. విద్యార్థులకు కాలము అనుకూలం. ఆర్థిక విషయములయందు గురు శుక్ర సంచారం బాగా ఉంది కదా! అందువలన యిబ్బందులు అధిగమిస్తారు. ఆరోగ్య విషయంలో వ్యయ శని కుజులు 20 నుండి ప్రశాంతత పాడు చేస్తారు. అందుచేత జాగ్రత్తలు పాటించండి. |
| **మకరం :**  | చాలా పనులు సంపూర్తి చేసుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారం చాలా బాగుంటుంఇ, ఉద్యోగంలో పనులు వేగం సాగినా, ఫలాతాలు అనుకూలంగా సాగవు. కొత్త ప్రయోగాలు చేయరాదు. దూరప్రాంతములు ప్రయాణం ఆపివేయండి. కలహాలు, ధనవ్యయం ఈ రెంటికి దూరంగా ఉండండి. విద్యా వ్యాసంగం అవరోధములుంటాయి. ఆర్థిక విషయములయందు ఆదాయం,వ్యయం మీద మీ పట్టు పోతుంది. అది యిబ్బందికరం అవుతుంది. ఆరోగ్య విషయంలో చిన్న చిన్న చికాకులు తప్ప మిగిలిన విషయాలు అంతా శుభప్రదమే. |
| **కుంభం :**  | మితిమీరిన ఖర్చులు, అవగాహన లేని పనులు ఈ నెల యిబ్బందులు పెంచును. అంతేకాక చిన్న చిన్న గాయబాధలు కూడా పెరుగుతాయి. ఉద్యోగ ఒత్తిడి ఎక్కువ. రాహు శాంతి చేయించండి. సప్తమ రాహువు వ్యర్థముగా రాకపోకలు చేయించడం మరియు కాళ్ళు చేతులకు యిబ్బంది చేయగలుగుతాడు. ఈనెల అకాలంలో రోజూ వారీ కార్యక్రమములు యిబ్బందికరంగా సాగుతాయి. విద్యార్థులకు చికాకులు ఉంటాయి. ఆర్థిక విషయములయందు ఆదాయం, వ్యయం రెండు విషయాల యందు నేర్పు ప్రదర్శిస్తారు. ఆరోగ్య విషయంలో పత్యేక యిబ్బందులు ఉండవు కానీ బహు జాగ్రత్తలు తీసుకోవాలి. |
| **మీనం :**  | సమస్యలు రావడం సరిచేసుకోవడం వంటి మిశ్రమ ఫలితాలతో కాలక్షేపం అవుతుంది. 15వ తేదీ తర్వాత రవి అనుకూలం తక్కువ. వృత్తి ఒత్తిడి బహు ఎక్కువ. ప్రయాణ చికాకులు అధికారులతో కలహములు వంటివి రాగలవు. అందువలన బహు జాగ్రత్తలు వృత్తి పరంగా తీసుకోవాలి.12వ తేదీ తరువాత మీ యొక్క కుటుంబ విషయంగా మంచి ఫలితాలు తక్కువగా ఉంటాయి. విద్యార్థులకు యిబ్బందులు ఉండవు. ఆర్థిక విషయాలయందు ఆదాయం తక్కువ అయినా వ్యయం మాత్రం నియంత్రించగలరు. ఆరోగ్య విషయములో మంచి ఫలితాలు ఉంటాయి. యిబ్బందులు ఉండవు. |

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు :

**1.** ఆరువేల నియోగులు,అందుగులపాటి రమేష్,7-8-1986,రాత్రి: 9..55, శ్రీవత్సస,చిత్త-4వ పాదం,యం.బి.ఏ.,5.10",సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,యాష్ టోక్నాలసి,హైదరాబాద్,నెలకు:రూ. 60వేలు,చిరునామా:ఏ.సుబ్బారావు, శివపురం, పోస్ట్, వినుకొండ మండలం,గుంటూరుజిల్లా-522647.సెల్:9441639768,9985860694.

# యజ్ఞోపవీతం వారు

**పురోహితులు,అర్చకులు మరియు క్యాటరింగ్ చేసే వరులు/వధువుల వివరాలు ప్రక్కపేజీలోని కూపన్ కట్‌చేసి 29-2-2016లోగా పంపితే ఉచితంగా ఫోటోతో ప్రచురిస్తాం! ఈసదవకాశాన్ని వినియోగించుకోగలరు.**

**ఇంటర్‌నెట్‌లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు**

యజ్ఞోపవీతం ఇన్‌నెట్‌లో "యజ్ఞోపవీతంవివాహబంధం"లో మీ అబ్బాయి/అమ్మాయి ఫోటోతో వివరాల రిజిస్ట్రేషన్‌కు రూ.1050/-మాత్రమే.3నెలలు ఇంటర్‌నెట్‌లోను,ఫోటోతో 3నెలలు పత్రికలోను ప్రచురించి,
3నెలలు పత్రిక పంపబడును.
సెల్:9966250595

కుజదోషం ఉన్నవారు ప్రతినిత్యం కాత్యాయిని దేవి ముందు కొబ్బరినూనెతో దీపారాధన చేస్తే వారికి త్వరగా వివాహం జరుగుతుంది.

**కొద్ది కాపీలే ఉన్నాయి!**

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-3**


500మంది అమ్మాయిలు+ 300 అబ్బాయిల వివరాల జాబితా
వెల రూ.200/-యం.ఓ చేసిన కొరియర్‌లో పంపుతాము.

**వివరాలకు:**
యజ్ఞోపవీతం,శివాలయం వీధి,
మార్కాపురం-523316,ప్రకాశంజిల్లాను
సంప్రదించండి!

## బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రము

**మీ చిన్నారుల ఫోటో పూర్తి వివరాలతో సంప్రదించండి -**





**వార్ని గృహస్థులను చేయండి !**
**తనువు-మనసులను కలిపి ఒకటిగా చేసే**
**"వివాహ కళ్యాణ బంధమ్"**
**శర్మ పింగళి**
**E.mail: vivahakalyanabandam@gmail.com**
**Cell:7569142968.**

**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ ఉచిత వివాహ సమాచార కేంద్రం -హైదరాబాద్



శ్రీఎ. సుదర్శనరావు, బి-17,యఫ్:2,కేంద్రీయవిహార్,మియాపూర్,హైదరాబాద్-500049.
ఫోన్: 040-23046192,సెల్:9963203924.

## వధువులు:

**1.** వై.ములికినాడు,గౌతమస,బి.కౌముది,16-9-1987,రాత్రి 2.10, కర్నూలు,ఆరుద్ర-3,5.3",యం.బి.బి.యస్,**కా.వి:**మెడికో పని చేయుచున్నవారు,యం.డి/యనస్తేషియా,**కాంటాక్టు:** తండ్రి: రాఘవశర్మ, కర్నూలు,సెల్:9490552488,8008959269.

**2.** ఆరువేల నియోగులు,వల్లూరి లక్ష్మీభార్గవి,16-1-1990,ఉదయం: 11.12ని॥లకు,,కాకినాడ, 5.4",బి.ఫార్మశి,కావి: సాఫ్ట్‌వేర్/మెడికో, శాఖ,ఉపశాఖలు,**కాంటాక్టు:**తండ్రి:రామచంద్రన్,కాకినాడ, సెల్: 8790726672,9063358322.

**3.** బాదనారాయణ,ములికినాడు,వైదీకి,హైమభార్గవి,2-3-90, రాత్రి.3.30,అనంతపురం,భరణి-2, 5.2", బి.టెక్, (సి,యస్.సి), హైదరా బాద్‌లో ఉద్యోగం,నెలకు.25వేలు,**కా.వి:**సాప్టువేరు,బి.టెక్,ఉద్యోగి,శాఖ/ఉపశాఖలు,**కాంటాక్టు:**తల్లి శ్రీదేవి,హైదరాబాద్,సెల్: 0988587935.

**4.** శ్రీవత్సస, గోల్కొండ వ్యాపారులు, డాక్టర్.పునుగుపాటి సుమ, తెలుపు,14-4-1989,ఉద॥9.05,విశాఖపట్నం, పుష్యమి-4,బి.డి.యస్, 5.4, బెంగుళూరులో హెల్త్‌కేర్ హాస్పటల్‌లోఉద్యోగం, నెలకు. రూ.30 వేలు, **కా.వి.:**శాఖ,ఉప శాఖలు,డాక్టరు/ ఇంజనీరు/ గవర్నమెంటు/ బ్యాంకు ఉద్యోగం,**కాంటాక్ట్:** తండ్రి:పి.నాగేశ్వరరావు, విశాఖపట్నం,సెల్:89125 40100.

**5.** కాశ్యపస,నందవరీక(ని),సుంకేసుల అనూష,3-10-1989, స్వాతి-4వ పాదం,5.0",యం.టెక్,**కా.వి:**శాఖ/ ఉపశాఖ/,పి.జి. ఇంజనీరు,**కాంటాక్టు:** యస్.రాము,మహబూబ్‌నగర్,ఫోన్: 08542 247527,సెల్:9491307175,9440636965.

**6.** కౌండిణ్యస,ఆరువేల నియోగులు,నడింపల్లిపావని,12-12-1984,పుష్యమి,ఉదయం.గం॥11.10ని॥లకు,రేపల్లె,5.7",బి.టెక్,కాలేజి లెక్చరర్,గుంటూరు,**కా.వి:** అదేశాఖ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బి.టెక్/ యం.టెక్,గవర్నమెంటు ఉద్యోగం,**కాంటాక్టు:** సాంబశివ రావు,గుంటూరు,సెల్:0863-2245402,

## వరులు:

**1.** కౌండిన్యస,వైదీకి,శిష్టలాశ్రీమన్నారయణమూర్తి,6-1-1962,తెనాలి,5.6", ఎరుపు,కాట్రింగ్,హైదరాబాద్,నెలకు రూ. 25వేలు,యమ్.ఏ.,(ఎకనామిక్స్) **కా.వి:**గృహిణి,డిగ్రి,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:**సెల్: 9849920726.

**2.** కౌండిన్యస,వూదికి,చల్లా నీలవెంకట శేషు,15-8-1986, ఆరుద్ర-2, 5.5",ఛామనచాయ,**కా.వి:**శాఖబేధంలేని వైదీకి,ఇంటరు,తెనాలి**కాంటాక్టు:** యస్.వి.శర్మ, తెనాలి,సెల్: 9912416524.

**3.** కౌండిన్యస,6000ని॥,పొత్తూరి వెంకటశ్రీరామ్,20-10-1988, శ్రావణం-4,ఉద॥4.30,విశాఖపట్నం,5.11'',బి.టెక్., (సి.యస్.సి),టి.సి.యస్,సాఫ్టువేర్, యు.యస్.ఏ.,హైదరాబాద్,నెలకు.రూ. 70వేలు, సొంత ఇల్లు,**కాంటాక్టు:** తండ్రి: పూర్ణచంద్రరావు, గుంటూరు,సెల్: 9849668985.

**4.** శాలంఖ్యాయనస,గోల్కొండవ్యాపారులు,తక్కెళ్ళపాటి కళ్యాణ్, 21-11-86,ఉద॥ 11.35,కాకినాడ,పునర్వసు-4, 6.2",బి.టెక్. బయో టెక్నాలజి, టాటా (టెస్ ఏజెన్సీ) ఖటాన్‌దోహ,నెలకు రూ.75వేలు,**కా.వి.** ఉద్యోగని,మంచి కంపెని, **కాంటాక్టు:** తండ్రి: టి.సన్యాసిరావు,విశాఖపట్టణం, సెల్:96190 56759.

**5.** కాశ్యపస,ఆరువేల నియోగి,ఏడిద రవికుమార్, 28-6- 1981,రాత్రి: 10.20,హైదరాబాద్, కృత్తిక-2వ పాదం,5.6", బి.ఏ., గవర్నమెంటు పి.డబ్లుడి అండ్ ఆర్ అండ్ బి సీనియర్ అసిస్టెంటు,నెలకు రూ.30వేలు, **కా.వి:** అదేశాఖ/ఉపశాఖ,డిగ్రి/ఉద్యోగం, **కాంటాక్టు:** తల్లి: శారద, హైదరాబాద్,సెల్: 89770 28681,సెల్:92468 28681.

**6.** శటమర్షణ,శ్రీవైష్ణవ,వడగం,సుంకేసుల ప్రశాంత్,17-9-87,ఉద॥2.42, కడప,ఆరుద్ర-4, తెలుపు, 6.0",బిటెక్,(యు.యస్.ఏ), 4000డాలర్లు,**కా.వి:** ఉద్యోగి,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:**తండ్రి లేటు సీతారామచారి,తల్లి హేమలత, మహబూబ్ నగర్,సెల్: 9494017700.

**7.** శాంఖ్యాయనస,ఆరువేలు.నియో.అడవి శివనాగరాజు,తండ్రి లేటు రాజు, 13-8-74,రేవతి-3,5.6",యం.కామ్.,యం.బి.ఏ.,మెడిపల్యుస్ ఫుడ్‌లో ఉద్యోగం,నెలకు.రూ.30వేలు,హైదరాబాద్,**కా.వి:**గృహిణి,ఇంటర్/ డిగ్రి,**కాంటాక్టు:** హైదరాబాద్, సెల్: 9492081061,040- 2304 4015.

**8.** భారద్వాజస,ఆరువేలు,నియో॥,కొర్రపాటి రాజశేఖరు,11-8-73, రాత్రి.4.07, సత్తెనపల్లె,పూర్వాభద్ర-4,5.7",బి.టెక్,వ్యాపారం,నెలకు రూ.70-80వేలు, **కా.వి:**శాఖాభేదం లేదు,గృహిణి,**కాంటాక్టు:**తండ్రి సీతాపతిరావు, హైదరా బాద్,,సెల్:9618784111.

**9.** భారద్వాజన,ఆరువేలు,నియో॥,కొర్రపాటి శ్రీనివాసమూర్తి,9-4-1967, ఉ॥6.12,చీరాల,ఉత్తరాషాడ-4,5.5",అందం,బి.ఏ.,వ్యాపారం,**కా.వి:** శాఖ,,డిగ్రి/ఇంటరు,హైదరాబాద్,**కాంటాక్టు:**సెల్:9618284111,

మిగతా ప్రక్క పేజీలో . . .

**యజ్ఞోపవీతం వారి**
**వివాహబంధం-4విడుదయ్యింది**
వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వుంటుంది. అన్ని శాఖల వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది.
వెల రూ.300/-,కావలసిన వారు సంప్రదించగలరు-
*యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966/9912417906.*

37వ పేజీ తరువాయి . . .

**10.** కౌండిన్యస,ఆరువేలనియోగులు,దేశిరాజుసునీల్ చంద్రశేఖర్,5-4-1985, మధ్యా॥ గం.12.40,హస్త-3పాదం, విజయవాడ,యమ్.యయస్.ఆస్ట్రేలియ, సాఫ్టువేర్ ఇంజనీరు, మల్టీనేషనల్ కంపెని,హైదరాబాద్,**కా.వి:** సాఫ్టువేర్, బ్యాంకు ఉద్యోగం,అదేశాఖ, **కాంటాక్టు:**తండ్రి భాస్కరరావు, హైదరాబాద్, సెల్:950545 8654,040-24046971.

**11.** ఆ.ని,భరద్వాజ,ఉండవల్లి నవీన్ కుమార్,20-6-1985, పునర్వసు-4 పాదం, ఎరుపు,5.9",బి.టెక్,మెకానికల్,విప్రో సాఫ్ట్‌వేర్ ఇంజ నీరు, హైదరాబాద్,టీమ్ లీడర్,వార్షికంగా రూ.8.5 లక్షలు,ఆస్తిపాస్తులు కలవు,**కావి:** అదేశాఖ,డిగ్రి/సాఫ్ట్‌వేర్,**కాంటాక్టు:** తండ్రి: వుండవల్లి శేష ప్రసాదు, సెల్:08645-272312.

**12.** భారద్వాజస,ద్రావిడులు,వేదుల రమణారావు,21-5-1972,రాత్రి 10గం॥లకు,పుబ్బా-,4వ పాదం,చామనఛాయ,5.5",హైదరాబాద్,బి.కామ్ సాఫ్ట్‌హ్యాండ్,కంప్యూటర్,విశాఖపట్టణం షిప్పింగ్ కంపెని,నెలకు రూ.18వేలు, కా.వి: శాఖ/ఉపశాఖలు,డిగ్రీ,గృహిణి,కాంటాక్టు: పేరి శ్రీనివాస్,హైదరాబాద్, సెల్:900018566,900028515.

**13.** హరితస,ఆరువేల నియోగి,నంజాము సత్యనారాయణ,20-7-1974, ఉదయం.గం॥10.30లకు,వేటపాలెం,యం.సి.ఏ,..5.4",టెక్‌మహేంద్ర సాఫ్ట్‌వేర్,టీమ్ లీడరు,నెలకు రూ.80వేలు,కా.వి: శాఖాబేధం లేదు,గృహిణి డిగ్రీ,కాంటాక్టు: శివరామకృష్ణ,హైదరాబాద్,సెల్:040-27973414,9866145583.

14.కౌశికస,ఆరువేల నియోగులు,తురగా సుధాకర అనంత రామ సుబ్రహ్మణ్యేశ్వరరావు,28-2-1968,శతభిషం,5.4",యం.యస్.,బి.ఇ.డి., యం.పి.స్కూలు,స్కూలు టీచర్,నెలకు రూ.30వేలు,ఇల్లు,స్థలం కలదు.కా.వి: శాఖ,ఉపశాఖ,డిగ్రి,గృహిణి,కాంటాక్టు: లక్ష్మీనారాయణ మూర్తి,దుగ్గిరాల, గుంటూరు జిల్లా,సెల్:9502889221.

## మద్రాసులోని తెలుగు బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో మార్చి 6వతేదీన పెళ్లి చూపులు-వివాహనిశ్చయం- వధూవరుల పరిచయ వేదిక

మద్రాసులో నివసిస్తున్న తెలుగు బ్రాహ్మణులకు టి.నగర్‌లోని బాజుల్లారోడ్డులో గల శారదా భవన్ (మ్యాట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూలు నందు,వివేక్ అండ్ కంపెనీ దగ్గర,జాయిల్‌కాస్ ఎదురుగా కృష్ణా వీధిలోని శ్రీరామకృష్ణ మిషన్ ఇన్‌ఫోసిస్ హాలులో మార్చి 6వతేదీ ఆదివారం ఉదయం గం॥8ల నుండి మధ్యాహ్నం గం॥3గంటల వరకు పెళ్ళిచూపులు-వివాహ నిశ్చయం,వధూవరుల పరిచయ వేదిక (నవీన స్వయంవరం)ను మద్రాసులోనితెలుగు బ్రాహ్మణ మహాసభవారు నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకో దలచినవారు ఫిబ్రవరి 25వతేదీలోగా చేయించుకోవలెను. వివరాలకు:సెల్:09962768780.

**ఫోటోతో రూ.200/- ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధం పేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**

**వధువు / వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తిపేరు:...................................................................................................

పుట్టిన తేది:......................... నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:............................ నక్షత్రం:...............................

చదువు:......................................

ఎత్తు:.................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.................................................జీతం వివరాలు (నెలకు)రూ.................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:.............................................................

...............................................................................................................

పూర్తి చిరునామా::-...................................................................................

...............................................................................................................

ఫోన్:............................ సెల్:...............................మీరు యం.ఓ.చేసినతేది:...............

**గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-**

**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఫోటోతో ప్రచురించుటకు నెలకు రూ.200/-లు పంపాలి)**

**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,5/51,Sivalayam Street, Markapur- 523316,Prakasam Dt,A.P.Cell:9966250595,
Printed at Sri Saisannidhi Offset,5/51,Sivalayam Street, Markapur- 523316,Ph:08596-222325,Editor:Oruganti Mallik

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




+




= 150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. **400/-** మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966




# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 4

2016 సం॥రంలో విడుదలయ్యింది !

ఈ ప్రత్యేక సంచికలో 990 మంది అమ్మాయిల వివరాలు, వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు.
ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికి ఉపయోగపడును.
ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును. ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాలవారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును

వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

Licenced to Post Without Prepayment No. PMGK/RNP/DLGS/2012-2015 Despatch Date : every Month 4th
February 2016 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL 20595/2007, Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2014 to 31-12-2016


# యజ్ఞోపవీతం వారి నెట్ సైట్‌లో, యజ్ఞోపవీతం వివాహ బంధంలో మీ అబ్బాయి / మీ అమ్మాయి వివరములు రిజిష్టర్ చేయించుకోండి.

## యజ్ఞోపవీతం వివాహ బంధంతో మాకు వివాహమైంది.



నా పేరు శ్వేత రఘుభూషన్, నేను యజ్ఞోపవీతం వివాహబంధం వారికి ధన్యవాదములు చెప్పదలచినాను. నాకు నా జీవితభాగస్వామి ఎంపిక యజ్ఞోపవీతంద్వారానే లభించింది. మంచి కుటుంబం మంచి సాంప్రదాయం కలిగిన కుటుంబం. నేను చాలా సంతోషంగా వున్నాను. యజ్ఞోపవీతం వారికి ఎంతో కృతజ్ఞురాలిని. మీరు బ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా యజ్ఞోపవీతం వివాహబంధం సైట్‌ను ఏర్పాటు చేయడం వల్ల దూర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ సైట్ ద్వారా సులువుగా సంబంధం తెలుసుకోవడం బ్రాహ్మణులెందరికో ఉపయోగకారి అయినది. ఇది ఎంతో ఆనందదాయకమైన విషయంగా భావిస్తున్నాను. తమకు ధన్యవాదములు!! - శ్వేతా రఘుభూషన్.

వెను వెంటనే వివాహం జరుపుకోండి. యజ్ఞోపవీతం వివాహబంధంలో రిజిస్ట్రేషన్ వివరములు బయోడేటా + మంచి ఫోటో + మీకు కావలసిన అబ్బాయి/అమ్మాయికి వుండవలసిన లక్షణాలు తెలుపుతూ కేటగిరి -

**1) క్లాసిక్ - 90 రోజులు రు. 1050/-** చెల్లించిన నెట్‌లో మీ వివరములు ఫోటో పెడుతు + ఉచితంగా 3 నెలలు యజ్ఞోపవీతం మాసపత్రికలో మీ అబ్బాయి/అమ్మాయి వివరములతో ఫోటోతో ప్రచురించబడును. మరియు 3 నెలలు పత్రిక ఉచితముగా పంపబడును.

**2) క్లాసిక్ ప్లస్ - 120 రోజులు రు. 1550/-** చెల్లించి మీ అబ్బాయి / అమ్మాయి వివరాలు ఫోటోతో నెట్‌లో పెడుతు + ఉచితంగా 4 నెలలపాటు యజ్ఞోపవీతంమాస పత్రికలో ఉచితంగా ప్రచురించబడును. 4 నెలలపాటు పత్రిక ఉచితంగా పంపబడును.

**3) క్లాసిక్ సూపర్ - 180 రోజులు రు. 2850/-** లు చెల్లించిన మీ అబ్బాయి/అమ్మాయి వివరములతో ఫోటో నెట్‌లో పెడుతు + ఉచితంగా 6 నెలల పాటు యజ్ఞోపవీతం మాస పత్రికలో ఫోటోతో ప్రచురించ బడును. + 6 నెలలు యజ్ఞోపవీతం పత్రిక ఉచితంగా పంపబడును.

ఈ పైకం SBI ఆన్‌లైన్ నెం. **30186257961** సిండికేట్ బ్యాంక్ ఆన్‌లైన్ నెం. **36673070001720** కు జమలో yagnopaveetham@gmail.com లు ఫోటో + వివరములు పంపగలరు.

వివరాలు + ఫోటో కొరియర్ / పోస్ట్ పంపదలచిన వారు పైకం యజ్ఞోపవీతం పేరుతో డిడి ని **యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523316,** ప్రకాశంజిల్లా చిరునామాకు పంపవచ్చును.


Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by : Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur 523316, Prakasam Dt., Cell : 9440458966,
Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph.08596-222325. Editor : ORUGANTI MALLIK